




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త








epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 349, పేజీలు : 12 వెల : 6.50






గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 19 జనవరి, 2024న మధ్యాహ్నం 3 గంటలకు సామాజిక సమతా సంకల్పసభలో పాల్గొని, సాయంత్రం 6 గంటలకు స్వరాజ్ మైదానంలో భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ గారి 206 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం





మ్యూజికల్ ఫౌంటెన్ & ఉద్యానవనం





అంబేద్కర్ జీవిత విశేషాలతో 36 కుడ్య చిత్రాలు





అంబేద్కర్ చైత్య మ్యూజియం

## డా॥ బి. ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం ప్రత్యేకతలు

- డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం ఎత్తు 125 అడుగులు
- కింద పీఠం (పెడస్టల్) ఎత్తు 81 అడుగులు
- పెడస్టల్ సైజు 3,481 చదరపు అడుగులు
- పెడస్టల్ తో కలిపి విగ్రహం మొత్తం ఎత్తు 206 అడుగులు
- పెడస్టల్ లో జీ+2తో గదుల నిర్మాణం
- బౌద్ధ వాస్తు శిల్పకళలోని కాలచక్ర మహా మండల డిజైన్ తో పీఠం ఏర్పాటు..
- పీఠం (పెడస్టల్) మొత్తం జీ+2 ఐసొసిలెస్, ట్రెపీజియం ఆకారంలో ఆర్సీసీ నిర్మాణం..
- రాజస్థాన్ పింక్ శాండ్ స్టోన్ తాపడంతో పెడస్టల్ నిర్మాణం..

## డా॥ బి. ఆర్. అంబేద్కర్ స్వరాజ్ మైదాన్ ప్రత్యేకతలు

- రూ. 404 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా స్వరాజ్ మైదాన్ ను తీర్చిదిద్దిన జగనన్న ప్రభుత్వం
- 18.81 ఎకరాల స్వరాజ్ మైదానంలో ఆహ్లాదకరమైన ఉద్యానవనం..
- పర్యాటకులను ఆకర్షించేలా, అంబేద్కర్ జీవిత విశేషాలు తెలియచేసి వారి ఆదర్శాల నుంచి స్ఫూర్తి పొందేలా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్..
- డా. అంబేద్కర్ గారి జీవిత విశేషాలను వివరించే కుడ్య చిత్రాలతో కూడిన కొలనేడ్..
- 2వేల మంది కూర్చునేలా కన్వెన్షన్ సెంటర్..
- 8వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫుడ్ కోర్టు..
- చిన్నారులు ఆడుకోవటానికి ప్లే ఏరియా..
- స్మృతివనం ఆవరణలో మ్యూజికల్ వాటర్ ఫౌంటెన్లు, స్మృతివనం చుట్టూ ఉదయం, సాయంకాల వేళల్లో వాకింగ్, జాగింగ్, సైక్లింగ్ చేసుకునేలా ప్రత్యేక మార్గాలు..



కాలచక్ర మహా మండపం



విహార ఆంఫి థియేటర్



14' ఎత్తు x 22' పొడవు నెమలి ఆకృతి



జీవ కళ ఉట్టిపడే మైనపు విగ్రహాలు

## జగనన్న ప్రభుత్వంలో సామాజిక సాధికారత ఒక నినాదం కాదు, అది రాష్ట్ర ప్రభుత్వ విధానం ..

డా. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 349, పేజీలు : 12 వెల : 6.50


**భూగర్భ జలగణన అధికారిపై హత్యాయత్నం**

**అయోధ్యకు లక్ష చిన్న లడ్డూలు 350 బాక్సుల్లో తరలింపు**








విజయవాడలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుచేసిన అంబేద్కర్ మహాశిల్పం

## అంబేద్కర్ మహాశిల్పం నేడే ఆవిష్కరణ

● జాతికి అంకితం చేయనున్న సిఎం జగన్ ● 18 ఎకరాల విస్తీర్ణంలో అంబేద్కర్ స్మృతివనం ● రూ. 404 కోట్ల వ్యయంతో నిర్మించిన మహావిగ్రహం

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ స్వరాజ్యమైదానంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించిన భారత రాజ్యాంగ రచన రూపకర్త బాబా సాహేబ్ అంబేద్కర్ 125 అడుగుల కాంశ్య విగ్రహాన్ని శుక్రవారం సిఎం జగన్ జాతికి అంకితం చేయనున్నారు. సామాజిక న్యాయ మహాశిల్పం పేరుతో ఈ విగ్రహాన్ని నిర్మించారు.మొత్తం రూ.404 కోట్లతో 18.81 ఎకరాల విస్తీర్ణంలో అంబేద్కర్ స్మతివనాన్ని తీర్చిదిద్దారు.ఈ విగ్రహం ఎత్తు 125 అడుగులు, కింద ≫11

## పేదల ఇళ్ల నిర్మాణానికి వడ్డీ చెల్లింపులు

### లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 46.9 కోట్లు వడ్డీ రీయింబర్స్‌మెంట్ జమ

### 22 లక్షల ఇళ్లలో 8.6 లక్షలు పూర్తి

### అక్కచెల్లెమ్మల సొంతింటి కల సాకారం: సిఎం జగన్




గురువారం తాడేపల్లిలో ఇళ్ల నిర్మాణ రుణ లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ నకలు చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అక్కచెల్లెమ్మలకు సొంతింటి కలను సాకారం చేయడం ద్వారా వారికంటూ కొంత ఆస్తిని ఇవ్వగలిగామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పేదలందరికి ఇళ్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేస్తున్న అడుగులు విజయ పథంలో సాగుతున్నాయన్నారు. అడ్డంకులు, అవాంతరాలు పెట్టేందుకు ఎందరో ప్రయత్నించారని, అయిపప్పుటికి ధర్మం విజయం సాధించిందన్నారు. రాష్ట్రంలో ఇళ్లులేని పేదింటి అక్కచెల్లెమ్మలకు తోబుట్టువుగా వారికి సొంతింటి కలను నేరవేర్చే దిశలో సిఎం జగన్ నవరత్నాలు- పేదలందరికి ఇళ్లు పథకం కింద రికార్డు స్థాయిలో నివేశన స్థలాలను పంపిణీ చేయడంతో పాటు ఇళ్లను మంజూరు చేసారు. ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం చేయడంతో పాటు రాయితీపై సామాగ్రి అందిస్తున్నారు. ఇళ్ల లబ్దిదారులు బ్యాంకు నుంచి పొందిన రుణాలకు వడ్డీనికూడా రీఎంబర్స్‌మెంట్ చేస్తున్నారు. తాజాగా వడ్డీ రాయితీకి అర్హులైన లబ్దిదారులకు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లింపు చేసారు.ప్రతి ఆరునెలలకు ఒక సారి జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి బ్యాంకు ఖాతాల్లో జమచేసారు.

ఇళ్ల నిర్మాణ రుణ లబ్దిదారులకు వడ్డీ రీఎంబర్సుమెంటు మొత్తానికి భారీ నకలు చెక్కును ఆవిష్కరించారు.12.77లక్షలమంది లబ్దిదారులకు పావలా వడ్డీ రుణాలను ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించింది.ఇందులో వాయిదా మీరకుండా 4.07లక్షల మంది రుణం చెల్లింపు చేసారు.వారికి వడ్డీ రిఎంబర్స్‌మెంట్ మొత్తం రూ. 46.9 కోట్లు ఇవాళ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మొత్తాలను లబ్దిదారుల ఖాతాల్లో జమచేసారు.

ఈ కార్యక్రమానికి ముందు వర్చువల్‌గా ≫11

## అధికారంలోకి రాగానే భూరక్షణ చట్టం రద్దు

### సర్వేలన్నీ టిడిపి-జనసేన కూటమికే అనుకూలం: టిడిపి అధినేత చంద్రబాబు



గురువారం గుడివాడలో ఎన్టిఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న చంద్రబాబు

**గుడివాడ జనవరి 18 ప్రభాత వార్త :** తెలుగుదేశం, జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే భూరక్షణ చట్టం రద్దు చేస్తామని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ భూరక్షణ చట్టం (ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్) ఈ భూరక్షణ చట్టం వాస్తవానికి భూ భక్షణ చట్టం అని ఆయన విమర్శించారు. కృష్ణాజిల్లా గుడివాడలో తెలుగుదేశం పిలుస్తుంది రా కదలి రా కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వ అనాలోచిత చర్యలపై విరుచుకుని పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూరక్షణ చట్టం పేరుతో పేదల భూములను దోచుకోవాలని పథకం పన్నారు. జగన్ నీ బిడ్డనంటుప్రచారం చేస్తున్నారని నిజానికి రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ అని, తడిగుడ్డతో గొంతులు కోసే రకం అని విమర్శించారు. బాబాయిని చంపి చెల్లెలపై కేసు పెటినఘనుడు అన్నారు. కోడి కత్తి కేసులో దళితుడైన శ్రీనుని ఐదేళ్లుగా జైల్లో పెట్టాడన్నారు. జగనన్న బాణం అంటూ తిరిగిన చెల్లికి ఆస్తిలో హక్కు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టాడని విమర్శించారు.

విశ్వసనీయతపై జగన్ మాట్లాడటం విడ్డూరంగా వుందని మద్యపాన నిషేధం చేస్తామంటూ ప్రచారంచేసి ఆశాఖపై రూ.36వేల కోట్లు అప్పుతెచ్చిన మోసగాడని ఆరోపించారు. జాబ్ క్యాలండ్, డీయస్సీ ప్రకటించకుండా యువతను మోసం చేశారాన్నరు. జనసేన, టిడిపి కూటమి అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్‌ని ప్రపంచానికి అనుసందానం చేసి వర్కు ఫ్రమ్ హోంని నడుపుతామని ప్రకటించారు. ప్రపంచంలో అన్నీ కంపెనీలను ఇక్కడికి తెచ్చి యువతకు ఉపాధి కల్పింస్తామన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం రాతియుగంలోకి వెళ్లిందని రూ.13 లక్షల కోట్లు అప్పుతెచ్చి ఒక్కొక్క కుటుంబంపై రూ.4 నుంచి రూ.6 లక్షల భారం వేశారన్నారు. సంపద టిడిపి సృష్టిస్తే వైఎస్సార్సీ లూటి ≫11



## రామమందిరంపై పోస్టల్ స్టాంపు విడుదల చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 18:** అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవానికి ముహూర్తం సమీపిస్తోంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ గురువారం రామ మందిరంపై స్మారక పోస్టల్ స్టాంప్‌లను విడుదల చేశారు. రామమందిరం, గణనాథుడు, హనుమంతుడు, జటాయువు, కేవత్‌రాజ్, శబరి మాతపై మొత్తం ఆరు స్టాంప్‌లను విడుదల చేశారు. అయోధ్య ఆలయ ≫11

అయోధ్య విశేషాలు 9లో

## హోంమంత్రి తానేటి వనిత గోపాలపురానికి మార్పు

### నాలుగో జాబితా విడుదల చేసిన వైఎస్సార్సీ

### మరి కొందరు ఇన్‌చార్జీలను మార్చిన పార్టీ

### వివరాలు వెల్లడించిన మంత్రి బొత్స, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల



**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** సుదీర్ఘ కసరత్తు,,నేతల చర్చల అనంతరం వైఎస్సార్సీ మరి కొన్ని స్థానాలకు ఇన్‌చార్జీలను మార్పు చేసింది. అభ్యర్థుల మార్పులు,చేర్పుల అనంతరం నాలుగవ విడుదత జాబితాను ముఖ్యమంత్రి కార్యాలయం వద్ద మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు.ఒక పార్లమెంటు స్థానానికి, ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఇన్‌చార్జీల వివరాలను జాబితాల్లో తెలిపారు.ప్రాంతీయ సమన్వయకర్తలు, ముఖ్యనేతలతో చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు.

మొదటి జాబితాలో 11 ,రెండో జాబితాలో 27, మూడో జాబితాలో 21 స్థానాలకు ఇన్‌చార్జీలను ప్రకటించారు.ఈ జాబితాలో హోం మంత్రి తానేటి వనితకు గోపాలపురం(ఎస్సీ) నియోజకవర్గానికి స్థాన చలనం చేసారు. జెడీ నెల్లూరు(ఎస్సీ) స్థానానికి ఎన్.రెడ్డప్ప,శింగనమల(ఎస్సీ) నియోజకవర్గానికి ఎం.వీరాంజనేయులును, ఇటీవలే టిడిపి నుంచి వైకాంగ్రెస్‌లోకి వచ్చిన మాజీ ఎంఎల్‌ఏ నల్లగట్ల స్వామిదాసుకు తిరువూరు(ఎస్సీ),. కొవ్వూరు (ఎస్సీ) నియోజకవర్గానికి తలారి వెంకట్రావు, నంది కొట్కూరు(ఎస్సీ) నియోజకవర్గానికి సుధీర్ ధార, మడకశిర(ఎస్సీ) నియోజకవర్గానికి ఈర లక్కప్ప,కనిగిరి నియోజకవర్గానికి దుద్దాల నారాయణ యాదవ్,చిత్తూరు పార్లమెంట్(ఎస్సీ) నియోజకవర్గానికి కె.నారాయణస్వామిని ఇన్‌చార్జీలుగా నియమించారు.

## కొనసాగుతున్న అంగన్‌వాడీల దీక్షలు

### రేపు అన్ని జిల్లాలలో రాస్తారోకోలు

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 38వ రోజు కొనసాగింది. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీల సమావేశాన్ని బుధవారం విజయవాడలో నిర్వహించారు. అంగన్‌వాడీల నిరవధిక దీక్షలకు సంఘీభావంగా 20న అన్ని జిల్లాల్లో గంట పాటు రాస్తారోకోలు నిర్వహించాలని నిర్ణయం. సమ్మెలో ఉన్న అంగన్వాడీలకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసారు. నోటీసులకు అంగన్వాడీలు లిఖిత పూర్వకంగా సమాధానాలు ఇస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు సమ్మె విరమించేది లేదంటూ షోకాజ్ నోటీసులకు సమాధాన పత్రాలను పార్వతీపురం మన్యం జిల్లాలోని అంగన్వాడీలు ఐసీడీఎస్ కార్యాలయాలలో అందించారు. అయితే కొన్ని చోట్ల సీడీపీవోలు ఆ పత్రాలను స్వీకరించలేదు. దీంతో అంగన్వాడీలు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. గురువారం ఐసిడీఎస్ కార్యాలయాలకు తమ సమాధాన పత్రాలను అతికిస్తామని స్పష్టం చేశారు. సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఎస్మా, నోటీసులకు భయపడేది లేదన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సర్కారు దిగొచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని తేల్చి చెప్పారు.అనంతపురం కలెక్టరేట్ ఎదుట రోడ్డుపైనే వంటా వార్పు నిర్వహించారు. వందలాది మంది అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, సీఐటీయూ నాయకులు ఎండలో రోడ్డుపైనే కూర్చొని భోజనాలు చేశారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో అంగన్వాడీల సమ్మెకు సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. పుట్టపరినత హనుమాన్ సర్కిల్ నుంచి సీడీపీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. శ్రీకాకుళంలోని జ్యోతిబాపూలే పార్కు వదనద అంగన్వాడీలు ప్రభుత్వ నిర్లక్ష్య ≫11

## సుస్థిర అభివృద్ధి, లక్ష్యసాధనకోసం శ్రేష్ఠమైన వ్యూహాలు అమలు

### ఆరోగ్యకరమైన గ్రామంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు, కేంద్ర మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్



గురువారం పద్మావతి వర్సిటీలో జాతీయవర్క్‌షాప్‌లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ముత్యాల నాయుడు, కేంద్ర మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్

**తిరుపతిరూరల్, జనవరి 18 ప్రభాతవార్త:** సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు సాధించటానికి శ్రేష్ఠమైన విధి విధానాలు అమలు చేయడంతో పాటు ఉత్తమ పద్ధతుల అమలకై వినూత్న విధానాలను అవలంభించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బుడి ముత్యాలనాయుడు, కేంద్ర పంచాయతీరాజ్ సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్ సూచించారు. భారత పంచాయత్‌రాజ్ మంత్రిత్వ శాఖ సూచనల మేరకు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై ఆరోగ్యకరమైన గ్రామం అనే అంశంపై మూడురోజుల జాతీయ వర్క్‌షాపును గురువారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో కేంద్ర సహాయ మంత్రి ప్రారంభించారు. ఆరోగ్యకరమైన గ్రామం...సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనకైఅవలంభించాల్సిన శ్రేష్టమైన వ్యూహాలు, ఉత్తమ పద్ధతులు అమలు చేయడమే జాతీయ వర్క్‌షాపు లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి ముత్యాలనాయుడు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్త ఏర్పాటుతో పాటు, సంక్షేమం, అభివృద్ధి సాధిస్తున్నామని తెలిపారు. రాబోవు రోజులలో సర్పంచ్‌లు సలహాలు ఇచ్చేలా ఉండాలన్నారు. భారతదేశంలో పంచాయతీ రాజ్ అభివృద్ధిలో సర్పంచ్ కీలక వ్యక్తి అని అన్నారు. 100 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశం వికసిత్ భారత్ లక్ష్యం కూడా అన్నారు. గ్రామ సర్పంచ్‌లలో ఆత్మవిశ్వాసం మెండుగా ఉండాలని, ≫11

## స్కిల్ స్కామ్ కేసు 23కు వాయిదా

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ఎసిబి కోర్టులో మరోసారి స్కిల్ డెవలప్‌మెంటు కేసు విచారణకు వచ్చింది. కోర్టులో విచారణ సందర్భంగా, అప్రూవల్‌గా మారిన నిందితుడు సిరీష్ చంద్రకాంత్ షానువిచారించే క్రమంలో కేసుకు సంబంధించి ఇప్పటికే డాక్యుమెంట్స్‌ను టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తరపు న్యాయవాదులు అడిగారు. సిఐడి కోర్టులో సమర్పించిన డాక్యుమెంట్స్‌కు సంబంధించిన దానిపై పిటిషన్ దాఖలు చేయాలని చంద్రబాబు తరుపున న్యాయవాదులకు ఎసిబి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అప్పటి వరకు సిరీష్ చంద్రకాంత్‌షా స్టేట్‌మెంట్ రికార్డును ఎసిబి కోర్టు వాయిదా వేసింది, నారా చంద్రబాబునాయుడు తరపున లాయర్లు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఈ నెల23వ తేదికి కోర్టు వాయిదా వేసింది.

### మునిగిన పడవ 11లో

**గుజరాత్‌లో ఘోర ప్రమాదం, 8 మంది విద్యార్థులు మృతి**

వార్త

ఒకసారి కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షలసార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.

- గురునానక్

# వన్యప్రాణులకు ఏదీ రక్షణ?

అటవీ రక్షణకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా అడవులను ధ్వంసం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని అటు కేంద్ర పాలకులు, ఇటు రాష్ట్రాల పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు చేసినా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. అంతకంతకు అటవీ విధ్వంసం పెరిగిపోతున్నది. కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ జోక్యంతో చట్టాలు నిరుపయోగం అవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లకు, వేటగాళ్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యంలో ఉండడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. తెలుగు రాష్ట్రాల్లో ఒకనాడు కాకులు దూరని కీకారణ్యాలుగా పేరొందిన నల్లమల దండకారణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. ఈ అటవీ సంపదతోపాటు వీటి ఆధారంగా శతాబ్దాల తరబడి జీవనం సాగిస్తున్న పెద్దపులులు, చిరుతపులులు, దుప్పులు, అడవిపందులు, కుందేళ్లు, అడవికోళ్లు ఇలా ఒకటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్లబారి నుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. అడవుల విస్తీర్ణం తగ్గడం, స్మగ్లర్లకార్యకలాపాలు పెరగడంతో ఈ వన్యప్రాణులు అక్కడ ఆహారం దొరక్క జనారణ్యాలపై పడుతున్నాయి. ఇలా తమ పంటలకు, ప్రాణాలకు హాని కల్పిస్తున్న వన్య ప్రాణులను ఏదో రకంగా మట్టుపెడుతున్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో గ్రామాల్లోకి పులులు, ఎలుగుబంట్లు, అడవి పందులు తదితర వన్యప్రాణులు ఎన్నో జనారణ్యంలోకి చొచ్చుకు వచ్చి ఆహారం కోసం రైతుల పంటలపై పడుతున్నాయి. శ్రీకాకుళం తదితర ఉత్తరాంధ్ర జిల్లాల్లో రాయలసీమ చిత్తూరు ప్రాంతంలో అడవి ఏనుగులు చొచ్చుకు వస్తున్నాయి. దీంతో ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సాగు చేసుకుంటున్న పంటలు నోటికి అందుతున్న దశలో వన్యప్రాణులు ధ్వంసం చేస్తుండడంతో పురుగుమందులు, కరెంటు తీగలు పెట్టి చంపు తున్నారు. ఇది రానురాను పెరిగిపోతున్నది. గతవారంలో ఆదిలాబాద్ జిల్లాలో రెండు పెద్దపులులు మృతిచెందిన కేసుకు సంబంధించి నలుగురు అధికారులను బుధవారం ప్రభుత్వం సస్పెండ్ చేసింది. విష ప్రయోగం ద్వారా పులిని మట్టు పెట్టారని ఆధారాలు లభించడంతో కొందరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇక అడవుల విధ్వంసం యధేచ్ఛగా జరిగిపోతున్నది. ప్రధానంగా ఎర్రచందనం కోసం రాయ లసీమలోని కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో స్మగ్లర్ల ఆగడాలకు అంతేలేకుండాపోతున్నది. పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కాల్పులు జరుపుతున్నా ప్రాణాలకు లెక్క చేయకుండా స్మగ్లింగ్ కొనసాగిస్తున్నారు. స్మగ్లింగ్ వెనుక ఉన్న బడా వ్యాపారులను అరెస్టు చేసినా ఇది ఆగడం లేదు. అత్యంత విలువైన ఈ అటవీ సంపద కేవలం నెల్లూరు, చిత్తూరు, కడప సరిహద్దుల్లోని వెలుగొండలో శేషాచలం అడవుల్లో మాత్రమే పెరుగుతాయి. అందుకు కారణాలు ఏమిటో కొన్ని వందల సంవత్సరాలుగా పరిశోధనలు చేసినా వృక్ష శాస్త్రజ్ఞులు కనుగొనలేకపోతున్నారు. పరిమితిగా ఉన్న ఈ వృక్షాలను సంరక్షించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఏదో ఒక రూపంలో ఏదో ఒకమార్గంలో విదేశాలకు ఎగుమతి అవుతూనే ఉంది. సముద్ర మార్గాల ద్వారా దేశ సరిహద్దులను దాటించేందుకు కొత్త వ్యూహాలను అనుసరిస్తూనే ఉన్నారు. గతంలో ఒకసారి పోలీసు బలగాలను రంగంలోకి దించి భద్రత కట్టుదిట్టం చేశారు. ఆ సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇరవై మంది కూలీలు చనిపోయారు. అయినా ఇవి ఆగడం లేదు. ఇవేకాదు. టేకు, ఇతర విలువైన వృక్ష సంపద తరలిపోతున్నది. అటు స్మగ్లర్లు, పదఘట్టనలు, ఇటు అడవుల విధ్వంసంతో ఆ ప్రాంతాలు అతలాకుతలమైపోతున్నాయి. దీంతో వన్యప్రాణులకు ఆహారం సంగతి అటుంచి తలదాచుకునేందుకు స్థావరాలు లేకుండాపోతున్నాయి. మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో వారి ప్రభావంతో ఆ ఏరియాలకు స్మగ్లర్ల కదలికలు కొంత తగ్గినా మళ్లీ ఇప్పుడు పుంజుకున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఫలితంగా వన్యప్రాణుల వేట నిరాటంకంగా జరుగుతున్నట్లు చెప్తున్నారు. స్వాతంత్య్రం వచ్చేనాటికి దేశంలో నలభైవేలకు పైగా ఉన్న పులుల సంఖ్య 1972 ప్రాంతానికి మూడువేలకు తగ్గిపోయింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతే ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందనే ఆందోళన వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972లో ప్రవేశపెట్టారు. వేటాడడం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులో భాగంగానే దేశంలో వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను ప్రారంభించారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా శ్రీశైలం వద్ద ఆ ప్రాజెక్టు ప్రారంభమైంది. అయినా ఆశించిన మేరకు ఫలితాలు రావడం లేదు. పులుల సంఖ్య అంతగా పెరగడం లేదు. ఒకపక్క అడవులు తగ్గిపోవడం మరొక పక్క విజృంభించిన విష ప్రయోగాలతో వన్యప్రాణులను మట్టుపెడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు కూడా అంతగా ఫలించడం లేదు. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింతగా సవరించి కట్టుదిట్టంగా అమలు చేయాలి. వన్యప్రాణులను కాపాడేందుకు త్రికరణశుద్ధిగా అన్ని స్థాయిల్లోనూ ప్రయత్నం జరగాలి. ఇందులో స్వచ్ఛంద సంస్థలు కూడా పాలుపంచుకోవాలి.

ఇతరులలో మంచి చూడలేకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.



సోక్రటీస్

ఒక ఎదురుదెబ్బ తగిలినంత మాత్రాన సాధించదలచుకున్న ప్రయోజనం నుంచి వెనకంజ వేయవద్దు.



షేక్స్పియర్

## ప్రజావాక్కు



### చిన్నదేశం పెద్ద సవాల్

జనవరి 9న భూటాన్ జాతీయ అసెంబ్లీకి జరిగిన తుది దశ ఎన్నికల్లో షేరింగ్ టోబ్గే నాయకత్వంలోని పీపుల్ డెమోక్రటిక్ పార్టీ 47సీట్లకుగాను 20సీట్లు కైవసం చేసుకొని ఘన విజయం సాధించడం జరిగింది. ప్రపంచంలో అత్యధికజనాభా కలిగిన భారత్, చైనా మధ్యలో 14,824 చదరపు మైళ్ల విస్తీర్ణం కలిగిన చిన్నదేశం భూటాన్ తన ఆర్థిక వ్యవస్థకు ఆయువు పట్టయినా పర్యాటక రంగం కరోనా వలన మందగించడంతో ఆ దేశ ఆర్థిక వృద్ధి గణనీయంగా తగ్గింది. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం గత ఐదు సంవత్సరాల్లో భూటాన్ ఆర్థిక వృద్ధి రేటు 1.7 శాతం. దీంతో ఆ దేశం నిరుద్యోగ శాతం 29గా నమోదైంది. స్థూలదేశీయ ఉత్పత్తికంటే స్థూలదేశీయ సంతోషానికే పెద్దపీటవేసే భూటాన్ రాచరికం నుంచి ప్రజాస్వామ్య దేశంగా 2008లో రూపాంతరం చెందింది.

-సాయి సృజన్, పాలకుర్తి

### డాక్టరేట్‌లకు ఉపాధి!

తెలంగాణ రాష్ట్రంలోని 12యూనివర్సిటీల్లో పిహెచ్‌డి పట్టా పొందిన నిరుద్యోగులను గుర్తించి వారికి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ శాఖలలో కాంట్రాక్టు విధానంలో లేదా దినసరి కూలీలుగా అయినాకూడా ఉపాధి కల్పించవలసిన అవసరం ఉంది. చాలా మంది ఉపాధి కోసం వేచి చూస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగ వయోపరిమితి దాటిపోతుంది. ప్రభుత్వ ముఖ్యశాఖలైన గృహ నిర్మాణశాఖ, విద్యాశాఖ, వైద్య శాఖ, వ్యవసాయశాఖ, పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ, రెవెన్యూశాఖ, పోలీసుశాఖ, ప్రభుత్వంప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాల అమలుకు వాటిని ప్రచారం చేయడానికి లబ్ధిదారుల ఎంపిక నిధుల విడుదల వంటి అంశాలను పరిశీలించడం ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించడం వంటి ఉపాధి అవకాశాలు కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగామ

### దారి దీపాలు

చాలా చోట్ల పగలు కూడా వీధి దీపాలు వెలుగుతుండడం చూస్తుంటాం. విద్యుత్, నీరు, ఆహారం, డబ్బులు ఏదీ అవసరానికి మించి వాడరాదు. దుబారాకు చరమగీతం పాడాలి. ఇలాచేయడంవల్ల పుడమి తల్లి కూడా సంతోషిస్తుంది. తద్వారా ముందు తరానికి దారిదీపాలవుతాయి.

-ఆర్. వెంకటేశ్ చరన్, బెంగళూరు

### చైనా వలలో మాల్దీవులు

ప్రపంచం అంతా మనలను చూస్తున్న వేళ్ల భారత విదేశాంగ విధానంలో మాలదీవులతో ఒక చిక్కొచ్చిపడింది. మాలదీవులలో చైనా అనుకూల వైఖరి అవలంబించే పార్టీ అధికారంలోకి వచ్చి చైనా ప్రతిపాదించిన వన్‌బెల్ట్ వన్ రోడ్ ప్రాజెక్టు వలలో పడి ఒక శ్రీలంక, పాకిస్థాన్‌లాగా మారడానికి సిద్ధంగా ఉంది. కరోనా సమయంలో ప్రపంచదేశాలకు కరోనా టీకా సరఫరా చేసి భారత్ తన పేరు ప్రతిష్టలు పెంచుకుంటే మాలదీవులు మాత్రం వద్దుపొమ్మని అంటుంది. దాని పర్యవసానాలు మొన్న జరిగిన మేయర్ ఎన్నికల గుణపాఠంతో నేర్చుకుంటారో లేదా తాను పట్టిన కుందేలుకు మూడేకాళ్లు అని చేతులు కాల్చుకుంటుందో కాలమే సమాధానం చెబుతుంది.

-భారత అవినాష్, జనగామ

### అసలు సమస్యలు పట్టించుకోండి

శిలలు, శిల్పాలు పాతకాలపు కమ్యూనికేషన్ సాధనాలు ప్రచార సాధనాలు. ఆధునిక యుగంలో వాటి అవసరం లేనేలేదు. నిజంగా శ్రీరాముడు గొప్పవాడు. అంబేద్కర్ గొప్పవాడు. అలాగని వారి విగ్రహాలు విపరీతంగా కట్టి వాటి ప్రతిష్ట కోసం వాటి ఉత్సవాల కోసం నోములు చేస్తూ కాలయాపన చేస్తూ ప్రజల్లో ఏమీ ఆలోచించకుండా సమస్యల్ని చెప్పనీయకుండా మైండ్ డైవర్ట్ చేస్తూ అసలే అంతంత మాత్రంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు 19వ తారీఖున 22వ తారీఖున ప్రకటించడం అంత మంచిదికాదు. శ్రీరాముడు భావజాలం ఉన్న తెలుగు పాఠాలు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన అతిగొప్పదైన భారత రాజ్యాంగం గురించి పాఠ్యాంశంగా ఇంగ్లీష్ మీడియంలో తెలుగు మీడియంలో కేజి నుండి పిజి వరకు ప్రవేశపెట్టి నూటికి నూరు మార్కులు వచ్చేలా చేయాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### నాణ్యమైన మందులు ఇవ్వండి

గంపెడు ఆశతో పేదలు అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రికి పోతే మరణపు కోరల్లో చిక్కుకుంటున్నారు. నాణ్యమైన మందులు లేకపోవడం, అరకొర సౌకర్యాలు, సమయానికి డాక్టర్లు అందుబాటులో లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొనే ప్రభుత్వం నాణ్యమైన మందులు సరఫరా చేసి పేదల ప్రాణాలు కాపాడగలరు.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# చేనేత కార్మికులలో నైపుణ్యాన్ని పెంచాలి

**మార్కెట్ పోటీని తట్టుకునేలా చేనేత కార్మికులకు వివిధ రకాల శిక్షణ తరగతులు నిర్వహించకపోవడం వల్ల ఆధునిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకునే అవకాశాలు లేకుండాపోయాయి. కేంద్ర ప్రభుత్వం క్లస్టర్ ద్వారా శిక్షణతోపాటు పలు ప్రోత్సహకాలు ఇచ్చేది. చేనేత ఔళి విధానాన్ని రద్దు చేయడంతో పదేళ్లుగా నిధులు రాకుండాపోయాయి. ఇక్కడి చేనేత వస్త్రాలకు ఇతర దేశాల్లో మంచి డిమాండ్ ఉంది. అయితే ఆయా ప్రాంతాలకు ఎక్స్‌పోర్ట్ చేసి కార్మికులకు లబ్ధిచేకూర్చే పథకాలేవీ కార్మికులకు అందుబాటులో లేకుండాపోయాయి. ప్రస్తుత ప్రభుత్వం వీటిపై దృష్టి సారించాల్సి ఉంది.**

చిలగాని జనార్ధన్

మారుతోన్న కాలానుగుణంగా రాష్ట్రంలో చేనేత, పవర్ లూమ్ పరిశ్రమల్లో మార్పు రావడంలేదు. అధునాతన శిక్షణ ఉత్పత్తులు, మార్కెటింగ్, ఇతర సౌకర్యాలేవీ కల్పించడం లేదు. అల్పకాలికంగా కొన్ని పథకాలు ప్రవేశపెట్టి చేతులు దులుపుకోవడం మినహా ఇప్పటివరకు దీర్ఘకాలిక ప్రణాళిక, అందుకు తగ్గచర్యలు తీసుకున్న దాఖలాలేవీ లేవు. ప్రచార ఆర్భాటాలకోసం పరిశ్రమలు నెలకొల్పుతున్నట్లు గొప్పలు చెప్పుకోవడం మినహా క్షేత్రస్థాయిలో పరిశ్రమల అభివృద్ధి తద్వారా సాధించిన ప్రగతి ఏమీ లేదు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మరోసారి సంక్షోభం ఎదుర్కొంటోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సుమారు 15వేల మందికిపైగా కార్మికుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. పాలిస్టర్ బట్టకు ప్రసుత్త మార్కెట్లో డిమాండ్ లేకపోవడం, ఇప్పటివరకు నేసిన వస్త్రాలు అమ్ముడుపోకపోవడంతో ఉత్పత్తి నిలిపివేశారు. దీనికితోడు గత బతుకమ్మ చీరల ఉత్పత్తి బకాయిలు సుమారు రూ. 250 కోట్లు ప్రభుత్వం నుండి రాకపోవడంతో చిన్న, మధ్యతరహా వ్యాపారులు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. కొద్దికాలం క్రితం ఇక్కడి టెక్స్‌టైల్ పార్కులో ఇదే సంక్షోభం ఎదురైతే ఆర్వీఎం వస్త్రాల ఉత్పత్తికి ఆదేశాలిచ్చింది ప్రభుత్వం. దీని వల్ల కొద్ది మందికి మాత్రమే పని దొరుకుతుంది. కాగా సిరిసిల్లలో 90 శాతం వరకు ఉత్పత్తిచేసే పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి కార్మికులకు పూర్తిస్థాయిలో పనిలేకుండాపోయింది. కర్ణునిచావుకు కారణాలెన్నో అన్నట్లు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమసంక్షోభానికి అనేక కారణాలున్నాయి. గతంలో ఇక్కడి కార్మికులు తమిళనాడు చీరల ఉత్పత్తి చేసేవారు. గత కొద్దికాలంగా ఆ రాష్ట్ర కార్మికులే ఉత్పత్తి చేసుకోవడంతో, సిరిసిల్ల పారిశ్రామికులకు ఆర్డర్ ఇవ్వడం లేదు. మహారాష్ట్రలోని మాలేగాంలో తక్కువ ధరకు పాలిస్టర్ వస్త్రాలు లభిస్తున్నాయి. హైదరాబాద్ తదితర బడా వ్యాపారవేత్తలు అక్కడి నుండి కొనుగోలు చేస్తున్నారు. దీంతో సిరిసిల్ల పట్టణంలో సుమారు 35 కోట్లకుపైగా పాలిస్టర్ వస్త్రాలు నిల్వకున్నాయి. ఒకవైపు కొనుగోళ్లు జరగక, మరోవైపు తెలంగాణ సర్కారు నుండి వస్త్రాల ఆర్డర్స్ లేకపోవడం వల్ల సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభం లోనికి నెట్టివేయబడింది. బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలకు చేసే చీరల ఉత్పత్తిపై సిరిసిల్ల కార్మికులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. సుమారు కోటివరకు చీరల ఉత్పత్తిలో 12వేల మంది ఇక్కడి కార్మికులకు ఐదు నెలలపాటు ఉపాధి పొందుతున్నారు. ఇందుకు గత ప్రభుత్వం మూడు వందల కోట్ల వరకు ఖర్చు చేస్తుంది. వీటితోపాటు క్రిస్మస్, రంజాన్ పండుగలకూ ఆయా సామాజిక వర్గాలకు దుస్తులు పంపిణీ చేసేది సర్కారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని కొనసాగిస్తుందా? లేక రద్దు చేస్తుందా అనేది తేలాల్సి ఉంది.



ఇక్కడి కార్మికులకు ఐదు నెలల వరకు ఉపాధి మినహా, ఈ చీరల వినియోగం శూన్యమనే విమర్శలున్నాయి. గతంలో జనవరిలో ఆర్డర్ ఇచ్చి, మార్చి బడ్జెట్‌లో నిధులు కేటాయించే ఆనవాయితీగా వస్తుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న ఈ పరిస్థితుల్లో బతుకమ్మ చీరల ఉత్పత్తికి సాహసిస్తుందా అనే సందేహాలువ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో టెక్స్‌టైల్ తయారీలో కొత్త పెట్టుబడులను ప్రోత్సహించడానికి2017లో అప్పటిప్రభుత్వం 1,190 ఎకరాల్లో పత్తిని పండించే వరంగల్ జిల్లాలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటుకుశ్రీకారం చుట్టింది గత ప్రభుత్వం. దీని పెట్టుబడి సామర్థ్యం రూ.11,586 కోట్లుగా నిర్ణయించింది. ఇందుకోసం 3,400 కోట్లు పెట్టుబడితో దాదాపు 23,800 ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దేశ, విదేశాలకు చెందిన 22 మంది పారిశ్రామికులతో ఒప్పందం చేసుకున్నట్లు ప్రకటించింది గత సర్కారు. కాని కార్యాచరణకు నోచుకోలేదు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2017-18 సంవత్సరంలో 59.26 ఎకరాల విస్తీర్ణంలో కొత్త ఆపెరల్ పార్కు 88.74 ఎకరాలలో వీవింగ్ పార్కుకు శ్రీకారం చుట్టింది అప్పటి ప్రభుత్వం. ఇక్కడ కూడా వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యం పెట్టుకుంది. అయితే ఇవేమీ పూర్తికాకపోవడంతో లక్ష్యం నెరవేరలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటి పూర్తికి ఏం చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తినెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కుటీర పరిశ్రమగా చేనేత ఉండేది. అనేక కారణాలవల్ల ఈ పరిశ్రమ కుంచించుకుపోతుంది. ఇందులో నుండి ఇతర రంగాలకు వలసలు పెరుగుతుండగా కొత్తగా ఎవరూ ఇందులోకి వచ్చేందుకు సాహసించడం లేదు. చేనేత సహకార సంఘాలు కొంత బలంగా ఉన్నప్పటికీ మార్కెట్ పోటీని తట్టుకోలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. నేతన్నకు చేయూత, చేనేత మిత్ర, బీమా లాంటి పథకాలు అమలు చేసినా, తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే ఇస్తున్నాయి. దీర్ఘకాలిక ప్రయోజనాలేవీ ఇవ్వడం లేదు. 2017లో నేతన్నకు చేయూత స్కీమ్‌ను ప్రవేశపెట్టి అప్పటి సర్కార్ 2023 వరకు కొనసాగించింది. చేనేత కార్మికుడి ఉత్పత్తి వేతనంలో ఎనిమిది శాతం బ్యాంకులో జమచేస్తే రాష్ట్రప్రభుత్వం 16శాతం జమ చేస్తుంది. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.56.71 కోట్లు విడుదల చేసింది. దీంతోపాటు 36వేల మంది నేతన్నలకు ఐదు లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్‌ను అమలు చేసింది. అనేక పథకాలు రూపొందించి అమలు చేసినా, శాశ్వత ప్రాతిపదికన లబ్ధిచేకూరడం లేదు. ఇందుకు మూస ధోరణి వస్త్రోత్పత్తులే ఇందుకు కారణంగా చెప్పాల్సి వస్తుంది. మార్కెట్ పోటీని తట్టుకునేలా చేనేత కార్మికులకు వివిధ రకాల శిక్షణ తరగతులు నిర్వహించకపోవడం వల్ల ఆధునిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకునే అవకాశాలు లేకుండాపోయాయి. కేంద్ర ప్రభుత్వం క్లస్టర్ ద్వారా శిక్షణతోపాటు పలు ప్రోత్సహకాలు ఇచ్చేది. చేనేత ఔళీ విధానాన్ని రద్దు చేయడంతో పదేళ్లుగా నిధులు రాకుండాపోయాయి. ఇక్కడి చేనేత వస్త్రాలకు ఇతర దేశాల్లో మంచి డిమాండ్‌ఉంది. అయితే ఆయా ప్రాంతాలకు ఎక్స్‌పోర్ట్ చేసి కార్మికులకు లబ్ధి చేకూర్చే పథకాలేవీ కార్మికులకు అందుబాటులో లేకుండాపోయాయి. ప్రస్తుత ప్రభుత్వం వీటిపై దృష్టి సారించాల్సి ఉంది. •

# మన విద్యావిధానంలో మార్పు రావాలి

ఎన్.సీతారామయ్య

ఎంతో వెలుగుల భవితవ్యాన్ని చూడాల్సిన విద్యార్థులు అర్థాంతరంగా జీవితాలను ముగించుకోవడం అత్యంత బాధాకరం. నయా ఉదారవాద ఆర్థిక విధానాలు ప్రభుత్వ విద్యకు గండి కొట్టి, కార్పొరేట్‌కు పట్టంకట్టి, సమిష్టి భావన స్థానే వ్యక్తివాదానికి పాదులు తీసిన పరిణామాల అన్నింటి పర్యవసానమే ఇది. కొద్ది రోజుల క్రితం బెంగళూరులో ఓ విద్యార్థి ఆత్మహత్యకుపాల్పడింది. దానికి కొద్దిరోజుల ముందు ఢిల్లీలో ఐఐటి విద్యార్థి రైలు కిందపడి ప్రాణాలు తీసుకున్నాడు. నీట్, ఐఐటి వంటి కోర్సుల్లో సీట్ల కోసం శిక్షణ ఇచ్చే రాజస్థాన్‌లోని కోటా కోచింగ్ సెంటర్లలో ఆత్మహత్యలు పరిపాటి అయ్యాయి. ఒక్క 2023లోనే అక్కడ 26 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్‌సిఆర్‌బి)సమాచారం ప్రకారం 2022లో దేశం మొత్తం మీద 13,044 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకున్నారు. నవ్వుతూ తుళ్లుతూ చదువుల పర్వాన్ని సాగించాల్సిన తరుణం నేటి తరం విద్యార్థులకు ఎందుకని చీకటి కుహరంగా మారుతుంది. ఇరవైయేళ్ల క్రితం ఇంతగా లేని ఆత్మహత్యలు ఇప్పుడెందుకు యేడాదికి వెయ్యికి పైబడి చోటు చేసుకుంటున్నాయి. దేశంలో వేళ్లూనుకున్న నయా ఉదారవాద ఆర్థికవిధానాలు విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపారమయం చేశాయి. సమాజ ఉత్థాన పతనాలను చరిత్ర ఆటుపోట్లను వివరించి, ఆత్మస్థైర్యాన్ని పెంచే సామాజిక శాస్త్రాల బోధన అవసరమే లేదని తేల్చిపడేశాయి. తీవ్రమైన పోటీ, ఒత్తిడి గొప్ప ఫలితాలను ఇస్తాయన్న యాంత్రిక ధోరణిని విద్యార్థులపై మోపాయి. దీనికితోడు సందట్లో సడేమియాలా జొరబడుతున్న విద్య కాషాయీకరణ విద్యార్థుల్లో ప్రశ్నించే స్వభావాన్ని నిర్వీర్యం చేస్తోంది. నవోత్తేజంతో ఉరకలు వేయాల్సిన విద్యార్థిలోకం వీటన్నిటి మూలంగా నిస్తేజితమవుతోంది. ఒత్తిడిని తట్టుకోలేని, వైఫల్యాన్ని అంగీకరించలేని నీరసనగళంగా మారుతోంది. కోటాలో ఆత్మహత్యల నేపథ్యంలో నియమించిన భవానీసింగ్ దేథా కమిటీ కూడా అదే విషయాన్ని నొక్కి వక్కాణించింది. సమాజంలో చదువులు ఎప్పటి నుంచో



ఉన్నప్పటికీ ఈ ఇరవై ఏళ్లలోనే ఇలాంటి విపరీతాలు చోటు చేసుకుంటున్నాయి. దీనిని లోతుగా విశ్లేషిస్తే విద్య, వైద్యం తదితర రంగాలకు నూతన ఆర్థిక విధానాలు చేసిన చేటు ఏమిటో అర్థమవుతుంది. ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడం, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా విస్తరించే అవకాశాలు కల్పించడం, ప్రైవేట్ కార్పొరేట్ చదువులతోనే భవిష్యత్తు వెలిగిపోతుంది అన్న భావనను పెంపొందించడం గడిచిన మూడు దశాబ్దాల్లో విపరీతంగా జరిగిపోయింది. లక్షలు పోసి పిల్లలను చదివిస్తున్న సగటు మధ్యతరగతి కుటుంబాల ఆకాంక్షలు పిల్లల మీద క్షణక్షణం ఒత్తిడిని రాజేస్తున్నాయి. దీనికితోడు అత్యధిక ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పిల్లలను నిరంతర ఒత్తిడితో బలి చేయడం తప్ప ఎక్కడా ఉత్తేజాన్నిచ్చే ఆటపాటల జాడ లేదు. సాధించి తీరాలనే పోటీ ఉపదేశాలు తప్ప వినోద వికాసాలకు విలువలేదు. మార్కులూ ర్యాంకుల లెక్కలతోనే విద్యాసంస్థల మూలమూలలూ పిక్కటిల్లుతున్నాయి. ఇలాంటి ఊపిరి సలపని పీడన వాతావరణంలో నిర్దేశిత లక్ష్యాలను చేరలేదనో, చేరలేమనో విద్యార్థులు తల్లడిల్లిపోతున్నారు. బతకటానికి అనేక దారులు, అవకాశాలు ఉన్నాయన్న భరోసా, సాంత్వన వారికి లభించకుండా పోతోంది. ఈ అసహజ అమానవీయ చదువుల చిత్రాన్ని సమర్పించిన ఉదారవాద ఆర్థికవిధానాల చట్రాన్ని బద్దలుకొట్టాలి. అప్పుడే ఊపిరి సలపని చదువుల నుంచి విద్యార్థులకు, వారి తల్లి దండ్రులకు ఉపశమనం లభిస్తుంది. దీనికోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యార్థి యువజన సంఘాలూ, మేధావులూ పూనుకోవాలి. ప్రభుత్వాలు తక్షణం స్పందించి, ఇప్పటివరకూ వివిధ కమిటీలు చేసిన సిఫార్సులను అమలు చేయాలి. ఆటలూ, పాటలతో కూడిన చదువు, తలకు, తనకూ బరువు కాని చదువూ విద్యార్థికి అందించాలి. పిల్లల శక్తిని, ఆసక్తిని అంచనా వేసి, తదనుగుణమైన విద్యనే అందించడానికి తల్లిదండ్రుల వైపు నుంచీ ప్రయత్నం జరగాలి. గొప్ప గొప్ప చదువులు, స్థానాలూ, సాధనలూ అవసరమైనవే. కానీ జీవితం వాటన్నింటికన్నా ముఖ్యమైనది. అందుకనే మన విద్యావ్యవస్థను ఆమూలాంగ్రం పునర్నిర్మించుకోవాలి. చావులూ, సంక్షోభాలూ లేని చదువులు నేటి విద్యార్థులకు అందుబాటులోకి రావాలి. దానికి తగ్గట్టుగా విద్య విధానం మార్పు రావాలి. తల్లిదండ్రుల తీరుమారాలి. •

# డిజిటలైజేషన్‌తో ఎల్ఐసి వృద్ధి సాధించేనా?

జి. కిషోర్ కుమార్

దేశీయ పొదుపును ప్రోత్సహించడానికి, ప్రజల పొదుపుకు భద్రత కల్పించడానికి, జీవిత బీమా సౌకర్యాన్ని ఒక సామాజిక బాధ్యతగా, ప్రభుత్వం తరపున సావరిన్ గ్యారెంటీ ఇచ్చి ప్రీమియం రూపంలో పొదుపును సమీకరించడానికి, ప్రైవేట్ వ్యక్తుల మోసాలబారి నుండి ప్రజల సొమ్మును పరిరక్షించడానికి జీవిత బీమా రంగ జాతీయికరణ స్వాతంత్ర్యానంతరం ఆర్థికరంగంలో ఒక ప్రధానమైన మైలురాయి. ప్రభుత్వం జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని బలహీనపరిచే చర్యలకు ఉపక్రమిస్తున్న ప్రస్తుత తరుణంలో, జీవిత బీమా పరిశ్రమను జాతీయికరణ చేయవలసి వచ్చిన పరిస్థితుల నేపథ్యాన్ని చర్చించాల్సిన అవశ్యకత ఉంది. జనవరి 19వ తేదీన జీవిత బీమా రంగ జాతీయికరణ దినోత్సవంగా భారతీయ జీవిత బీమా సంస్థ దేశ ఆర్థిక రంగంలో నిర్వహించిన కీలకపాత్ర గుర్తుచేసుకోవడం ఎంతైనా ముదావహం. 19 జనవరి దేశ ఆర్థిక వ్యవస్థలోనూ, మరీ ముఖ్యంగా భారతీయ జీవిత బీమా వ్యాపార రంగంలోను కీలకమైన రోజు. 245 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు ప్రజల వద్ద నుండి ప్రీమియం రూపంలో వసూలు చేసిన మొత్తాలను తమ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ పాలసీదారులను మోసం చేస్తున్న నేపథ్యంలో అన్ని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను కలిపి భారతీయ జీవిత బీమా వ్యాపారాన్ని జాతీయం చేస్తూ ఆర్డినెన్సును జారీ చేసిన రోజు. భారతదేశ జీవిత బీమా వ్యాపారాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చేలా నిర్ణయం తీసుకున్న రోజు జనవరి 19, 1956 నుండి ఇప్పటివరకు ఏ లక్ష్యాలతో అయితే భారతీయ జీవిత బీమా వ్యాపారాన్ని జాతీయం చేసి 'లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా'గా ఏర్పాటు చేయడం జరిగిందో ఆ లక్ష్యాలను సాధించడంలో ఎల్ఐసి కృతకృత్యమైనది. సెప్టెంబర్ 1, 1956న పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పడిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గత 67 సంవత్సరాలుగా జాతీయీకరణ లక్ష్యసాధన ద్వారా దేశీయ ఆర్థిక రంగానికి వెన్నెముకగా నిలిచింది. 31, మార్చి 2023 నాటికి దేశ ఆర్థిక రంగాభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం 43,97,204.59 కోట్ల రూపాయల నిధులను పెట్టుబడులుగా ఉంచింది. ఎల్ఐసి మొత్తం పెట్టుబడులలో 17,49,886 కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలుగానూ, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల, ప్రభుత్వ ఇతర గ్యారెంటీ 10,68,013 కోట్లు, హౌసింగ్ ప్రాజెక్టులో 73,583 కోట్లు, విద్యుత్ రంగంలో 1,14,329 కోట్లు, నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధికి 696 కోట్లు, రహదారులు, పోర్టులు, బ్రిడ్జులు, రైల్వేల అభివృద్ధికి 82,136 కోట్లు. టెలికం, ఇతర రంగాల అభివృద్ధికి 48,672 కోట్లు మొత్తంగా 31.03.2023 నాటికి 31,37,315 కోట్లు. దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించడం అభినందనీయం. 1956లో కేవలం ఐదు కోట్ల పెట్టుబడితో ప్రారంభమై అనంతరం 2011లో ఇన్సూ రెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ ఆథారిటీ




నేడు జీవిత బీమా సంస్థ జాతీయికరణ దినోత్సవం

నియమాల ప్రకారం 100 కోట్ల పెట్టుబడిగా మార్పు చేసుకుంది. ప్రజల సొమ్ము ప్రజల శ్రేయస్సుకే అనేలక్ష్యంతో ప్రారంభమైన ఎల్ఐసి దేశవ్యాప్తంగా 40 కోట్లకు పైగా వ్యక్తిగత గ్రూపు ఇన్సూరెన్స్ పాలసీదారులను కలిగి ఉంది. 95 శాతం సర్‌ప్లస్‌ను పాలసీదారులకు బోనస్‌గా ప్రకటిస్తూ మిగిలిన ఐదు శాతాన్ని గవర్నమెంట్‌కు డివిడెండ్‌గా ఇస్తూ, పరస్పర సహకార స్ఫూర్తితో ఆరు దశాబ్దాలపైగా ప్రజలకు భరోసాను ఇచ్చింది. ఎల్ఐసి 45,50,571.73 కోట్ల రూపాయల ఆస్తుల విలువను, 40,81,326.41కోట్ల లైఫ్ ఫండ్‌ను కలిగి ఉంది. ఇది అనేక దేశాల ఆర్థిక వ్యవస్థల జిడిపి కన్నా ఎక్కువ. ఎల్ఐసి ప్రతి సంవత్సరం సుమారు ఐదు లక్షల కోట్ల పెట్టుబడులను దేశ ఆర్థికాభివృద్ధికి అందిస్తున్నది. 31.03.2023 నాటికి ఎల్ఐసి యాజమాన్యం ఆధీనంలో (ఏయూఎమ్) ఉన్న మొత్తం విలువ 43,97,205 కోట్లుగా నమోదుచేసి దేశ జాతీయ ఆదాయంలో సింహభాగంగా నిలిచింది. మొత్తం భారతదేశంలో ఉన్న మ్యూచువల్ ఫండ్ సంస్థల ఆస్తుల కన్నా ఎక్కువ విలువైన ఆస్తులను ఎల్ఐసి కలిగి ఉన్నది. ఎల్ఐసి ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 1,831.08 కోట్లు ప్రభుత్వానికి డివిడెండ్‌గా అందించింది. భారతదేశ బీమా రంగంలో ప్రైవేట్, విదేశీ కంపెనీలను అనుమతించి 2 దశాబ్దాలు దాటిన నేపథ్యంలో కూడా 24 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలతో పోటీపడి 62.58 శాతం మొదటి ప్రీమియం ఆదాయాన్ని, 71.76 శాతం మేరకు పాలసీలను కైవసం చేసుకుని ప్రభుత్వరంగ ఎల్ఐసి మార్కెట్ లీడర్‌గా నిలిచింది. 2023 ఆర్థిక సంవత్సరంలోనే ఎల్ఐసి మొత్తం ఆదాయం 7,88,046.28 కోట్లు సముపార్జించింది. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 225.51 లక్షల మేరకు క్లెయిములను పరిష్కరించి 2,09,938.63 కోట్ల మొత్తాన్ని చెల్లించింది. 98.6శాతం డెత్ క్లెయిములను పరిష్కరించి పాలసీదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంది. 27.74 కోట్ల పాలసీలకు సేవలనందిస్తూ, ఎక్కువ మంది పట్టాదారులను కలిగి ప్రపంచంలోనే ఎల్ఐసి అతి పెద్ద సంస్థగా ఆవిర్భవించింది. ప్రభుత్వం, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ ప్రతికూల విధానాల ఫలితంగా జాతీయ బీమా పరిశ్రమ నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రభుత్వ డిజిన్వెస్ట్‌మెంట్ విధానాలలో భాగంగానే, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినా, ఎల్ఐసి ఐపిఓ ద్వారా స్టాక్ మార్కెట్లో ప్రభుత్వం తన వాటాలో 3.5 శాతం మేర విక్రయించి జాతీయికరణ లక్ష్యాలకు తీవ్ర విఘాతం ఏర్పరిచింది. అయినప్పటికీ 5.64 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో ఎల్ఐసి, ఎస్‌బిఐను దాటి అత్యంత విలువైన ప్రభుత్వరంగ ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింది. ప్రభుత్వ అంతిమ లక్ష్యం, ఎల్ఐసిలో ప్రభుత్వ వాటాలను ఉపసంహరించి, ప్రభుత్వ లోటు బడ్జెట్‌ను పూడ్చుకునేందుకు వినియోగించుకోవడమే. 2047 నాటికి అందరికి జీవిత బీమా అందించాలనే పేరుతో డిజిటలైజేషన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అధికంగా ఉపయోగించడం ద్వారా ఖర్చులను తగ్గించుకునే ప్రయత్నాలు, లైసెన్సుల జారీ మూలధన అవసరాల మార్పులు, ఏజెంట్స్ పోర్టబిలిటీ నిబంధనలు, బ్యాంక్ ఎష్యూరెన్స్, కార్పొరేట్ ఏజెన్సీ, ఆన్‌లైన్, డైరెక్ట్ మార్కెటింగ్ మోడల్స్, పెట్టుబడుల నిబంధనలు మొదలైన అంశాలపై, మార్పులను తీసుకురావడానికి ప్రభుత్వం ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రయత్నిస్తోంది. వీటిని అమలు చేస్తే బీమా పరిశ్రమను జాతీయీకరణ ముందు పరిస్థితులకు తీసుకువెళ్లే ప్రమాదం ఉంది. గత ఆర్థిక సంవత్సరాన్ని పరిశీలించినట్లయితే అన్‌ఫెయిర్ బిజినెస్ ప్రాక్టీసెస్‌కు సంబంధించి నమోదైనమొత్తం ఫిర్యాదులలో 50.41శాతం ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు సంబంధించినదే గమనార్హం. •

# గుంటూరు వార్త

## ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి

మంగళగిరి, జనవరి 18,ప్రభాతవార్త : నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పెద్దవడ్లపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ జవ్వాది కిరణ్‌చంద్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి,మిఠాయిలు పంపిణీచేశారు.కార్యక్రమంలో యేళ్ళ శివరామయ్య,సీనియర్ నాయకులు



మాదల రమేష్‌బాబు,గుడిమెట్ల మరియదాస్,కటారి సాంబయ్య,అన్నే చంద్రశేఖర్,కొడవలి ఆనంద్,యేమినేని సుధాకర్ ,ఎండి కరీముల్లా,జాలాది సందీప్,మినుగుల వెంకటేష్,సారంగపాణి,బుర్ర ధనరాజ్,చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు,యేళ్ళ శంకరరావు,బొర్రా శ్రీకాంత్,నరేంద్ర,శృంగారపాటి రాజశేఖర్,గడ్డిపాటి సాంబశివరావు,గుర్రం భాగ్యరాజు,భావన సాంబశివరావు,షేక్ జాన్‌బాబు,జవ్వాది ఆంజనేయులు,కట్టా దుర్గారావు,పందిపాటి ఏసుప్రసాద్,జయంత్,కంచర్ల బద్రి,దానియేలు,షేక్ అమీర్‌బేగ్,మీసాల ప్రమీల,షేక్ బాజీ,గుడిమెట్ల శంకర్,సద్దాం హుస్సేన్,ఖాశీం,భాషా,అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ సహకారంతో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

తాడేపల్లి, జనవరి 18,ప్రభాతవార్త : ఉపాధి కోసం ఎవరిపై ఆధారపడకుండా మంగళగిరి నియోజకవర్గంలోని ప్రతి మహిళా స్వయం ఉపాధి పొందాలని,తన కాళ్ళపై తాను నిలబడాలన్న



ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్త్రీశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య పేర్కొన్నారు. దుగ్గిరాల మండలానికి చెందిన మహిళలు నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ పొందారు.కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ ఆధ్వర్యంలో గురువారం సర్టిఫికెట్లు,కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.39వ బ్యాచ్‌లో 60రోజులపాటు శిక్షణపొందిన 60మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీచేశారు.మహిళల అభ్యున్నతికోసం,వారి జీవనోపాధి కోసం కృషిచేస్తున్న నారా లోకేష్‌కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు ఆరుద్ర భూలక్ష్మీ మాట్లాడుతూ మహిళలు ఇంటి దగ్గరే ఉండి పనిచేసుకునే విధంగా మహిళల జీవనోపాధికి నారా లోకేష్ ఆసరా కల్పిస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి,రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆషాబాల,దుగ్గిరాల మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత,గుంటూరు పార్లమెంట్ తెలుగు మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి ఉన్నం ఝాన్సీ రాణి,నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి,నియోజకవర్గ అంగన్‌వాడీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి తుమ్మపోటి శివకోటేశ్వరి,వి.స్వప్న,వై శ్రీలక్ష్మీ,కె అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుండెచప్పుడు ఎన్టీఆర్: ధూళిపాళ్ల

పెదకాకాని,జనవరి18ప్రభాతవార్త: తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా పెదకాకానిసెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు.తెలుగుదేశంపార్టీ సీనియర్‌నాయకులు, మాజీశాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతిపేదవానికి కూడు, గుడ్డ, గూడు,నీడ అందరికీ కల్పించాలని ఏర్పాటుచేసిన



పార్టీ తెలుగు దేశంపార్టీ అన్నిబడుగు బలహీన వర్గాలకు అన్నిసామాజిక వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ఎన్టీఆర్ మన మధ్యలేకపోయినా ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో పెదకాకాని మండల అధ్యక్షులు వలివేటిమురళి,గ్రామపార్టీ అధ్యక్షులు కే.మల్లిఖార్జునరావు,జిల్లా నాయకులు దర్శి భాస్కరరావు,వెంకటేశ్వరావు,అలపాటి సత్యం,డాక్టర్.శివాజి,షేక్.అజీజుఎస్సి సెల్ నాయకులు అత్మకూరు వెంకటేశ్వర్లు,లింగంగుంట్ల సాల్మన్‌రాజు,మరియదాసు, విజయబాబు,చిట్టిబాబు,రవి ప్రజప్రతినిధులు అనుబంధ కమిటి నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## ఉపకులపతుల నియామకంలో బీసీలకు అన్యాయం

గుంటూరు, జనవరి 18,ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా ఐదు విశ్వవిద్యాలయాలకు ఉప కులపతులను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు ప్రాధాన్యత ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేసిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి సెల్ ఉపాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసరావు విమర్శించారు.గురువారం ఉదయం కొరిటెపాడులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కంచర్ల మాట్లాడారు.రాష్ట్రంలోని ఐదు విశ్వవిద్యాలయాల్లో మూడు విశ్వవిద్యాలయాకు జగన్‌రెడ్డి తన సొంత సామాజిక వర్గం వారిని విసిలుగా కేటాయించి తన కుల పక్షపాతాన్ని మరోసారి బహిర్గతం చేశారన్నారు.ఇతర విశ్వవిద్యాలయాలకు తన జిల్లాకు చెందినవారినే తన సహచర మంత్రి సన్నిహితులను నియమించి ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్నారు.జయహో బీసీ అంటూ ప్రచారం కోసం బీసీలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తూ బిసిలకు అన్ని రంగాల్లోను వైసిపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు.వైసీపీ అధికారంలోనికి వచ్చిన తర్వాత విశ్వవిద్యాలయాల్లో బీసీలకు మొండిచేయి చూపారన్నారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్న బీసీలను తొలగించడం,బిసి ఆచార్యులపై కక్షసాధింపు ధోరణితో వ్యవహరించడం చేశారన్నారు.ఓట్లకోసం బీసీలు అధికారం మాత్రం తన వర్గం వారికే అంటూ పక్షపాతం చూపుతున్న జగన్‌కు రానున్న ఎన్నికల్లో బీసీలు బుద్దిచెప్పి తమ సత్తా చూపించడం తధ్యమని కంచర్ల హెచ్చరించారు.

## ఎన్టీఆర్‌తోనే రాష్ట్ర రాజకీయాల్లో చైతన్యం

గుంటూరు, జనవరి 18,ప్రభాతవార్త : కోట్లాదిమంది తెలుగు ప్రజల ఆరాధ్యవక్తి ఎన్టీ రామారావు తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసమే తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్ అన్నారు.ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా గుంటూరు అర్బన్ పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో 100మంది యువతతో మెగా రక్తదాన శిబిరం,భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రభాకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా దేగల ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కారణజన్ముడు, యుగపురుషుడని,సమాజమే



దేవాలయం,ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదవాడికి పెట్టడన్నం పెట్టాలన్న సంకల్పంతో కిలో బియ్యం రూ.2ల పథకం తీసుకొచ్చారన్నారు.పేదల సంక్షేమం కోసం కూడు,గూడు,గుడ్డ అనే విధానాలతో ముందుకు సాగారన్నారు. కార్యక్రమంలో కొత్తూరి వెంకట్,బెల్లా వెంకటేశ్వర్లు,షేక్ ఫిరోజ్,యర్రగోపు నాగేశ్వరరావు,తాడివాక సుబ్బారావు,మల్లెంపూడి శ్రీని,శ్రీనునాయక్,సోపాటి రత్నం,కొల్లి అనిల్,జనసేన వీరమహిళ బిట్రగుంట మల్లిక,ప్రభు,పూర్ణసింగ్,షేక్ సలిమా,వాణి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

**ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి**

పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామం చింతలపూడి జ్యోతికి చెందిన గ్రామ సర్వేనెం. 141/1లో121 చదరపు గజాల ఖాళీ నివేశన స్థలానికి చెందిన దస్తావేజు నెం. 2025/2020ఒరిజినల్ డాక్యుమెంట్లు జిరాక్స్ తీసుకొని వస్తుండగా పోయినవి. ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది నెం. సంప్ర: 9110563254.

### ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

పెదకూరపాడు, జనవరి 18 ప్రభాతవార్త : ప్రకృతి వ్యవసాయంతో మంచి లాభాలు వస్తాయని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమలకుమారి అన్నారు. పెదకూరపాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మిరప రైతుల పొలాల్లో పంటకోత ప్రయోగం నిర్వహించారు. మూడు సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం చేయడం సంతోషంగా ఉందన్నారు.

## నగరంలో అభివృద్ధి పనులు వేగవంతం

### -కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశం

గుంటూరు నగరపాలక సంస్థ, జనవరి 18,ప్రభాతవార్త : నగరంలో అభివృద్ధి పనులు వేగంగా జరగాలని,పట్టణ ప్రణాళిక అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు.గురువారం కమిషనర్ ఏటుకూరు రోడ్డులోని బృందావన్ అపార్ట్‌మెంట్ నుండి నిర్మాణం జరుగుతున్న డ్రైన్ పనులు,బి.ఆర్.స్టేడియం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ పట్టణ ప్రణాళా కాధికారులు,శాప్ అధికారులతో కలసిపరిశీలించి పనుల వేగవంతానికి తగు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో టెండర్ పొందిన కాంట్రాక్టర్‌లు పనులు వేగంగా పూర్తిచేయాలన్నారు. బృందావన్ అపార్ట్‌మెంట్ వద్ద నుండి అవుట్ ఫాల్ డ్రైన్ సుదీర్ఘకాలం నుండి పెండింగ్‌లో ఉండడం వలన పటన్ంబజార్ నుండి కబాడిగూడేం వరకు ప్రజలు



వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,సమస్య శాశ్వత పరిష్కారం కోసం బృందావన్ అపార్ట్‌మెంట్ నుండి కబాడీగూడేం వరకు సుమారు 820మీటర్ల సీసీ స్ట్రాం వాటర్ డ్రైన్‌ను రూ.3.53తో నిర్మాణం చేస్తున్నామన్నారు.నిర్మాణ పనులు వేగంగా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ జరిగేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.అనంతరం బి.ఆర్.స్టేడియంలో చేపడుతున్న అభివృద్ధి పనులను శాప్ అధికారులను అడిగి తెలుసుకొని,మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన స్టేడియం అభివృద్ధి పనులు నిర్దేశిత గడువు పెట్టుకొని చేయాలని,తూర్పు నియోజకవర్గ ప్రజలందరికి ఉపయోగంగా స్టేడియాన్ని తీర్చిదిద్దాలన్నారు.పర్యటనలో ఎస్‌ఈ సుందర్రామిరెడ్డి,ఈఈ కోటేశ్వరరావు,డిఈఈ శ్రీధర్,డిఎస్‌డిఓ వేంకటేశ్వరరావు,కార్పొరేటర్లు మీరావలి,అబిద్ బాషా,వేముల జ్యోతి పద్మజ,ఏఈ సునీల్‌కుమార్,స్థానిక వైసిపి నాయకులు షేక్ నూరి ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## నాటకోత్సవాల్లో 'తెలుగు వైభవం'నాటిక ప్రదర్శన

గుంటూరు కల్చరల్, జనవరి 18,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై కెఆర్‌కె ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కళాపరిషత్ నిర్వహణలో 19వ నాటకోత్సవాల సందర్భంగా రెండోరోజు క్రీడాకారులు గింజుపల్లి శివప్రసాద్‌కు సత్కారసభ జరిగింది.సభకు సంస్థ ఉపాధ్యక్షుడు వేములపల్లి విఠల్ అధ్యక్షత వహించారు,అతిథులుగా సంస్థ అధ్యక్షుడు గంటా పున్నారావు, రాజకీయ విశ్లేషకులు అడుసుమిల్లి శ్రీనివాసరావు,అప్పసాని రాజేష్,చలనచిత్ర నిర్మాత ముప్పా



అంకమ్మరావు,ఆలయ కమిటీ అధ్యక్షుడు చిట్టిపోతు మస్తానయ్య,సంస్థ కార్యదరి కాట్రగడ్డ రామకృష్ణప్రసాద్ తదితరులు పాల్గొని గింజుపల్లి ని ఘనంగా సత్కరించారు.నిరాధరణకు,నిర్లక్ష్యానికి గురవుతున్న తెలుగుభాషను పరిరక్షించుకోవడానికి తెలుగువారుగా మనం చేస్తున్న చిన్న ప్రయత్నమే ఈ తెలుగు వైభవం నాటిక,తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటుతూ,తెలుగు భాష ప్రాముఖ్యతను ప్రాశస్త్యాన్ని తెలియజేస్తూ తెలుగువారుగా మనం చేయాల్సిన కర్తవ్యం గుర్తుచేస్తుంది. అనంతరం పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం,హైదరాబాద్ వారిచే పెద్ది రామారావు రచనకు కోట్ల హనుమంతరావు దర్శకత్వం వహించిన "తెలుగు వైభవం" నాటిక ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ఇందులో జె.సురేందర్,ఏరువా మోహన్,రాజు బండే,ప్రవీణ్ సర్కార్,వంశీకృష్ణ, ఉదయ్,హరింద్ర,యుగంధర్,వెంకటరమణ,ఎస్.ఎమ్ భాషాలు నటించారు.లైటింగ్ మరియు సెట్ సురభి నిఖిలేష్,సురభి సంతోష్, కీబోర్డుపై ఎల్లవరపు చంద్రమోహన్, డప్పుపై కూచిపూడి సుధాకర్‌లు వాయిద్య సాకారం అందించారు.

### మార్త గ్రూప్ ఆఫ్ నర్సింగ్ విద్యాసంస్థల్లో

## ఘనంగా ఫేర్‌వెల్, ఫ్రెషర్స్‌డే

తెనాలి, జనవరి 18, ప్రభాతవార్త: స్థానిక సుల్తానాబాద్ సుందరయ్యనగర్‌లో మార్త గ్రూప్ ఆఫ్ నర్సింగ్ విద్యాసంస్థల్లో ఘనంగా ఫేర్‌వెల్, ఫ్రెషర్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. విద్యార్థుల ఆటపాటలతో ఆద్యంతం ఉత్సాహంగా సాగింది.. ఈసందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ యనమల ఈశ్వరరావు మాట్లాడారు.. కళాశాల స్థాపించిన నాటి నుంచి విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే శిక్షణ ఇప్పించటం జరుగుతోందన్నారు. ఈ







కోర్సుల్లో ఎక్కువగా విద్యార్థినులు చేరటంతో ఎంతో శ్రద్ధ చూపుతున్నా మన్నారు. ఈసందర్భంగా విశాఖజిల్లా అరకు విద్యార్థులు ప్రదర్శించి నృత్యరూపకాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యసభ్యసించిన పలువురు విద్యార్థినులు తమ అనుభవాలను పంచుకున్నారు. తమ ఉన్నతికి కారకులు చైర్మన్ యనమల ఈశ్వరరావు, చందన ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు యనమల గీత తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తెనాలి జిల్లా జనరల్ ఆసుపత్రి హెల్త్ అసిస్టెట్ కె.సౌమ్యశ్రీ, పూర్వ విద్యార్థిని, 23వ వార్డు హెల్త్ సెక్రటరీ కె.రాజ్యం, వెదుళ్లపల్లి హెల్త్ సెక్రటరీ జి.శేషుకుమారి, తెనాలి 14వ వార్డు సచివాలయం ఎఎన్ఎం కె.ఝాన్సీరాణి, 32వార్డు సచివాలయం ఎఎన్ఎం షి.సునీత, డిజిటల్ క్రియేటర్ దాసరి ప్రభాకరరావు, వై.సందీప్ చంద్ర, జీవనజ్యోతి బిఎస్సీ నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ కాకి సుమన్ తదితరులు ప్రసంగించారు. అనంతరం పూర్వవిద్యార్థులు కె.సౌమ్యశ్రీ, కె.రాజ్యం, జె.శేషుకుమారి, కె.ఝాన్సీరాణి, పి.సునీతలను చైర్మన్ ఘనంగా సత్కరించారు.. అకౌంటెంట్ దేవర్ధనరావు, విద్యాసంస్థల మేనేజర్ పి.గిద్యోను, అడ్మినిస్ట్రేటర్ సిహెచ్ కమలాకర్, పిఆర్వో సిహెచ్ హనుమంతరావు, ఎస్.రాజేష్, అకౌంట్స్ మేనేజర్ దార చంద్రకాంత్, టిబి సూపర్‌వైజర్ రవికుమార్, అధ్యాపకులు పెరిసిస్‌గోల్డ్, నవ్య, పి.నళిని, పి.సౌజన్య, పి.ఆదిలక్ష్మి, డి.లలిత తదితరులు పాల్గొన్నారు.

## దళిత బహుజన విద్యార్థి పోరాటధీరుడు రోహిత్

గుంటూరు విద్య, జనవరి 18,ప్రభాతవార్త : దళిత బహుజన విద్యార్థి పోరాట ఆధ్యుడు,అమరుడు రోహిత్ వేముల చక్రవర్తి త్యాగాలను వృధా కానివొద్దు.దళిత బహుజన పార్టీ డిబిపి జాతీయ అధ్యక్షులు సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపు నిచ్చారు.విద్యార్థి నాయకుడు రోహిత్ వేముల 8వ వర్ధంతి సందర్భంగా దళిత బహుజన పార్టీ,దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రోహిత్ వేముల చిత్రపటానికి పూలమాల వేసి కృష్ణస్వరూప్ కన్నీటి నివాళులర్పించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కేంద్రంగా దేశవ్యాప్తంగా విద్యాలయాల్లో దళిత బహుజన విద్యార్థులు



ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రోహిత్ పోరాటం చేశారన్నారు.ఎసీస్,ఎస్టీ,బిసి,మైనార్టీ విద్యార్థి సమాజం ఐక్యతకోసం దళిత విద్యార్థుల మీద జరుగుతున్న కుల వివక్షత అణచివేత,దాడులకు వ్యతిరేకంగా బలమైన పోరాటం చేసిన ధీరుడు రోహిత్ అని పేర్కొన్నారు . వివిధ పదవుల్లో ఉన్న నేతలంతా కుట్రలుచేసి రోహిత్ వేముల పై తీవ్రంగా దాడులుచేసి ఆయన విద్యార్థి ఉద్యమాన్ని అణచివేశారన్నారు.కాషాయి నేతల కుట్రలకు చివరికి రోహిత్ వేముల బలైపోయారని కృష్ణస్వరూప్ ఆవేదన వ్యక్తంచేశారు.ఆయన పోరాట స్ఫూర్తితో ఉద్యమం చేయాలని కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు.ఈ వర్ధంతి సభకు దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణా రాష్ట్ర కోఆర్డినేటర్ ఇటికాల గణేష్,డిప్యూటీ కోఆర్డినేటర్ తిరుడు,రవి,దళిత బహుజన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బీరం సతీష్‌కుమార్,నాయకులు సిహెచ్ సుబ్బారావు,చక్రశ్యామ్,నక్కా దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి గల్లా జయదేవ్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి

గుంటూరు, జనవరి 18,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,స్వర్గీయ నందమూరి తారకరామారావు 28వ వర్ధంతిని స్థానిక బృందావన్ గార్డెన్స్ పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ కార్యాలయంలో టిడిపి నాయకులు, అభిమానుల మధ్య కనుల పండువగా నిర్వహించారు.ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్ర మానికి గుంటూరు పార్లమెంట్ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జీ మహ్మద్ నసీర్ అహ్మద్,గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర,నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనంతమైన ప్రజాభిమానం,అనితర



సాధ్యమైన విజయాలు ఎన్టీఆర్ కృషికి,పట్టుదలకు తార్కాణాలు,తెలుగువారి కీర్తిబావుటా ఎగురవేసిన యుగపురుషుడు అని కొనియాడారు.కోవెలమూడి నాని మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు,సమాజమే దేవాలయం అని తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానీయుడు ఎన్టీఆర్ సంక్షేమం అభివృద్ధి,మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారు.తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ వలనే రాజకీయ చైతన్యం వచ్చిందన్నారు.ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఎన్టీఆర్ నడిచిన మార్గం స్ఫూర్తిదాయకమని,ఆయన చూపిన మార్గంలో టిడిపి కార్యకర్తలు నడవాలని సూచించారు. రాష్ట్ర టిడిపి నాయకులు మానవ సుబ్బారావు,మానం పద్మశ్రీ,ముప్పా భారతి వరప్రసాద్,షేక్ బాబు,బండ్ల కోటేశ్వరరావు,రావిపాటి సాయికృష్ణ,చిట్టిబాబు,సుఖవాసి శ్రీనివాస్,షబ్బీర్,ఫిరోజ్ ముజీబ్, హనుమంతరావు,నజీర్,పోపూరి నరేంద్ర,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

### తెదేపాను తిరిగి అధికారంలోనికి తేవడమే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి

గుంటూరు, జనవరి 18,ప్రభాతవార్త : సువర్ణ రాజ్యం స్థాపనకు తెదేపా,జనసేన శ్రేణులు పాటుబడాలని డాక్టర్ నిమ్మల శేషయ్య ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తన కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిబిరం,2000మందికి పైగా భోజనాలు ఏర్పాటుచేసి నందమూరి తారక రామారావుకు ఘనంగా నివాళులర్పించిన తెదేపా బిసి సీనియర్ నాయకులు,ఆంధ్రరాష్ట్ర బిసి సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య.స్థానిక గుజ్జనగుండ్లలోని తన కార్యాలయంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు



వేసి ఘనంగా నివాళులర్పించారు నీడ్స్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.రక్తదాన శిబిరంలో కెఎల్ యూనివర్సిటీ విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి పేదలకు భోజనాలు అందించారు.

## డాక్టర్ అంబేడ్కర్ దార్శనికుడు

గుంటూరు కల్చరల్, జనవరి 18,ప్రభాతవార్త : డాక్టర్ అంబేడ్కర్ ఓ ప్రవక్త,దార్శనికుడని ఆయన ఒక జీవనవ్యవస్థల నిర్మాతని అణగారిన ప్రజలగుండె దివ్వెలు వెలిగించిన భానుడని ఆ మహానుభావుడి జ్ఞాపకార్థం విజయవాడ నడిబొడ్డున 125అడుగుల భారీ విగ్రహాన్ని,ఓ స్మృతివనాన్ని రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని అగాహన సంస్థ సభ్యుల సమావేశం హర్షం వెలిబుచ్చింది.కార్యక్రమంలో విశ్రాంత ఆర్టీసి అధికారి వి.ఎస్.ఎన్.మల్లేశ్వరరావు మాట్లాడుతూ జనవరి 19న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా జాతికి అంకితం చేయబడుతున్న అంబేడ్కర్ విగ్రహం,విగ్రహం చుట్టూ 18ఎకరాల్లో నిర్మితమైన సుందరమైన స్మృతివనం ప్రపంచ పర్యాటక స్థలాల్లో ఒకటిగా మారగలదన్నారు.న్యాయవాది అవధానుల హరి మాట్లాడుతూ అంబేడ్కర్ విగ్రహమే ఒకవిశ్వవిద్యాలయంలా ఉంటుందని ఆయన వేలు ఒక ప్రశ్నా పనిషత్తు, ఆయన విగ్రహం విద్యావికాసానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు చంద్రయ్య, నారపరెడ్డి తదితరులు ప్రసంగించారు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

టౌన్ బ్రాంచ్ -20761, చీరాల, బాపట్ల జిల్లా - 523155

చర / స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన

ఇఎమ్‌డి (ధరావత్తు) ఆన్‌లైన్ దస్తావేజుల సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం: 17-02-2024, సా.04.00 వరకు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002లోని చట్టం 54) క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారు దిగువ షెడ్యూల్‌లో తెలిపిన చర/స్థిర ఆస్తులు, **"ఎక్కడ ఉన్నది అలాగే" & "ఏది ఉంటే అది"** అనే ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించినారు. ఆసక్తి గల కొనుగోలు దారులు వెబ్ పోర్టల్ **https://www.bankeauctions.com** లో తెలిపిన సదరు ఆస్తులు ఇ-వేలం నియమ, నిబంధనలను అనుసరించవలెను.

ఆసక్తి గల కొనుగోలుదారులు సంబంధిత అధీకృత అధికారి గారి ముందస్తు అనుమతితో ఆస్తిని బ్యాంకు పని దినములలో పరీక్షించుకోవచ్చు.

**ఋణగ్రహీత: శ్రీ పెనుగొండ వీర వెంకట బాల గణపతి (లేటు),** తండ్రి : కామేశ్వరరావు, ఇ.నెం.17-25-11/2, పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, బోస్ నగర్, చీరాల, బాపట్ల జిల్లా - 523155. **చట్టబద్ద వారసులు: 1) శ్రీమతి పెనుగొండ ప్రసూన,** భర్త : వీర వెంకట బాల గణపతి (లేటు), డోర్.నెం.17-25-11, పాత పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, బోస్ నగర్, చీరాల, బాపట్ల జిల్లా - 523155. **2) కుమారి పెనుగొండ సాయి కీర్తన,** తండ్రి : వీర వెంకట బాల గణపతి (లేటు), డోర్. నెం. 17-25-11, పాత పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, బోస్ నగర్, చీరాల, బాపట్ల జిల్లా - 523155. **3) శ్రీమతి పెనుగొండ ప్రత్యూష,** తండ్రి : వీర వెంకట బాల గణపతి (లేటు), డోర్.నెం.17-25-11, పాత పోస్ట్ ఆఫీస్ ఎదురుగా, బోస్ నగర్, చీరాల, బాపట్ల జిల్లా - 523155.

**ఖాతా నెం.లు: NPA: SBI SPL HL A/c No: 62096689983**

**ఆస్తి యజమాని పేరు: శ్రీ పెనుగొండ వీర వెంకట బాల గణపతి(లేటు), తండ్రి : కామేశ్వరరావు**

**బకాయి మొత్తం: తేది.07-02-2023 నాటికి రూ.2,62,182/-** (అక్షరాల రెండు లక్షల అరవై రెండు వేల నూట ఎనభై రెండు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు వ్యయాలు, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

**స్థిరాస్తి వివరములు: శ్రీ పెనుగొండ వీర వెంకట బాల గణపతి(లేటు), తండ్రి : కామేశ్వరరావు గారికి చెందిన ఆస్తులు: ఐటమ్ నెం.1:** ప్రకాశం జిల్లా మరియు చీరాల సబ్ రిజిస్ట్రర్ు ఆఫీసు, చీరాల మున్సిపాలిటీ, రామ మంధిరం ఏరియా, వార్డు నెం.10, ప్రస్తుత వార్డు నెం.17, బ్లాక్ నెం.1, టి.ఎస్.నెం.31, ఎస్.నెం.252/9లోని ప్రభుత్వ బజారుకు దక్షిణం వైపు గల 198.1/2 చ॥గ॥లు లేదా 165.94 చ॥మీ॥ల స్థలం మొత్తంలో 30 చ॥గ॥లు లేదా 25.08 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు విస్తీర్ణం గల డోర్ నెం.17-5-57తో ఉన్న ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. (రిజిస్ట్రేషన్ సేల్ డీడ్ నెం.1399/2009 మరియు రిజిస్ట్రేషన్ తేది.09.04.2009) ప్రకారం. **హద్దులు: తూర్పు:** ఈ ఆస్తి యొక్క సొంత ప్రహరీ గోడ ప్రక్కన గల 3 అ॥ల వెడల్పు ఉమ్మడి గల్లీ - 69.03 అ॥లు, **దక్షిణం:** మున్సిపల్ బజారు - 25.06 అ॥లు, **పడమర:** ఈ ఆస్తి యొక్క సొంత ప్రహరీ గోడ ప్రక్కన గల శ్రీ కాపూరి మునలారెడ్డి గారి స్థలం - 71.09 అ॥లు, **ఉత్తరం:** ఈ ఆస్తి యొక్క సొంత ప్రహరీ గోడ ప్రక్కన గల శ్రీమతి అసది కొండమ్మ గారి స్థలం - 25.00 అ॥లు.

**పైన తెలిపిన హద్దులు ప్రభుత్వ బజారు దక్షిణం వైపు గల 198.1/2 చ॥గ॥లు లేదా 165.94 చ॥మీ॥ల స్థలం మొత్తంలో 30 చ॥గ॥లు లేదా 25.08 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు విస్తీర్ణం గల ఖాళీ స్థలం ఆస్తి అన్నీ ఈజిమెంట్ హక్కులతో కలదు.**

**ఐటమ్ నెం.2:** "ఐశ్వర్య ఎన్‌క్లేవ్"లోని 2వ అంతస్తునందు గల ఫ్లాట్ నెం.3నకు **హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** గ్రౌండ్ మీద గల ఓపెన్ టు స్కై, **పడమర:** గ్రౌండ్ మీద గల ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** మెట్లు & గ్రౌండ్ మీద గల స్కై.

**రిజర్వు ధర: రూ.13,70,000/- ధరావత్తు: రూ.1,37,000/-**

**బిడ్డు పెంపుదల మొత్తం రూ: 10,000/-**

**ఇ-వేలం తేదీ & సమయం: 19-02-2024 ఉ॥ 11.30 గం॥ల నుండి మ॥ 12.30 గ॥ల వరకు**

ఇ.ఎం.డి (ధరావత్తు)ను SBI, టౌన్ బ్రాంచ్, చీరాల, బాపట్ల జిల్లా పేరున డిడి/బ్యాంకర్స్ చెక్ ద్వారా జమచేయవలెను.

అత్యధిక బిడ్డరునకు ఆస్తి అమ్మకం గురించి అధీకృత అధికారి వారు నిర్ధారణచేయుదురు. విజేత అయిన బిడ్డరు యొక్క ధరావత్తు (ఇఎమ్‌డి) సొమ్మును అమ్మకం విలువలో భాగంగా ఉంచెదరు. విజేత కాని బిడ్డరు ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించెదరు. సదరు ధరావత్తు పై ఏ విధమైన వడ్డీ చెల్లించబడదు. అధీకృత అధికారిచే బిడ్డుధర అంగీకరించబడిన 24 గంటల లోపుగా ముందుగా చెల్లించిన బయానా సర్దుబాటుతో విజయము పొందిన బిడ్డరు అమ్మకపు ధరలో 25% ను వెంటనే జమ చేయవలెను. మరియు మిగిలిన 75% అమ్మకము ధరను అమ్మకపు తేదీ నుండి 15వ దినమున లేక ముందుగా లేదా అధీకృత అధికారి నిర్ణయం మేరకు వ్రాతపూర్వకముగా విస్తరించబడిన అట్టి కాలములోపుగా చెల్లించవలెను. విజయము పొందిన బిడ్డరు చెల్లింపులో విఫలమైనచో ఆఫరుద్వారా ఇంతకు ముందుగా ధరావత్తు చేసిన మొత్తము స్వాధీనము చేసుకొనబడును మరియు ఆస్తి తిరిగి వేలము వేయబడును ఆస్తి/మొత్తమునకు సంబంధించి విఫలుడైన ఋణగ్రహీతకు ఎట్టి క్లెయిము/హక్కు ఉండబోదు.

హెచ్చు ఆఫర్‌ను అంగీకరించుటకు బ్యాంక్ వారు కట్టుబడి ఉండరు మరియు ఎలాంటి కారణములు చూపకుండా ఏ ఒక్క లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా రద్దుచేయుటకు బ్యాంక్ వారికి హక్కు కలిగి ఉన్నది.

తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి వెబ్ పోర్టల్ **https://www.bankeauctions.com** మరియు శ్రీ ధరణికృష్ణ, మొబైల్ నెం: **+ 91-9948182222**, హెల్ప్ లైన్ నెం.**+ 91-120-4888888**, హెల్ప్ లైన్ ఇ-మెయిల్ ఐడి: **support@bankeauctions.com** మరియు ఈ ఆస్తికి చెందిన విచారణకు బ్రాంచ్ మేనేజర్: మొబైల్ నెం. **9491735013** (లేదా) మెస్సర్స్ నబీ అబ్దుల్లా ఫైనాన్షియల్ సర్వీస్ : మొబైల్ నెం : **9492284184, 9542447312** వారిని సోమవారం నుండి శనివారం వరకు పనిదినములలో సంప్రదించవచ్చును.

తేది : 18-01-2024 సం/-అధీకృత అధికారి

ప్రదేశం : టౌన్ బ్రాంచ్, చీరాల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# తెదేపా నేత ఆలీబుడే మృతికి సంతాపం



చిలకలూరిపేట, జనవరి18, ప్రభాతవార్త: మండలంలోని మురికిపూడి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు షేక్ ఆలీబుడే గురువారం గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, జవ్వాజి మదన్‌మోహన్, నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ ఆ గ్రామానికి వెళ్లి ఆలీబుడే భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వీరితోపాటు గ్రామ పార్టీ అధ్యక్షులు చెన్నుపాటి నాగరాజు, గ్రామపార్టీ నాయకులు ఆలీబుడెకి నివాళులు అర్పించారు.

# 'మల్లెల' సమక్షంలో వైకాపాలో చేరిక



చిలకలూరిపేట, జనవరి18, ప్రభాతవార్త: పట్టణంలోని 33వ వార్డుకు చెందిన టిడిపి ఎస్‌సిసెల్ నాయకుడు చెరుకూరి జయకుమార్ గురువారం వైసిపిలో చేరారు. కాగా వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు జయకుమార్‌కు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొచ్చెర్ల కిషోర్, బండారు జయకుమార్, పి వెంగళరాయుడు, జంగా ప్రసన్న, బి మస్తాన్‌రావు, బండారు దాసు, దేవసహాయం, కరుణాకరరావు, సంజీవరావు, తిరుపాల్, వెంకటేశ్వర్లు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిబాధిత కుటుంబానికి చేయూత

చిలకలూరిపేట, జనవరి18, ప్రభాతవార్త: మండలంలోని పసుమర్రు గ్రామంలో ఈనెల 3వతేదిన జరిగిన అగ్నిప్రమాదంలో సంద్ర రత్నరాజు, అతనిభార్య, ఇద్దరుపిల్లలు తీవ్రంగా గాయపడి స్దానిక



ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూన్నారు. కాగా ప్రమాదం జరిగిన రోజున ఆసుపత్రిలో వారిని వైసిపి ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు పరామర్శించి వైద్యానికి అయ్యే ఖర్చులన్ని తానే భరిస్తానని హామీఇచ్చారు. ఆ హామీ మేరకు గురువారం ఆసుపత్రికి అయిన ఖర్చులు మొత్తం రూ1,60,000 వారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు మైలా రాజేష్, వెంగళరాయుడు, బేరింగ్ మౌలాలి, షేక్ మస్తాన్‌వలి, పోలిశెట్టి మస్తాన్‌రావు, షేక్ బుజ్జి, దాసరి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సరెండర్ లీవు నగదును వెంటనే చెల్లించాలి : ఎస్టీయు

చిలకలూరిపేట, జనవరి18, ప్రభాతవార్త: ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు పెండింగ్ సరెండర్ లీవు నగదును వెంటనే చెల్లించాలని ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె కోటేశ్వరరావు, ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గురువారం స్దానిక సంఘ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖలో జిఓ నెంబర్ 117 రద్దుచేయాలని, లేనిచో విద్యావ్యవస్ద



అస్దవ్యస్దంగా మారి పాఠశాలలు నిర్వీర్యం అవుతాయని అన్నారు. విద్యార్దులు ప్రైవేటు పాఠశాలలకు తరలివెళుతున్నారని అన్నారు. ఉపాధ్యాయులకు సంబందించి 2సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి, డిఏ, పిజిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్, తుది చెల్లింపులు, సరెండర్‌లీవ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేశారు. మున్సిపల్ పాఠశాలలలో ఉపాధ్యాయులకు 4 సంవత్సరాలుగా పదోన్నతులు ఇవ్వలేదని వెంటనే బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తిచేసి విద్యార్దులకు మేలు జరిగేలా కృషిచేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, సంఘ నాయకులు బచావలి మల్లేశ్వరరావు, మేకల కోటేశ్వరరావు, షేక్ జమీర్, షేక్ మస్తాన్‌వలి, ఎన్ కాలేషా, హనుమంతనాయక్, కోటేశ్వరరావు, అంకమ్మరావు, సాగర్‌బాబు, వెంకటస్వామి, ఏడుకొండలు, జయప్రకాస్, సోమ్లానాయక్, శ్రీనివాసరావు, రామాంజనేయులు, ఫరీసా తదితరులు పాల్గొన్నారు.

# నకరికల్లులో ఎన్టీఆర్ వర్ధంతి

నకరికల్లు, జనవరి 18 ప్రభాతవార్త : మండల కేంద్రమైన నకరికల్లులో గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్



యుగపురుషుడని తెలిపారు. తెలుగువారి ఆత్మ గౌరవానికి ఆయన నిలువెత్తు నిదర్శనమన్నారు. తెలుగు చలనచిత్ర రంగంతో పాటు రాజకీయాలలోనూ ఆయన రారాజుగా వెలుగొందారని తెలిపారు. పేద ప్రజల కోసం ఆయన అందించిన సేవలు, సంక్షేమ పథకాలు నేటి ప్రభుత్వాలకు మార్గదర్శకంగా ఉన్నాయన్నారు. నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని తెలుగుదేశంపార్టీ ఎన్టీఆర్ ఆశయసాధన కోసం కృషి చేస్తుందని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సేవా కార్యక్రమాలను, ర్యాలీ నిర్వహించారు.

# ప్రజలకు పరిశుభ్రమైన నీరు అందించాలని వినతి

నరసరావుపేట టౌన్, జనవరి 18 ప్రభాతవార్త : పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన మంచినీరు అందించాలని వినియోగదారుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కుంచాల స్వామి విజ్ఞప్తి చేశారు. గురువారం ఈ మేరకు ఆర్డీవో కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం



మాట్లాడుతూ పల్నాడు రోడ్డులోని జిల్లా గ్రంథాలయం వద్ద మంచినీటి పైపు పగిలిపోయిందన్నారు. ఆ పైపులోకి అండర్ గ్రౌండ్ డ్రైయినేజీలోని మురుగునీరు మంచినీటిలో కలుస్తున్నాయన్నారు. అదే విధంగా గత కొద్ది రోజులుగా నీరు రోడ్లపై ప్రవహిస్తుందన్నారు. గత నాలుగు నెలలుగా ఈ ప్రాంతవాసులు మంచినీరు మురుగువాసన వస్తుందని మున్సిపల్ అధికారుల దృష్టికి ఫలితం లేదన్నారు. కలుషిత నీటితో డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా త్రాగునీటి పైపు లీకేజీలకు మరమ్మత్తులు చేయించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# 20న ఈశ్వర్ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

నరసరావుపేట టౌన్, జనవరి 18 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి గురువారం తెలియజేశారు. షేక్.దాదాసాహెబ్ 10వ వర్ధంతి సందర్భంగా ఈశ్వర్ కళాశాల, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరుగుతుందని కళాశాల కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్‌లు వివరించారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి తమ ట్రస్ట్ ద్వారా ఉచిత కంటి పరీక్షలతో పాటు శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20వతేదీన ఉదయం శిబిరం ప్రారంభం అవుతుందన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి ఉచిత బస్ సర్వీసులను ట్రస్ట్ ఏర్పాటు చేసి భోజన సదుపాయాన్ని కల్పిస్తుందని కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్‌లు తెలియజేశారు.

# ఆర్టీసీ గ్రీవెన్స్ డే

రొంపిచర్ల, జనవరి 18 ప్రభాతవార్త : ఆర్టీసీ గ్రీవెన్స్ డే ను ప్రయాణికులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసరావు కోరారు. ఈ నెల 19వతేదీ శుక్రవారం ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ఉత్తర్వుల మేరకు ఈ కార్యక్రమాన్ని ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. ఆన్‌లైన్‌లోనూ ఉద్యోగులు తమ దరఖాస్తులను జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయానికి తెలియజేయవచ్చని ఎన్.వి.శ్రీనివాసరావు తెలియజేశారు.

# 'రాష్ట్రంలో వైకాపా పాలన తథ్యం'

యడ్లపాడు, జనవరి 18, ప్రభాతవార్త : రాష్ట్రంలో మరోసారి రానున్నది జగనన్న ప్రభుత్వమేనని వైఎస్సార్ కా ంగ్రెస్‌పార్టీ నియోజక వర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉన్నవ గ్రామంలో బుధవారం రాత్రి అయన పర్యటించారు. ఈసందర్భంగా సొసైటి భవనంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార ్యకర్తలతో సమావేశమయ్యారు. అయన మాట్లాడుతూ కుల, మతాలు, పార్టీలకు అతీతంగా ఇంటింటికీ అన్ని సామాజికవర్గాలకు మంచి జరిగిందన్నారు. ఎస్సీకాలనీ చర్చిపై నుంచి 11కేవి విద్యుత్ తీగలు వెళుతున్నాయని వాటిని పరిశీలించాలని తెలిపారు. సమస ్యలను పరిష్కరిస్తానని తెలిపారు. గ్రామానికి విచ్చేసిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు అయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల, నియోజక వర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ఎన్టీఆర్ యుగపురుషుడు : టిడిపి నేతలు

## - వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

నరసరావుపేట, జనవరి 18 ప్రభాతవార్త : ఎన్టీఆర్ యుగపురుషుడు అని, ఆయన భౌతికంగా లేకున్నా ప్రజల మనస్సుల్లో ఎప్పటికి జీవించే ఉంటారని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, రాష్ట్ర పార్టీ డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్



కడియాల వెంకటేశ్వరరావులు అన్నారు. గురువారం పట్టణంలోని నియోజకవర్గ, జిల్లా పార్టీ కార్యాలయాలతో పాటు పల్నాడు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద, పాత పల్నాడు బస్టాండ్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద, వినుకొండ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద, రిజిస్ట్రార్ ఆఫీస్ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద, రామిరెడ్డిపేటలోని పాతసమితి కార్యాలయం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు జి.వి.ఆంజనేయులు, డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు మాట్లాడారు. ఎన్టీఆర్ రాష్ట్రానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశ విదేశాలలో ఆయనకు ప్రజల్లో ఎంతో అనుబంధాలు ఉన్నాయన్నారు. ఆయనపై అభిమానంతో కోట్లాది మంది ఇప్పటికీ ఆయనను ఆరాధిస్తారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. తొలుత గుంటూరు రోడ్డు నుండి ప్రారంభమైన ర్యాలీ మల్లమ్మసెంటర్, శివునిబొమ్మ సెంటర్, గడియారస్తంభం సెంటర్, పల్నాడు రోడ్డు, పాతసమితి కార్యాలయాల మీదుగా వినుకొండ రోడ్డు, 60 అడుగులరోడ్డులలో ర్యాలీ ఘనంగా సాగింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనసేన నాయకులు, వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ మోహన్‌కు ఘన నివాళి

నరసరావుపేట, జనవరి 18 ప్రభాతవార్త : మాజీ కౌన్సిలర్ మాడిశెట్టి మోహన్‌కు పట్టణ ప్రముఖులు నివాళులర్పించారు. గురువారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో



అంతిమయాత్రను నిర్వహించారు. మోహన్ ఇంటి నుండి ప్రారంభమైన యాత్ర పట్టణంలోని ప్రధానవీధుల్లో కొనసాగింది. జోహార్ మాడిశెట్టి మోహన్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఆయన మృతదేహంపై వైకాపా జెండాను, పూలమాలలను ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వేశారు. మోహన్ మృతి పార్టీకి తీరనిలోటని అన్నారు. పార్టీ నాయకునిగా, కౌన్సిలర్‌గా మోహన్ అందించిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబానికి భవిష్యత్తులోనూ తాము అండగా ఉంటామన్నారు. మోహన్ అంతిమయాత్రలో నియోజకవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు నివాళి

నరసరావుపేట, జనవరి 18 ప్రభాతవార్త : జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఎన్టీఆర్ 28వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ నాయకులు షేక్.అద్రూఫ్,



అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, ఆర్కే యాదవ్, బెల్లంకొండ అనీల్, మిరియాల సుబ్బమ్మ, నిమ్మల, శ్రావణి తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జనసేన నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన అనేక పథకాల గురించి వివరించారు. పేద ప్రజల కోసం ఆయన చేసిన వివిధ కార్యక్రమాలను నాయకులు వివరించారు. ఆయన ఆశయసాధన కోసం జనసేన కృషి చేస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# శ్రీ దత్త వైద్య సేవలు అభినందనీయం



వినుకొండ, జనవరి18, ప్రభాతవార్త: వినుకొండ ప్రాంతంలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చి సేవలందిస్తున్న శ్రీ దత్త హాస్పిటల్స్ వైద్య సేవలు అభినందనీయమని జిల్లా అదనపు ఎస్పీ ఆర్. మణికంఠ అన్నారు. పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దత్త హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యాన్ని, వైద్య బృందాన్ని అభినందించారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని సీనియర్ గుండె వైద్య నిపుణులు, మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ తెలిపారు. కార్యక్రమంలో నర్సరావుపేట మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్‌కుమార్, డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లా..





వినుకొండ, జనవరి18, ప్రభాతవార్త: స్థానిక ఏనుగుపాలెం రోడ్డు నందు నూతనంగా నిర్మించిన శ్రీ దత్త మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు. జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాచర్ల తెదేపా ఇంచార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పలువురు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వికసిక్ భారత్ సంకల్పయాత్ర....



నూజెండ్ల, జనవరి18, ప్రభాతవార్త: మండలంలోని ములకలూరు, త్రిపురాపురం గ్రామాల్లో వికసిక్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు ప్రభాకర్, శాండిల్, పశు వైద్యాధికారి శివాజీ, డాక్టర్ దీపిక, మంజూష, ఆయుష్ వైద్యాధికారి అనిత, వ్యవసాయాధికారి సుగుణాబేగం, బీజేపీ నాయకులు ఎండ్లూరి వీరయ్య, ఎస్సీ మోర్చా మంద రామారావు, మండల అధ్యక్షులు పగడాల లక్ష్మీనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతిని ప్రపంచదేశాలకు తెలిసేలా చాటిన ఎన్టీఆర్



యడ్లపాడు, జనవరి 18, ప్రభాతవార్త : తెలుగు జాతిని ప్రపంచదేశాలకు తెలిసేలా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి అన్న నందమూరి తారక రామారావని, అయన పేద ప్రజల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలను ప్రవేశపెట్టారని మాజీ మంత్రి వర్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సెంటరులో ఉన్న ఎన్‌టీఆర్ విగ్రహానికి అయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నందమూరి తారక రామారావు 28వర్ధంతి పురస్కరించుకొని పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు మల్లెల శంకర్, కామినేని కోటయ్య, చంద్రమౌళిని పార్టీలోకి అహ్వానించి పార్టీ కండువాలను కప్పారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# బోయపాలెంలో మల్లెల పర్యటన



యడ్లపాడు, జనవరి 18, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో వైఎస్‌ఆర్‌సీపి నియోజక సమన్వయ కర్త మల్లెల రాజేష్ నాయుడు గ్రామంలో పర్యటించారు. వంకాయలపాడు గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు అధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని సీతారామాలయ దేవస్దానంకు తోడ్కొని వెళ్ళారు. అయనను ఘనంగా సత్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ విజయవాడలో జరుగనున్న భారతరత్న డాక్టర్ బి అర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి భారీగా తరలిరావాలని పార్టీ నాయకులను, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోయపాలెం గ్రామ నాయకుడు షేక్ హుస్సేన్, ఎంపీటీసీ సాంబశివరావు, షేక్ రసూల్ వార్డు మెంబర్ జానీబాషా పాల్గొన్నారు.

# టిడిపిని అధికారంలోకి తేవడమే ఎన్టీఆర్‌కు అసలైన నివాళి : ప్రత్తిపాటి

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రత్తిపాటి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలు

చిలకలూరిపేట, జనవరి18, ప్రభాతవార్త: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే స్వర్గీయ ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. టిడిపి వ్యవస్దాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 28వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా టిడిపి కార్యాలయం, పట్టణంలో పలుచోట్ల గురువారం నిర్వహించిన కార్యక్రమాలలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ దేశంలో సంక్షేమపాలనక ఆద్యుడు ఎన్టీఆర్ అనిఅలాంటి స్వర్ణయుగాన్ని తిరిగి తెచ్చుకునే అవకాశం ఇప్పుడు ప్రజలచేతులలో ఉందని ప్రత్తిపాటి తెలిపారు. నాడు ఎన్టీఆర్ రామరాజ్యం స్దాపనకు పునాదులు వేస్తే ప్రస్తుతం రాష్ట్రంలో జగన్ రావణరాజ్యం నడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేస్తేనే రాష్ట్రానికి ఈ పీడ విరగడ అవుతుందని అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సౌజన్యంతో ఐటిడిపి, తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ శిబిరంలో రక్తదానం చేసిన పార్టీనాయకులు, కార్యకర్తలకు ధృవపత్రాలు అందచేశారు. తొలుత పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహనికి ప్రత్తిపాటి, పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్ఆర్‌టి సెంటర్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహనికి ప్రత్తిపాటి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అక్కడ టిడిపి నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు ఆధ్వర్యంలో ఎర్పాటుచేసిన అన్నదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కళామందిర్ సెంటర్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అక్కడ 18వ వార్డు అధ్యక్షుడు ఆరెకట్ల కోటేశ్వరరావు, వార్డు నాయకులు ఏర్పాటుచేసిన అన్నదాన శిబిరాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. అదేవిధంగా 7,9 వార్డులలో గల ఎన్టీఆర్ విగ్రహలకు కూడా ప్రత్తిపాటి పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగువాడి ఆత్మగౌరవాన్ని దశదిశలా చాటిచెప్తే, జగన్ రాష్ట్రాన్ని, రాష్ట్ర











ప్రయోజనాలను కేవలం తన స్వార్ధ రాజకీయాలకు బలిపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గుడివాడ గుట్కా నాని, వల్లభనేని వంశీ వారితో టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని అనరాని మాటలు అనిపించడం దేనికి సంకేతం అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఎన్టీఆర్ వర్ధంతిని మండలంలోని పలు గ్రామలలో పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ప్రత్తిపాటితో పాటు జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, పార్టీకి చెందిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, మహిళా నాయకులు, టిడిపి కౌన్సిలర్లు పాల్గొని నివాళులు అర్పించారు.

గణపవరం గ్రామంలో : గణపవరం గ్రామంలో మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహనికి పార్టీనాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బొడ్డురాయి సెంటర్‌లో ఉన్న ఎన్టిఆర్ విగ్రహనికి నివాళులు అర్పించిన అనంతరం అక్కడ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. జనసేన నాయకులు తులం శ్రీను, ఆముదాల లీలా కిషోర్, షేక్ సుభాని, మాజీ సర్పంచ్ పి జాన్‌బాబు, ఎస్ శ్రీనివాసరావు, మాలెంపాటి లక్ష్మినారాయణ, పెంటేల శేషయ్య, తూబాటి రాము, షేక్ హుస్సేన్, గాత్రం గగారిన్, కొండయ్య,




రమణ, బుల్లెమ్మాయి, ప్రభుదాసు, కోటి, గ్రామ పార్టీ నాయకులు పాల్గొని ఎన్టిఆర్‌కు నివాళులు అర్పించారు.

మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ ఆధ్వర్యంలో : పట్టణంలోని కెజె ఆసుపత్రి ఆవరణలో ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు మిఠాయిలు, పండ్లు పంచిపెట్టారు. మారెళ్ల ఇందిర, కందిమళ్ల నారాయణమూర్తి, కొత్తమాసు పూర్ణచంద్రరావు, నాగూర్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

**జనక్రాంతి పార్టీ ఆధ్వర్యంలో :** పట్టణంలో జనక్రాంతి పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఎన్టీ రామారావు రాష్ట్రానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ ఆలి, సయ్యద్ మస్తాన్‌వలి, షేక్ సుభాని తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## బీసీల ప్రగతి తెదేపాతోనే సాధ్యం: వేగేశన

బాపట్లరూరల్,జనవరి18,ప్రభాతవార్త : బీసీల ప్రగతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్‌వేగేశన నరేంద్రవర్మ అన్నారు.స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం బాపట్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహించారు.తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి,జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ తెలుగుదేశం బిసిల నైపుణ్యం వెలికితీయడమే లక్ష్యంగా తీసుకువచ్చిన 30కుపైగా పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. 70వేలకు పైగా బీసి బ్యాక్ లాగ్ పోస్టు,భర్తీ చేయలేదన్నారు.13బిసి భవనాలు కమ్యూనిటి హాల్ నిర్మాణాలు నిలిపేశారని ఆయన తెలిపారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతాజయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 25ఏళ్ళుగా 34 శాతం వున్న బిసి రిజర్వేషన్‌ను 24 శాతానిక తగ్గించి 10 శాతం కోతతో రాజ్యాంగ బద్ద బిసి పదవులను రద్దు చేశారనా నరు. బిసివదువు పెళ్ళి కానుక అందకుండా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిసి నాయకులు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి గౌరవాన్ని నలుదిశలా విస్తరింపజేసిన మహోన్నతుడు ఎన్టీఆర్

బాపట్ల,జనవరి18 ,ప్రభాతవార్త: తెలుగుజాతి గౌరవాన్ని నలుదిశలా విస్తరింపజేసిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా గురువారం పాతబస్టాండ్ ప్రాంతంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ల అని నమ్మిన వ్యక్తి ఎన్టీ రామారావు అని అన్నారు. 1982లో రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో పార్టీని స్థాపించారన్నారు. పార్టీ స్థాపించిన కేవలం 8 నెలలోనే1983లో రాష్ట్ర ప్రజలు ఆయనను ముఖ్యమంత్రి పీఠం ఎక్కించారన్నారు. ఎన్టీఆర్ పాలనలో రాష్ట్రంలో పేగ బగుడు బలహీన వర్గాల జీవితాలలో ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో పెద్ద పీఠ వేసిన వ్యక్తి కేవలం నందమూరి తారకరామారావు మాత్రమేనన్నారు.దేశంలో కిలో బియ్యన్ని పేదవారికి రూపాయికే అందించన ఘనత మాజి ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు స్వీకారం చుట్టి అమలు పర్చి పేదల హృదయాలను చూరగొన్న గొప్పవ్యక్తి నందమూరి తారకరామారావు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## తారక రాముడు కారణజన్ముడు

బాపట్ల,జనవరి18,ప్రభాతవార్త : నందమూరి తారక రామారావు కారణజన్ముడని ఎన్టీఆర్ కళాపీఠం వ్యవస్థాపకులు సిఎస్ఎస్ఆర్ ప్రసాద్ తెలిపారు. స్థానిక ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి దగ్గుమళ్ళ ప్రసాదరావు సహాకారంతో ఎన్టీఆర్ 28వ వర్ధంతి ను పురస్కరించుకుని రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎన్టీఆర్ కళాపీఠం వ్యవస్థాపకులు ప్రసారావు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు సినీ నటుడుగా ,తెలుగువారికి అభిమాన ప్రజా నాయకుడుగా ఎన్టీఆర్ కారణజన్ము



డయ్యారన్నారు. సినిమా రంగంలో,రాజకీయరంగంలో రామారావుకు రామారావే సాటి అని ఆయనకొనియాడారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు రక్తదాన శిభిరంల ఓ 37 మంది రక్తదానం చేశారన్నారు. రెడ్‌క్రాస్ కార్యదర్శి నారాయణభట్టు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజలల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.ఆయన పేదల అభ్యున్నతికి చేసిన సేవలు అభినందనీయమన్నారు. అనంతరం చిరంజీవి తాసిన్ నృత్యప్రదర్శన అలరించింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి డాక్టర్ బీరం సుంద్రరావు,బిసి నేతమురళి,షేక్ కరిముల్లా,కంచర్ల సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సంక్షేమ పథకాలు అందించిన ఎన్టీఆర్

రేపల్లె, జనవరి 18, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారం చేపట్టిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి పంతాని మురళీధర్ అన్నారు. గురువారం స్వర్గీయ యన్టీఆర్ రామారావు 28వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని యన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటేల్ పటా వ్రరి వ్యవస్థను రద్దు



చేసి రైతులకు మేలు చేశారు. మహిళలకు ఆస్తులు హక్కు కల్పించి వ్యక్తిఅని, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన వ్యక్తి యన్టీ రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనగాని శివ ప్రసాద్ సుబ్రమణ్యం, జీవి నాగేశ్వరరావు, జిపి రామారావు, డి.జయప్రద, సాయికుమార్, యన్.అజయ్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతికి పరితపించిన ఎన్టీఆర్

పొన్నూరు, జనవరి 18,ప్రభాతవార్త: పేదల అభ్యున్నతికి నిరంతరం పరితపించిన నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు మాత్రమేనని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కనీ, విని ఎరుగని రీతిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత నరేంద్రకుమార్ స్వగ్రామం చింతలపూడిలోని స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, స్వర్గీయ మాజీ రెవెన్యూశాఖామంత్రి ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి విగ్రహాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి, నిడుబ్రోలులోని ఎన్టీఆర్



విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ సినీ రంగంలోనే కాక, రాజకీయ రంగం లోనూ తనకు ఎవరూ సాటి రారనే విధంగా పాలన చేసి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఎన్టీఆర్ రెండు రంగాల అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివన్నారు. పేదల పక్షపాతిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. ఎన్టీఆర్ తర్వాత పార్టీ పగ్గాలు చేపట్టిన నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ ఆశయ సాధనకు ఎనలేని కృషి చేశారన్నారు. పార్టీ నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజి సాహెబ్, బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, చలమశెట్టి సీతారామయ్య, పిన్నమనేని కోటేశ్వరరావు, లక్ష్మీనారాయణచౌదరి, గోగినేని రజనీకుమార్, జాగర్లమూడి సుధీర్‌బాబు, మొవ్వా వెంకటకృష్ణ, ఎద్దు సోంబాబు, మైలా వెంకటరామరాజు, అనంత లక్ష్మీనారాయణ, షేక్ ఇనయతుల్లా, సూరగాని గోవింద్, వెలినేని వెంకటసుబ్బయ్య, వనుకూరి కొండారెడ్డి, వెలగా పవన్‌కుమార్, వుయూ ్యరు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో సంక్షేమ పాలనకు ఆరాధ్యుడు ఎన్టీఆర్



తుళ్లూరు, జనవరి18, ప్రభాతవార్తః దేశంలో సంక్షేమ పాలనకు ఆరాధ్యుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం తుళ్లూరు మండల కేంద్రంలో టీడీపీ గ్రామపార్టీ అధ్యక్షుడు కాటా అప్పారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రం మరింత ముందుకు వెళుతుందని తెలిపారు.

# బాపట్ల జిల్లా వార్త

• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

బాపట్ల,జనవరి18,ప్రభాతవార్త : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జీవితాన్ని అదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌పి.రంజిత్‌బాష తెలిపారు. బాపట్ల వ్యవసాయ కళాశాల అడిటోరియంలో గురువారం సామాజికన్యాయ మహాశిల్పం ఏర్పాటు సందర్భంగా జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఆర్ అంబేద్కర్ జీవితం పుస్తకం వంటిదన్నారు.చిన్నతనం నుంచి అంటరాని తనంపై పోరాటం చేశారన్నారు.ఆయన సమస్యల పై ప్రశ్నించి పరిష్కారాన్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. ఆయన పది మందికి తన జీవితం ఉపయోగపడే విదంగా చేశారన్నారు. ఆయన జీవితం అందరికి ప్రేరణగా



నిలిచిందన్నారు.ప్రభుత్వం అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేయడంజరిగిందన్నారు.ఈ మహా కార్యక్రమానికిజిల్లా నుంచి 10 వేల మంది ప్రజలుహాజరు కావాలన్నారు. అదే విధంగా విజయవాడలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత,జాయింట్ కలెక్టర్ శ్రీధర్,దళిత సంఘాల నాయకులు చార్వాక,నాగభూషణం,అబ్రహంలింకన్,అశోక్,బాబూరావు మాల్యాద్రి, రాజారావు, రాము, కాంతారావు,పల్నాటి శ్రీరాములు,తదితరులు పాల్గోన్నారు.

## పేదల గృహనిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక చేయూత

బాపట్ల,జనవరి18,ప్రభాతవార్త : సొంత ఇళ్ళు లేక ఇబ్బ ందులుపడుతున్న నిరుపేదలందరికి సొంత ఇంటిస్థలంతో పాటు గృహ నిర్మాణాలకు ఆర్ధిక చేయూత నందిస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.స్ధానిక కలెక్టర్ కార్యాలయంలో గురువారం నవరత్నాలు,పేదలందరికి ఇళ్ళులబ్దిదారులకు నగదు చెక్కును అందించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ పేదలందిరికి



ఇళ్ళకార్యక్రమంతో నిరుపేదలకు సొంత ఇంటికళ నేరవేరుతుందన్నారు.పేదలందరూ తమ సొంత ఇంటిలో సంతోషంగా ఉన్నారన్నారు. నిరుపేదలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విదాలుగా అదుకుందన్నారు.వారిసంక్షేమం కోసం అనేక పథకాలను ప్రభుత ్వం అమలుచేస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చేనగుదుతోపాటు స్వయం సహాయక సంఘాలల్లో సభ్యులుగా ఉన్నమహిళలందరికి ప్రభుత్వం అదనపు రుణాలను పంపిణి చేసిందన్నారు.ఈ రుణాలకువడ్డి సొమ్ములను లబ్ధిదారులకు భారం కారాదని ప్రభుత్వమే తిరిగి చెల్లిస్తుందన్నారు.లంచాలు అక్రమాలకు తావులేకుండా లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా నగదు అందుతుందన్నారు.జిల్లాలో 10592 మంది లబ్దిదారులకు రూ.1,42 కోట్లను లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం జమచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత,గృహనిర్మాణ శాఖ పిడి ప్రసాద్,డిఆర్‌డిఏ పిడి సిహెచ్ కృష్ణ,అధికారులు,లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించే దాకా పోరాటం

కొల్లిపర,జనవరి 18 ప్రభాతవార్త: అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మె 38 వ రోజుకు చేరుకుంది.డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె విరమించమని అంగన్‌వాడీలు భీష్మించుకుని కూర్చున్నారు,ఈ సందర్భంగా సీఐటీయూ మండల అద్యక్షుడు కోటా చంద్రశేఖర్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు ఉద్యోగాలు చేయటం లేదా..చాలీచాలని జీతాలతో వారు అనేక ఇబ్బం దులు పడుతున్నా రన్నారు. అంగన్‌వాడీ భవనాలు కొన్ని అద్దె



భవనాలలో నిర్వహిస్తున్నారని..అంగన్‌వాడీలకు గత 7 నెలలుగా జీతాలు కూడా ఇవ్వటం లేదని..అప్పుచేసి మరీ గ్యాస్ బండలు..నిత్యావసర సరుకులు తెస్తున్నారన్నారు. కార్యక్రమంలో గెడ్డం నిర్మలాజ్యోతి,భూషణకుమారి,అంగన్‌వాడీ మండల స్థాయి నాయకులు డి.శివపార్వతీ, ఆదిలక్ష్మీ,గుంటూరు స్వర్ణలత,దీప్తి,శ్రీలక్ష్మీ,సువర్ణలత,మాధవి తదితరులు పాల్గొన్నారు.

## 10ఏళ్ళుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించటం గొప్పవిషయం

కొల్లిపర,జనవరి 18 ప్రభాతవార్త: శ్రీకళానిలయం ఆద్వర్యంలో సంక్రాంతి సంబరాలను గత 10 ఏళ్ళుగా నిర్వహించటం గొప్పవిషయమని ప్రముఖ కాంట్రాక్టర్ గుదిబండి చిన వెంకటరెడ్డి పేర్కొన్నారు.మండల కేంద్రం కొల్లిపర అవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాలలోని శ్రీకళాని లయం ఆద్వర్యంలో నిర్వహి స్తున్న సంక్రాంతి సాంస్కృతిక సంబరాలు ముగింపు సభ



జరిగింది.శ్రీకళానిలయం సభ్యుడు వంగా లక్ష్మారెడ్డి అద్యక్షతన జరిగిన సభలో చిన వెంకటరెడ్డి మాట్లాడుతూ రాను రాను సంస్కృతి సంప్రదాయాలను మరిచిపోయే పరిస్థితి ఏర్పడిందని వాటిని కాపాడుకోవాల్సి న బాధ్యత మనందరిపై ఉందన్నారు.అనంతరం శ్రీకళానిలయం కార్యదర్శి బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి దంపతులను కళాకారులు,గ్రామపెద్దలు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి,అద్యక్షులు జొన్నల అమ్మిరెడ్డి,శ్రీకళానిలయం కమిటీ సభ్యులు ఆరిమండ శివశంకరరెడ్డి,భీమవరపు మిల్లు శివకోటిరెడ్డి,కూరపాటి రవిశేఖర్‌రెడ్డి,భీమవరపు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

కొల్లిపర,జనవరి 18 ప్రభాతవార్త: బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్న నందమూరి తారక రామారావు అని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి కొనియాడారు.గురువారం మండల కేంద్రం కొల్లిపరలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి ఆద్వర్యంలో ఎన్టిఆర్ 28 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు .ఎన్టీఆర్ చిత్ర పటానికి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన



నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ పేదవాడికి పట్టెడన్నం పెట్టి వారి ఆకలి తీర్చిన మహనీయుడు ఎన్టిఆర్ అన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి,కంచర్ల అమృతరాజు,బొంతు చంద్రిక,ఆరిమండ రాధాకృష్ణారెడ్డి,ఆరే శేఖర్,బొల్లు యోగానందచటర్జీ,నక్కా సంసోను,దాసరి నర్స య్య,ఆరిమండ వెంకటరెడ్డి,పఠాన్ పిరోజ్ ఖాన్,షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## వసతులు కల్పించాలని టిట్కో గృహాల యజమానుల వినతి

పొన్నూరు, జనవరి 18,ప్రభాతవార్త: ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం చేయాలనే ఉద్దేశంతో టిట్కో గృహాలు, జగనన్న కాలనీలను ఏర్పాటు చేసింది. లబ్దిదారులకు కొంత మందికి టిట్కో ఇళ్ళు ఇచ్చింది. మరికొంత మందికి సెంటు భూమి ఇచ్చి ఇంటి నిర్మాణాలు చేసుకోవాల్సి ందిగా ఆదేశించింది. అంత వరకు బాగానే ఉంది కానీ కాలనీల్లో వసతులు లేకుండా జీవించడమెలా అని లబ్దిదారులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. సెంటు స్థలం ఇచ్చే సమయంలో లబ్దిదారులు ఈ పొలాల్లో ఏవిధంగా



ఉండాలి....త్రాగునీరు లేదు...విద్యుత్ సౌకర్యం లేదు....రోడ్లు సక్రమంగా లేవు...అనే ప్రశ్నలను అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సంధించారు. అప్పట్లో అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని సౌకర్యాలను కల్పిస్తామని ముందు మీరు ఇంటి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అధికారుల సూచనలతో లబ్దిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టారు. అయితే ఇళ్ళలో నివసించేవారికి తాగునీరు, విద్యుత్, రోడ్లు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఉపయోగం లేకుండా పోయింది. స్వయంగా జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి కూడా కాలనీకి వచ్చి అందరూ ఇంటి నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. అప్పట్లో కూడా తాగునీరు, విద్యుత్, రోడ్లు నిర్మాణాలగురించి లబ్దిదారులు అడిగారు. అందుకు స్పందించిన కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి సంబంధిత అధికారులకు కాలనీవాసుల సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. కలెక్టర్ చెప్పారు....అధికారులు తలలూపారు...సమస్య మాత్రం పరిష్కారం కాలేదని లబ్దిదారులు చెప్తున్నారు. అధికారులకు ఎన్నిమార్లు చెప్పినా పట్టించుకోకపోవడం వల్లే గత్యంతరం లేని పరిస్థితుల్లో ధర్నా చేయాల్సి వచ్చిందని పలువురు చెప్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కాకమ్మ కథలు చెప్పకుండా కాలనీలో వసతులు కల్పించాలని, సమస్యలను పరిష్కరించాలని, కాలనీ వాసులు కాలనీలో నివాసం ఉండే విధంగా చూడాలని లబ్దిదారులు కోరుతున్నారు.

## సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించాలి

అమృతలూరు, జనవరి 19, ప్రభాత వార్త: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషిచేయాలని ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి నరేంద్రకుమార్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశంలో గురువారం నిర్వహించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులతో ఎంపిపి మండల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఏఓ వి.లోకేశ్వరి మాట్లాడుతూ మండలంలో 4,900 హెక్టారుల్లో



6,494మంది రైతులు తుఫానుకు పంటనష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం వారికి త్వరలో నష్టపరిహారం అందించనున్నదని తెలిపారు. హౌసింగ్ ఎఇ గాంధీ మాట్లాడుతూ ప్రభుత్వం తక్కువ ధరకు నాణ్యమైన సిమెంటు, ఇనుము అందిస్తుందని, ఇళ్లు నిర్మించుకున్న వారికి సకాలంలో బిల్లులు కూడా చెల్లించామని, జగనన్న కాలనీల్లో ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఇల్లు నిర్మించుకునే విధంగా ప్రజాప్రతినిధులు వారికి ప్రేరణ కల్పించాలని కోరారు. డా.కె.ప్రదీప్‌చంద్ర , ఎపిఎం కిషోర్ , ఎంపిపి నరేంద్రకుమార్ మాట్లాడుతూ రైతులు నీరు అవసరం ఉందని అంటున్నారని ఇరిగేషన్ అధికారులు కాల్వలకు నీటిని విడుదల చేయాలని తెలిపారు. జడ్‌పిటిసి మూల్పూరు లావణ్య,తహశీల్దార్ పి.మెహర్‌కుమార్, వైస్ ఎంపిపి కె.శ్రీనివాసరావు, ఇఓపిఆర్‌డి జి.నరసింహారావు, మండల పరిషత్ ఎఓ కె.వాణి, డిటి.శివయ్య, గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జగజ్జీవన్‌రామ్, డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ

అమృతలూరు, జనవరి 19, ప్రభాత వార్త: డా.బాబు జగ్గజీవన్‌రామ్, డా.బిఆర్.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ కొనియాడారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మించిన డా.బాబు జగ్గజీవన్‌రామ్, డా.బిఆర్ .అంబేద్కర్ విగ్రహాలను ఎంపిపి నరేంద్రకుమార్, జడ్‌పిటిసి ఎం.లావణ్య, ఎఓ కె.వాణి, ఎంఇఓ2 కె.రమేష్‌బాబు గురువారం అవిష్కరించారు. ఈ సందర్భం



గా బాబు జగ్గజీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహాలకు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది బాబు జగ్గసీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిపి నరేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రముఖ నాయకుల విగ్రహాలను మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

## మృతుని కుటుంబానికి గ్రేస్ పౌండేషన్ ఆర్థిక సహాయం

కొల్లూరు, జనవరి 19, ప్రభాత వార్త: కొల్లూరు దళితవాడలో గురువారం మృతిచెందిన పులివర్తి అంకినీడు ప్రసాద్ మృతదేహన్ని గ్రేస్ పౌండేషన్ అధినేత, కాంగ్రెస్ నాయకులు కైతేపల్లి షాలేంరాజు సందర్శించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంకినీడు ప్రసాద్ మట్టి ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు షాలేంరాజు ఆర్థిక సహాయాన్ని అందించారు.



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జీ కూడేటి నగేష్, చుండూరు జాషువా, గ్రేస్ పౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు కామేశ్వరరావు, దాసు, పరిశుద్ధరావు, తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరులో ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

కొల్లూరు, జనవరి 19, ప్రభాత వార్త: తెలుగు ఖ్యాతిని దేశ, విదేశాల్లో సాటిన ఘనత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావుకే దక్కిందని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు కొనియాడారు. కొల్లూరు మండలంలో గురువారం ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్ వద్ద ఎన్‌టిఆర్ చిత్రపటానికి, పోలీస్ స్టేషన్ వద్ద ఎన్‌టిఆర్ విగ్రహానికి ఆనందబాబు, టిడిపి మండల అధ్యక్షులు మైనేని మురళి కృష్ణ, రాష్ట్రా తెలుగు యువత అధికార



ప్రతినిధి డా.కనగాల మధుసూధన్ ప్రసాద్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల నాయకులు గుమ్మడి శివ, బాపట్ల జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కొల్లూరి నాగ శ్రీధర్, యలవర్తి కోటేశ్వరరావు, గుత్తికొండ లక్ష్మి జ్ఞానానంద భగవాన్, యార్లగడ్డ శ్రీనివాసరావు, కాసరనేని మోహన్, వేమూలపల్లి మోహన్ కృష్ణ, జి.ప్రసాద్, మున్నంగి విజయ్, యడ్ల శ్రీనివాసరావు, బుర్రె జగన్, జ్ఞానేశ్వరి, వెనిగళ్ల బసవయ్య, కోగంటి వెంకటేశ్వరరావు, కుటుంబరావు, పెదపూడి నాగరాజు, మండల పరిధిలోని నాయకులు కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా నేత జన్మదిన వేడుక



కొల్లూరు, జనవరి 19, ప్రభాత వార్త: టిడిపి కొల్లూరు యూనిట్ ఇంచార్జీ మున్నంగి విజయ్ పుట్టిన రోజు పురష్కరించుకొని గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కేకును పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు కట్ చేశారు. కార్యక్రమంలో మున్నంగి విజయ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడుకు దూరంగా ఉండాలి



పెదకాకాని,జనవరి18ప్రభాతవార్త: విద్యార్ధులు చెడుకు దూరంగా మంచికి దగ్గరగా ఉంటూ సమాజానికి తమవంతు సాయం అందించాలని చేబ్రోలు మండల తహశీల్దార్ కె.గోపాలకృష్ణ విద్యార్థులకు సూచించారు శేకూరు గ్రామంలో వివిఐటి కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్ధులు నిర్వహించనున్న ప్రత్యేక క్యాంప్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ క్యాంపు ద్వారా18నుండి24 వరకూ వారంరోజులపాటు శేకూరు గ్రామంలో వివిఐటి విద్యార్ధులు పలు సేవా కార్యక్రమాలు అవగాహనా సదస్సు లు,మెడికల్‌క్యాంప్‌లను నిర్వహించనున్నారు.ఈకార్యక్రమంలో భాగంగా నిర్వహించిన హహిళాసాధికారత బేటి బచావో బేటి పడావో ర్యాలీలో ఎమ్మార్వో గోపాలకృష్ణ పాల్గొన్నారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ అడపిల ్లలను గౌరవించాలని వారిని చదువుల తల్లిగాతీర్చిదిదాలని వారిని సమాజంలో దేనికితీసిపోరుఅని రుజువు చెయవల్సి న బాధ్యత తల్లిదండ్రులపై ఉందాని పేర్కొన్నారు.బాలికల సంరక్షణకు ప్రభుత్వం అందించు సూచనలు పాటించవసిన భాధ్యత సమాజంపై ఉందని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.ప్రొగ్రామ్ ఆఫీసర్ డా.ఐ.ఎల్.జే భక్తసింగ్,బి.వి.సతీష్‌కుమార్,విద్యార్ధులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితో తెదేపా ప్రజాపోరాటం: జీవి

వినుకొండ,జనవరి18,ప్రభాతవార్త: ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధిని కాంక్షించి వారి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆ వర్గాలకు రాజ్యాధికారం చేరువ చేసి చిరస్మరణీయులుగా నిలిచిన మహనీయులు దివంగత మాజీ ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) అని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమాన్ని తెదేపా ఆధ్వర్యంలో పట్టణంలోని గంగినేని కళ్యాణ మండలం నందు ఫ ఎనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని ఈపూరు, శావల్యాపురం, బొల్లాపల్లి, నూజెండ్ల, వినుకొండ రూరల్, పట్టణం నుంచి ఎన్టీఆర్ అభిమానులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు వేలాదిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్, బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయగా జీ.వీ ప్రారంభించారు. వేల మంది రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.వేల మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జీ.వీ మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి చరిత్ర సృష్టించారన్నారు. ఎన్టీఆర్ పేరును ప్రజల హృదయాల్లోంచి తొలగించడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తిగా చంద్రబాబునాయుడు పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. నేడు జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వ నాశనం అవుతుందని దీన్ని ప్రతి ఒక్కరు అడ్డుకోవాలన్నారు. సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలనే నినాదంతో ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. వైకాపా అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని, యువత భవిష్యత్‌ను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా తెదేపా ముందుకు కొనసాగుతుందని ఎన్ని కుట్రలు చేసినా వైకాపా దురాగతాలను ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం వైకాపా పాలనలో పూర్తిగా ధ్వంసమైందన్నారు.



ఎన్టీఆర్ స్ఫూర్తితో తెదేపా పోరాటం చేస్తుందని, ప్రజలు చైతన్యవంతులు కావాలని వైకాపాకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాచర్ల తెదేపా ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్, నియోజకవర్గ పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, క్రమ శిక్షణ పరిశీలకులు గుట్టుపల్లి నాగేశ్వరరావు, జనసేన నాయకులు నాగశ్రీనురాయల్, నిశ్శంకరావు శ్రీనివాసరావు, డాక్టర్ పారా లక్ష్మయ్య, లగడపాటి వెంకట్రావు, పెమ్మసాని నాగేశ్వరరావు, మాదినేని ఆంజనేయులు, మురళీకృష్ణయాదవ్, సౌదాగర్‌జానీ, ఆయూబ్‌ఖాన్, ముత్తినేని ఏడుకొండలు, రొడ్డా వీరాంజనేయరెడ్డి, వంకాయలపాటి పేరయ్య ఐదు మండలాల నాయకులు, ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ వీరాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బీకే సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మాచర్ల, జనవరి 18 ప్రభాతవార్త: రైతు భరోసా కేంద్రం (ఆర్‌బీకే) సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అన్నారు.



పట్టణంలోని కోదండ రామాలయంలో గురువారం నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్‌బీకే సిబ్బంది సమయపాలన పాటిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై రైతుల్లో అవగాహన కల్పించడంతోపాటు పథకాలు సక్రమంగా అందేలా చూడాలన్నారు. రైతులు ఈక్రాప్, ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఆర్‌బీకేల్లో మద్దతు ధరతో కంది కొనుగోలు జరుగుతుందన్నారు. కంది రైతులు తమ పంటను ఆర్‌బీకేల్లో విక్రయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి మురళి, మాచర్ల ఏడీఏ జగదీశ్వరరెడ్డి, వెటర్నరీ అధికారి జగదీష్, హార్టికల్చర్ అధికారి సురేష్, మాచర్ల ఫెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

మాచర్ల, జనవరి 18 ప్రభాతవార్త: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని వైసీపీ నేత బూడిద శ్రీనివాసరావు అన్నారు.



పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. గ్రామాలాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సరోజినిదేవి, పంచాయతీ రాజ్ ఏఈ సురేంద్ర, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అరాచక వైసీపీని రాష్ట్రం నుంచి తరిమివేయాలి: బ్రహ్మారెడ్డి

మాచర్ల, జనవరి 18 ప్రభాతవార్త: అరాచకాలు, అకృత్యాలు, దుర్మార్గ పాలన చేస్తున్న వైసీపీని రాష్ట్రం నుంచి తరిమివేయాలని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి పిలుపునిచ్చారు. టీడీపీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి



సందర్భంగా గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అన్ని వర్గాలను ఆదరించే పార్టీ టీడీపీ అని, కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే పార్టీ వైసీపీ అని అన్నారు. రాజకీయ పబ్బం గడుపుకునే వైసీపీని కూకటి వేళ్లతో సహా పెకలించి వేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యే పీఆర్కే చేసిన అభివృద్ధి నియోజకవర్గంలో ఎక్కడా కనిపించడం లేదని, దీనిపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. తనకు ఒకసారి అవకాశం ఇస్తే మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానన్నారు. తన తల్లి దుర్గాంభ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జెర్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొచ్చారని, ఇక్కడి పాలకులు ఆ పథకాన్ని మూలనపడేసిన పరిస్థితి నెలకొందన్నారు. రైతులపై చిత్తశుద్ధి ఉంటే జెర్రివాగును ప్రారంభించాలి గానీ వెయ్యి కోట్లతో వరికపూడిశెల తీసుకొస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దుర్గి మండలం ధర్మవరంలో కాంట్రాక్టర్లు కమీషన్లు ఇచ్చుకోలేక పనులు వదిలేసిపోయారన్నారు. నాలుగుసార్లు రామకృష్ణారెడ్డి పాలన చూశారు.. ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపుతానని విజ్ఞప్తి చేశారు. మూడు నెలలు కలిసికట్టుగా ఉండి కష్టించి పనిచేద్దామని, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో ఈసారి టీడీపీ జెండాను ఎగురవేద్దామన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు, నియోజకవర్గంలోని ప్రజలకు స్వేచ్ఛ వాయువులను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బ్రహ్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, కొమెర దుర్గారావు, నేరేటి వీరాస్వామి యాదవ్ పాల్గొన్నారు.



## అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

మాచర్ల, జనవరి 18 ప్రభాతవార్త: పట్టణంలోని నెహ్రూనగర్ రెండో లైన్‌లో అనాథ మృతదేహానికి గురువారం స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. మృతదేహాన్ని శ్మశాన వాటికకు తరలించి అంత్యక్రియలు జరిపారు. ఆయన వెంట నాసరయ్య, గంగ్రకోట ప్రసాద్, పమ్మి ప్రభాకరరెడ్డి తదితరులు ఉన్నారు.

## మార్కెట్ ధరలకే కందుల కొనుగోలు

దుర్గి, జనవరి 18, ప్రభాతవార్త :రైతు భరోసా కేంద్రాల ద్వారా మార్కెట్ ధరలకే కందుల కొనుగోలు చేయనున్నట్లు మండల వ్యవసాయశాఖాధికారి అమీర్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం కందుల ధర రూ.9,385లు ఉందని ఏరోజుకు ఆ రోజు మార్కెట్ ధరను బట్టి ధరను నిర్ణయించటం జరుగుతుందన్నారు. కందుల నాణ్యత ప్రమాణాలు వ్యర్థాలు 2శాతం, ఇతర పప్పు గింజలు 3శాతం, దెబ్బతిన్న, నన్నగింజ లు 3శాతం, నూక 3శాతం, తేమ 12శాతం, ముడత గింజలు 3శాతంగా ఉండవచ్చునన్నారు. ఆర్‌బికెలో కందులు అమ్ముకునే రైతులు ఈ క్రాప్ తప్పనిసరిగా ఉండాలన్నారు. పై ప్రమాణాలు పాటించి రైతులు తమ పంటను ఆర్‌బికే కేంద్రాల్లోనే అమ్ముకోవాలని కోరారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

దుర్గి, జనవరి 18, ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి వేడుకలు గురువారం దుర్గి మండలంలో ఘనంగా నిర్వహించారు.



తెలుగుదేశంపార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి దుర్గిలో జరిగిన వర్ధంతి వేడుకల్లో పాల్గొని బస్టాండ్ సెంటర్ లోని యన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. యన్టీఆర్ రాష్ట్రానికి అందించిన సేవలను కొనియాడారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో యన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కుర్రి శివారెడ్డి, సూరె వెంకటేశ్వర్లు, ఆకుల చెన్నయ్య, మాగులూరి నారయ్య, మేకల దాసు, సింగు నాగేశ్వరరావు, పగడాల చెన్నకేశవులు, మునుగోటి రామలక్ష్మయ్య, వంకమళ్ళ కోటేశ్వరరావు, మేకల రామయ్య, రాయపాటి కృపాదానం, బొల్లెదుల శాంతి, కాసుల లక్ష్మీనారాయణ, దుగ్గెంపూడి జానకిరామయ్య, ఉన్నం మహేష్, గర్నె రమేష్, నల్లపాటి వెంకటేశ్వర్లు, దిగుమర్తి సుబ్బారావు, ఉన్నం నరసింహరావు, శీలం గాలయ్య, షేక్.గాలయ్యా, షేక్.అల్లాబక్ష్, దుర్గయ య్య, ఎలీషా, సుధాకర్, ఓర్సు కోటేశ్వరరావు, మాచర్ల మదార్, పేరువాల ఏసోబు పాల్గొన్నారు.

## వార్త నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

విజయపురిసౌత్, జనవరి 18 ప్రభాతవార్త: వార్త పత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాచర్ల ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు, ఎంపీడీఓ సరోజినీదేవి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు మాట్లాడుతూ వినూత్న వార్త కథనాలు అందించడంలో



వార్త పత్రికకు ప్రత్యేకస్థానం ఉందన్నారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతికి పాటుపడుతున్న ఇలాంటి పత్రికను ప్రతిఒక్కరూ ఆదరించాలన్నారు. సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేస్తున్న పత్రిక వార్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ఎంపీపీ పోతిరెడ్డి సుజాత కోటిరెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

సత్తెనపల్లి, జనవరి 18 ప్రభాతవార్త : టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి గురువారం ఘనంగా జరిగింది. స్థానిక ఆదరణ వృద్ధుల అనాథ శరణాలయంలో పేదలకు, వృద్ధులకు దుప్పట్లను కన్నా లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు.





కార్యక్రమంలో నాయకులు ప్రభుదాసు, రామకృష్ణ, జాన్‌బాబు, నాగరాజు, నరసింహారావు, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కాటూరి మెడికల్ కళాశాల హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ గొప్ప నాయకుడని తెలిపారు. అదే విధంగా ఆయనకు రాష్ట్రంలోనూ, దేశంలోనూ, ప్రపంచంలోనూ ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని తెలిపారు. పేద ప్రజల కోసం ఆయన చేసిన సేవలు రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన తీసుకున్నటువంటి వివిధ కార్యక్రమాలు ఎంతో ముందు చూపుతో ఉన్నాయని ఈ సందర్భంగా మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.

### కొత్త లక్ష్మయ్యకు సేవారత్న అవార్డు

సత్తెనపల్లి, జనవరి 18 ప్రభాతవార్త : సేవారత్న అవార్డును పట్టణానికి చెందిన కొత్త లక్ష్మయ్య అందుకున్నారు. పట్టణంలోని గాంధీచౌక్ వద్ద గురువారం ఈ కార్యక్రమం జరిగింది. అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, ఆయా సంస్థలకు కొత్త లక్ష్మయ్య విశేష



సేవలు అందించారన్నారు. నరసరావుపేటలో వాసవి సేవాసమితి ఆయన సేవలను గుర్తించి సేవారత్న అవార్డును అందించడం సంతోషమన్నారు. కె.అప్పారావు, మద్ది వెంకటేశ్వరరావు, రామకృష్ణ, రాధాకృష్ణమూర్తి, కొత్తూరి విశ్వేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, నరసింహారావు, సుబ్బారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### రైల్వేగేటు వద్ద మరమ్మతులు

పెదకూరపాడు, జనవరి 18 ప్రభాతవార్త : రైల్వేగేటు సమీపంలో రైల్వే సిబ్బంది గురువారం మరమ్మత్తు పనులు చేపట్టారు. సత్తెనపల్లి కాలచక్ర రహదారి మధ్యలో రైల్వేగేటుకు మరమ్మత్తులు జరిగాయి. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పనులు కొనసాగాయని రైల్వే అధికారులు తెలిపారు. రైల్వే ట్రాక్ ఓవర్‌లోడ్ కారణంగా రైల్వేట్రాక్ కొంతమేరకు కుంగిపోవడం జరిగిందన్నారు. దీని కారణంగా మరమ్మత్తులను ప్రారంభించామని రైల్వే సిబ్బంది తెలియజేశారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

కారంపూడి, జనవరి 18 ప్రభాతవార్త: తెలుగు జాతి ఆత్మ గౌరవ ప్రతీక నందమూర్తి తారక రామారావు అని మాచర్ల నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి



సందర్భంగా కారంపూడి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నటుడిగా, నాయకుడిగా ప్రజలను మెప్పించిన ఘనత ఎన్టీఆర్‌దే నన్నారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలలకే అధికారంలోకి వచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు పంగులూరు అంజయ్య, మండల తెదేపా అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్‌యాదవ్, మాజీ మండల అధ్యక్షులు బొల్నేడి శ్రీనివాసరావు, చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, నాగులునాయక్, నాగారపు రాముడు, తోట నరసింహారావు, మిరియాల వెంకటేశ్వర్లు, తుపాకుల రత్తయ్య, కాల్వ పేరయ్య, మహంకాళి శ్రీను, బాలూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో తెదేపా మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. మండల తెదేపా అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, మాజీ మండల అధ్యక్షులు బొల్నేడి శ్రీనివాసరావు, చప్పిడి రాము, నాయకులు గమిడి పూర్ణయ్య, బత్తుల హరి, పున్నయ్య, లింగాల శ్రీను, గుర్రపుసాల శ్రీనివాసరావు, జీనుగు నాగరాజు, చల్లా కొండల, చల్లా సుబ్బయ్య, అద్దంకి శ్రీనివాస్, జనపాటి శ్రీనివాసరావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీక్లబ్ అడిషనల్ వైస్ గవర్నర్‌గా భవిరిశెట్టి రామారావు



కారంపూడి, జనవరి 18 ప్రభాతవార్త: వాసవీక్లబ్ అడిషనల్ వైస్ గవర్నర్‌గా భవిరిశెట్టి రామారావు నియమితులయ్యారు. వాసవీక్లబ్ సమావేశంలో గవర్నర్ కొలిశెట్టి శివసుబ్రహ్మణ్యం చేతుల మీదుగా అడిషనల్ వైస్ గవర్నర్‌గా భవిరిశెట్టి రామారావుకు నియామకపత్రం అందజేశారు. కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, చిలకలూరిపేట ఫ్యామిలీస్ క్లబ్ అధ్యక్షులు దామిశెట్టి నాగేంద్రరావు, కారంపూడి క్లబ్ అధ్యక్షులు కర్నాటి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి ఆతుకూరి భాస్కర్, ట్రెజరర్ వెచ్చ మహేష్, మాజీ సెక్రటరీ, కర్నాటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి వాసవీక్లబ్ 2024 కార్యవర్గం ఎన్నిక



కారంపూడి, జనవరి 18 ప్రభాతవార్త: వాసవీక్లబ్ 2024 కార్యవర్గ కమిటీ ఎన్నిక గురువారం జరిగింది. అధ్యక్షునిగా కర్నాటి నరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా ఆతుకూరి భాస్కర్, ట్రెజరర్‌గా వెచ్చ మహేష్‌ను నియమిస్తూ జిల్లా గవర్నర్ కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం, కార్యదర్శి తవ్వా నాగమల్లేశ్వరరావు, అడిషనల్ వైస్ గవర్నర్ భవిరిశెట్టి రామారావు, చిలకలూరిపేట ఫ్యామిలీస్ క్లబ్ అధ్యక్షులు దామిశెట్టి నాగేంద్రరావు, క్లబ్ మాజీ సెక్రటరీ కర్నాటి ప్రకాష్ చేతుల మీదుగా ఇంటర్నేషనల్‌కు నియామక పత్రాలు పంపడానికి సిద్ధం చేశారు. వీరిని ఎన్నుకున్నందుకు పలు ఆర్యవైశ్య సంఘాలు అభినందనలు తెలియజేశారు.

### వెచ్చాకు వాసవి సేవాసమితి అవార్డు

కారంపూడి, జనవరి 18 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడికి చెందిన ఆర్యవైశ్య నాయకుడు, సత్యసాయిబాబా దేవాలయ కమిటీ సభ్యులు వెచ్చా వరలక్ష్మణరావుకు గురువారం వాసవీ సేవా సమితి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘనేతలు పాల్గొన్నారు.



## కులాల గణాంకాన్ని ప్రతిఒక్కరూ నమోదు చేయించుకోవాలి



కారంపూడి, జనవరి 18 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిఒక్కరూ కులాల గణాంకాన్ని నమోదు చేయించుకోవాలని తహశీల్దారు శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కులాల గణాంకాల నమోదు కార్యక్రమం ఈ నెల 19 నుంచి ప్రారంభమై 10 రోజులపాటు జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తమ ఇళ్లకు వచ్చి వివరాలు సేకరిస్తుందని తెలిపారు. వారికి సహకరించి పూర్తిస్థాయి వివరాలు తెలియజేయాలన్నారు. కుటుంబ సభ్యులతో కూడిన ఆధార్, ఈకేవైసీ చేయాల్సి ఉందని, దీంతో ప్రజలకు అన్ని ప్రభుత్వ పథకాలు, సంక్షేమ ఫలాలు అందుతాయని తహశీల్దారు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

## పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి



కారంపూడి, జనవరి 18 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై అవగాహన కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీలకు మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో అవగాహన లేక కొన్ని తప్పిదాలు జరిగాయని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా అభివృద్ధి దిశగా గ్రామాలు ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు. గ్రామాలకు మంజూరైన నిధులు దుర్వినిఒగం కాకుండా అభివృద్ధి చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి కోరారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ సత్యప్రసాద్, ఎన్.రాజేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కోడెల శివరామ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి

సత్తెనపల్లి, జనవరి 18 ప్రభాతవార్త : యువ నాయకులు డాక్టర్ కోడెల శివరామ్ ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కోడెల శివరామ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ



సందర్భంగా డాక్టర్ శివరామ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను వివరించారు. ఆయన గొప్ప నాయకుడు అని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు ఇప్పటికీ గుర్తు ఉన్నాయన్నారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు వెళ్తామన్నారు. ఆయన ఆశయసాధన కొరకు దివంగత సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. వారి మార్గంలోనే ముందుకు వెళ్తామని డాక్టర్ కోడెల శివరామ్ వివరించారు.

## సత్తెనపల్లిలో రియల్ దందా!

సత్తెనపల్లి, జనవరి 18 ప్రభాతవార్త : సత్తెనపల్లిలో రియల్‌ఎస్టేట్ దందా జోరుగా సాగుతుంది. అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. విచ్చలవిడిగా వెంచర్లు రోజు రోజూ వెలుస్తూ దర్శనమిస్తున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా ల్యాండ్ కన్వర్షన్ జరగకుండా వ్యాపారాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సామాన్య ప్రజలను పూర్తిగా రియల్ బ్రోకర్లు మోసం చేస్తున్నారని తెలిపారు. బ్రోకర్ల మాయమాటలతో దిగువ, మధ్యతరగతి ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసి ఇబ్బందులు పడుతున్నారన్నారు. నరసరావుపేట రోడ్డులో గతంలోనూ ప్లాట్లు కొనుగోలు చేసి ఇదే విధంగా ప్రజలు మోసపోయారని తెలిపారు. బైపాస్ రావడంతో ప్రభుత్వం అగ్రికల్చర్ ల్యాండ్ కింద విలువకట్టి ఉంచారని తెలిపారు. దీనిపై అనేకమార్లు ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు ఆందోళనలు చేశారన్నారు. బైపాస్ మార్గం వలన కొన్ని ప్లాట్లకు మూడవ వంతు కూడా దక్కలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ఇటువంటి అనుమతులు లేకుండా రియల్‌ఎస్టేట్ వెంచర్లను ఆపి వేయాలని బాధితులు కోరుతున్నారు.

### తెదేపాలో పలువురు చేరిక



పెదకూరపాడు, జనవరి 18 ప్రభాతవార్త : ముస్సాపురం నుండి తెలుగుదేశంపార్టీలోకి మూడు కుటుంబాలు చేరాయి. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం నియోజకవర్గంలో పర్యటించారు. ముస్సాపురం గ్రామ టిడిపి కార్యాలయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వైకాపా నుండి తమ పార్టీలోకి మూడు కుటుంబాలు చేరడం సంతోషంగా ఉందన్నారు. వారికి పార్టీ కండువాలను కప్పి స్వాగతం పలికినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఆర్తిమళ్ళ రమేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### మండలంలో ఎన్టీఆర్ వర్ధంతి



రాజుపాలెం, జనవరి 18 ప్రభాతవార్త : మండలంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రక్తదానం నిర్వహించారు. మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కన్నా లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా జోసఫ్‌ను అభినందించి షీల్డ్ బహూకరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అంకాల ప్రభుదాస్, బుర్రి రాంబాబు, బండారు లోకేష్, దూదేకుల బాలసైదా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఐగా శామ్యూల్ బాధ్యతల స్వీకారం



యడ్లపాడు, జనవరి 18, ప్రభాతవార్త : యడ్లపాడు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా జె శామ్యూల్ రాజీవ్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన రెంటచింతల ఎస్సైగా విధులు నిర్వహించుతూ సాధారణ బదిలీలలో భాగంగా ఇక్కడకు రావటం జరిగింది. ఈయన గతంలో భట్టిప్రోలు, కొల్లూరు పోలీస్ స్టేషన్లలో ఎస్సైగా విధులు నిర్వహించటం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఎస్సైగా విధులు నిర్వహించిన ప్రత్తిపాటి సురేష్ స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ అవ్వటం జరిగిందన్నారు.

## ఆర్థికసాయం అందజేత

యడ్లపాడు, జనవరి 18, ప్రభాతవార్త : కోట గ్రామ పంచాయితీ సంతపేట గ్రామానికి చెందిన సంగీతరావు కుమారుడు భాగ్యరాజు అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ పార్టీ నియెజక వర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు అయన మృతికి విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పదివేల రూపాయల అర్థిక సహాయాన్ని అందజేసారు. సొలస గ్రామానికి చెందిన చావల కోటేశ్వరరావు కుమారుడు శ్రీనివాసరావు ఇటీవల మరణించటం జరిగింది. విషయం తెల్సుకున్న వెంటనే వారి కుటుంబ సభ్యులను పదిహేను వేల రూపాయల అర్థిక సహాయాన్ని అందజేసారు. మండల పార్టీ అధ్యక్షుడు ఘంటా శంకర్, మద్దూరి విజయబాలచంద్రారెడ్డి, మల్లెల కోటేశ్వరరావు, మండలనేని నరసింహారావు, గ్రామపార్టీ అధ్యక్షులు పెదబాబు, తులం గోవిందు, కోటయ్య, చంటి, నాగరాజు, చిన్నరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత అవినీతిపరుడు అసోం సిఎం




## అసోం ప్రస్తుత సర్కార్ అవినీతిమయం

### భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ గాంధీ

**జోర్హట్(అసోం), జనవరి 18:** దేశంలో అత్యంత అవినీతిప్రభుత్వం, అవినీతి సిఎం ఎవరైనా ఉన్నారంటే అది కేవలం అస్సాంలో మాత్రమేనని ఎఐసిసి నాయకుడు, వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ ఆరోపించారు. అసోంలో అత్యంత అవినీతి ప్రభుత్వం నడుస్తోందని, అలాగే అత్యంత అవినీతిపరుడు అసోం సిఎం అని పేర్కొన్నారు. శివసాగర్‌జిల్లాలోని హోలోటింగ్ వద్ద తనను కలిసేందుకు వచ్చిన ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. న్యాయ్‌యాత్ర నాగాలాండ్‌నుంచి అసోంలోకి ప్రవేశించింది. దేశంలో ప్రజాధనం దోపిడీచేస్తూ మతవిద్వేషాలను బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు రెచ్చగొడుతున్నాయని ఆయన అన్నారు. భారత్‌జోడో న్యాయ్‌యాత్రలో అసోం ప్రభుత్వ అవినీతి చిట్టాపై మాట్లాడతామని అన్నారు. తర్వాత జోర్హట్ జిల్లాలోని నకాచారి వద్ద దేబేరా పార్ వీధి సభలో కూడా రాహుల్ మాట్లాడారు. గిరిజనులకు ద్రోహంచేస్తున్నారని, తేయాకు కార్మికుల సమస్యలు పెండింగ్‌లో ఉంచేసారని, అస్సాంలోని స్వదేశీ తెగలకు సంబంధించిన సమస్యలను కావాలనే పక్కనపెట్టారని ఆరోపించారు. అస్సాంలోని బిజెపి ప్రభుత్వం అవినీతికే ఎక్కువప్రాధాన్యం ఇస్తోందన్నారు.

వాస్తవానికి అస్సాం ముఖ్యమంత్రి అంత అవినీతి పరుడు మరెక్కడా లేరని ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ కుటుంబం మొత్తం అవినీతితో రాజ్యమేలుతున్నారన్నారు. ఆయన పిల్లలు, ఆయన ఆయన భార్య మొత్తం అవినీతికి పాల్పడుతున్నారని, డబ్బుతో అసోం ప్రజలను కొనుగోలు చేయవచ్చని భావిస్తున్నారన్నారు.

అయితే అసోం ప్రజలు అంత తెలివితక్కువ వారు కాదని, వారికి వెలకట్టలేరని రాహుల్ స్పష్టం చేసారు. ఆయన చేపట్టిన న్యాయ్‌యాత్ర బస్సు టాప్‌నుంచి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ యువతకు రాష్ట్రంలో ఉపాధిలేక నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. నిరుద్యోగంతో భారత్ వికసించలేదని, అన్ని ప్రభుత్వ ఖాళీలను భర్తీచేస్తామని, చిన్నమధ్యతరహా పరిశ్రమలను పునరుద్ధరించి ఎక్కువ కొలువులు సృష్టిస్తామని చెప్పారు. ఇదిలా ఉంటే అసోం ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకం దరఖాస్తులకోసం క్యూలలో నిలుచున్న మహిళలు రాహుల్‌గాంధీ కాన్వాయ్ అటుగా రాగానే క్యూలను వదిలేసి రాహుల్‌ను కలిసి కరచాలనం చేసేందుకు ఎగబడ్డారు. నకచారి ప్రాంతంలో భారీ సంఖ్యలో మహిళలు రాహుల్ కాన్వాయ్‌ను అడ్డగించి మరీ ఆయన్ను కలిసి అభినందనలు తెలిపారు.

రాహుల్‌కూడా బస్సు నుంచి బయటకు వచ్చి వారందరికీ అభినందనలు తెలిపారు. అనేకమంది రాహుల్ పాదాలను తాకేందుకు ముందుకువస్తే వారిని వారించారు. మహిళలు మొత్తంగా రాహుల్ గాంధీతో కలిసి ఫొటోలు తీసుకున్నారు. వారి జీవనశైలి, స్థితిగతులగురించి రాహుల్‌గాంధీ వారిని అడిగి తెలుసుకున్నారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ ఈ విడియోలను ఎక్స్ సోషల్ మీడియా హ్యాండిల్‌పై పోస్టుచేయడంతో భారీ స్పందన వచ్చింది.



## జమ్మూకాశ్మీర్‌లో పేలిన ల్యాండ్‌మైన్

### ఆర్మీ జవాన్ మృతి

**శ్రీనగర్, జనవరి 18:** జమ్మూకశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (ఎల్‌ఒసి) సమీపంలో ల్యాండ్‌మైన్‌పై కాలు పెట్టడంతో పేలుడు సంభవించి భారత ఆర్మీ జవాను ప్రాణాలు విడిచాడు. మరో ఇద్దరు సైనికులు గాయపడ్డారు. ఈ ఘటన గురువారం ఉదయం 10.30 గంటలకు జరిగింది. రాజౌరీ జిల్లా నౌషేరాలో నియంత్రణ రేఖ వెంబడి సైనికులు పెట్రోలింగ్‌లో ఉండగా ఒక జవాను ల్యాండ్‌మైన్‌పై అడుగుపెట్టడంతో ప్రమాదవశాత్తూ అది ట్రిగ్గర్ అయింది. దీంతో పేలుడు సంభవించడంతో ముగ్గురు ఆర్మీ జవాన్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వీరిని ఉధంపూర్‌లోని కమాండ్ ఆసుపత్రికి తరలించగా, ఒక సైనికుడు అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది. అయితే మరణించిన జవాన్ వివరాలను భారత ఆర్మీ వెల్లడించలేదు.

## 'బాధ్యతలున్నాయ్.. మరింత సమయం ఇవ్వండి'

### సుప్రీంకు బిల్కిస్‌బానో కేసు దోషులు



**న్యూఢిల్లీ, జనవరి 18:** కొన్ని కుటుంబ బాధ్యతలున్నాయని, లొంగిపోయేందుకు మరింత సమయం ఇవ్వాలంటూ బిల్కిస్‌బానో కేసులోని ముగ్గురు దోషులు గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వృద్ధ తల్లిదండ్రులు, పిల్లలకు తన అవసరం ఉందంటూ దోషుల్లో ఒకడైన గోవింద్ నాయ్ తన పిటిషన్‌లో పేర్కొన్నాడు. 'వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత నాదే. నా ఇద్దరు పిల్లల అవసరాలు చూడాలి. ఇప్పుడు నా వయసు 55 సంవత్సరాలు. నేను ఆస్తమాతో బాధపడుతున్నాను. ఇటీవలే నాకు శస్త్రచికిత్స జరిగింది. అలాగే విడుదల సమయంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారమే నేను నడుచుకుంటున్నాను' అని కోర్టుకు తెలిపాడు. అతడితో పాటు మరో ఇద్దరు దోషులు కూడా లొంగిపోవడానికి అదనపు సమయం కోరారు. 2002లో గోధ్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ ఘటన చోటు చేసుకుంది. బిస్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్యచేశారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.

ఈకేసులో 11 మంది దోషులు 15 యేళ్లు కారాగారంలో గడిపారు. 2022లో వీరికి గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. ఆ యేడాది ఆగస్టు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీం, వారి విడుదల చెల్లదని జనవరి 8న తీర్పు వెలువరించింది. వారంతా రెండువారాల్లోగా జైలు అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది. ఇదిలా ఉండగా, ఆ దోషుల్లో కొందరు అదృశ్యమైనట్లు కొద్దిరోజుల క్రితం కొన్ని కథనాలు వెలువడ్డాయి.

## ఇరాన్-పాకిస్థాన్ పరస్పర దాడులు



### అది ఆ రెండు దేశాల అంతర్గత వ్యహారం : భారత్

**న్యూఢిల్లీ, జనవరి 18:** పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై ఇరాన్ డ్రోన్, క్షిపణులతో విరుచుకుపడిన విషయం విదితమే. 'జైష్ అల్ అదిల్' అనే మిలిటెంట్ గ్రూప్‌నకు చెందిన రెండు స్థావరాలపై దాడి చేసింది. ఈ దాడులపై భారత్‌స్పందిస్తూ.. ఇది పూర్తిగా పాక్, ఇరాన్‌ల అంతర్గత వ్యవహారమని తెలిపింది. ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం సహించబోదని తేల్చి చెప్పిన విదేశాంగ కార్యదర్శి రణ్‌ధీర్ జైస్వాల్.. ఆత్మరక్షణలో భాగంగా కొన్ని దేశాలు తీసుకున్న చర్యలను అర్థం చేసుకోగలమని అన్నారు. అటు.. పాకిస్థాన్ కూడా ఇరాన్‌పై ప్రతీకార దాడులు చేసింది. ఇరాన్ దాడుల్ని తీవ్రంగా పరిగణించిన పాక్.. ఇందుకు తీవ్రపరిణామాలు తప్పవని హెచ్చరించినట్లుగానే క్షిపణి దాడులకు తెగబడింది. అయితే.. ఇరాన్‌లోని ఏడు ప్రాంతాల్లో బలూచ్ వేర్పాటువాద సంస్థలకు చెందిన శిక్షణ శిబిరాలే లక్ష్యంగా పాక్ దాడులు జరిపింది. అటు.. ఇరాన్ చేసిన దాడులకు నిరసనగా ఇరాన్ దౌత్యవేత్తకు పాక్ సమన్లు జారీ చేసింది. మిలిటెంట్ల అక్రమ కార్యకలాపాలపై తమతో సంప్రదించేందుకు ఎన్నో మార్గాలు ఉండగా.. వాటిని కాదని ఇలా దాడులను ఎంచుకోవడం ఏమాత్రం సరికాదని అభిప్రాయపడింది.

మరోవైపు.. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సందర్భంగా ఇరాన్ విదేశాంగ మంత్రి హోస్సేన్ అమీర్-అబ్దుల్లాహియా ఈ దాడులపై మాట్లాడారు. తమ దేశం 'ఇరానియన్ టెర్రరిస్ట్ గ్రూప్'ను లక్ష్యం చేసుకొని దాడులు చేసిందని.. సోదర దేశమైన పాకిస్థాన్ జాతీయుల్లో ఎవరినీ టార్గెట్ చేయలేదని స్పష్టత నిచ్చారు. కాగా.. ఇరాన్, పాక్ చేసుకున్న పరస్పర దాడుల్లో మొత్తం 11 మంది మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నట్లు అధికారులు ధ్రువీకరించారు. ఇదిలా ఉండగా.. అమెరికా, చైనా దేశాలు సైతం ఈ దాడులపై స్పందించాయి. ఇరాన్ మూడు దేశాల సార్వభౌమ సరిహద్దులను 48 గంటల్లో ఉల్లంఘించిందని అమెరికా విదేశాంగ శాఖ విమర్శించింది. చైనా మాత్రం తటస్థ వైఖరిని ప్రదర్శించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ.. ఉద్రిక్తతను పెంచే చర్యలను నివారించాలని, తమ తమ ప్రాంతాలను శాంతియుతంగా ఉంచాలని ఇరుపక్షాలను కోరుతున్నామని చెప్పుకొచ్చారు.

## కృత్రిమ మేధలో ఐదు లక్షలమందికి టిసిఎస్ శిక్షణ




**న్యూఢిల్లీ, జనవరి 18:** ఐటిసేవల దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తన మొత్తం వర్క్‌ఫోర్స్‌కు కృత్రిమ మేధలో శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించింది. ఐదు లక్షలమంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు కృత్రిమ మేధలో శిక్షణ ఇచ్చి ప్రస్తుత అవసరాలకు వినియోగించాలని నిర్ణయించింది. టిసిఎస్ ఇప్పటికే 250కిపైగా జనరేటివ్ కృత్రిమ మేధ ప్రాజెక్టుల్లో ఉంది. ప్రపంచంలోనే ఏకైక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శిక్షణపొంది ఇంజనీర్ల సంస్థగా తయారుచేయాలని చూస్తోంది ఇప్పటికే టిసిఎస్ 1.50 లక్షలమంది ఉద్యోగులకు కృత్రిమ మేధలో శిక్షణ ఇచ్చింది. ఏడునెలల కాలంలోనే ఉద్యోగులకు ఈ విభాగంలో తర్ఫీదునిచ్చింది. టిసిఎస్ ఇటీవలే ఇందుకోసం ఎఐ ఎక్స్‌పీరియన్స్‌జోన్‌ను ప్రకటించింది. ఈ జోన్‌లో ఉద్యోగులు, అభ్యర్థులకు అభ్యాసపూర్వక శిక్షణతోపాటు వివిధ మేజర్ సంస్థలనుంచి వచ్చే ఆఫర్లలోకూడా అభ్యర్థులకు చేయూతనిస్తుంది. అమెజాన్ వెబ్‌సర్వీసెస్, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలనుంచి వచ్చే ఆఫర్లపరంగా ఇంజనీర్లకు పలు సూచనలు మార్గదర్శకాలతోపాటు తర్ఫీదు నిస్తుందని టిసిఎస్ ఎఐక్లౌడ్‌యూనిట్ హెడ్ శివగనేశన్ తెలిపారు. పారిశ్రామిక, ఐటి కార్పొరేట్ రంగంలో కృత్రిమ మేధకు అపార అవకాశాలున్నాయని అందువల్ల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అభ్యాసపూర్వక శిక్షణ తర్ఫీదుతో ఇంజనీర్లను తయారుచేస్తున్నట్లు తెలిపారు. వర్క్‌ఫోర్స్‌కు ముందు శిక్షణ ఇవ్వడం, వ్యూహాత్మక భాగస్వామ్యంతో ముందుకుపోవడం వంటి అంశాలపై కీలక శిక్షణ ఇస్తోంది. జనరేషన్ అడాప్టివ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై గడచిన ఏడునెలలుగా 1.50 లక్షలమందికి శిక్షణ ఇచ్చినట్లు శివగనేశన్ తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుభవం ఉన్న వర్క్‌ఫోర్స్ సంస్థగా టిసిఎస్‌ను రూపొందించనున్నట్లు టిసిఎస్ చీఫ్ టెక్నాలజీ అధికారి హానయరిక్ విన్ తెలిపారు.

## ప్రధానిమోడీ పర్యటనకు 22 వేలమందితో బందోబస్తు

**చెన్నై, జనవరి 18:** ప్రధానిమోడీ పర్యటనకోసం గ్రేటర్ చెన్నై నగర పోలీసులు 22 వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లుచేస్తున్నారు. శుక్రవారం ప్రధానిమోడీ చెన్నై పర్యటనకు వస్తున్నారు. ఆరవ ఖేలో ఇండియా యువ క్రీడోత్సవాలను ప్రారంభిస్తారు. పెరియామెట్‌లోని జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో ఈ క్రీడలనుప్రారంభిస్తారు. గ్రేటర్‌చెన్నై సిటీ పోలీస్ కమిషనర్ సందీప్‌రాయ్‌రాథోర్ ప్రత్యేక భద్రతా సమీక్ష నిర్వహించారు. శాంతిభద్రతలు, క్రైమ్, ట్రాఫిక్, స్పెషల్‌యూనిట్లు, సాయుధ రిజర్వు, కమాండో ఫోర్స్, పోలీస్ సిబ్బందిని మోడీ పర్యటన బందోబస్తుకు వినియోగిస్తున్నారు. వీటితోపాటు తమిళనాడు స్పెషల్‌పోలీస్ సిబ్బందిని కూడా బందోబస్తుకు నియమించారు.

ఐదంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటుచేయనున్నట్లు రాథోర్ చెప్పారు. నగరంలో మోడీ పర్యటన రూటులో రెడ్‌జోన్లను కూడా గుర్తించారు. అలాగే కొన్ని ముఖ్య కీలకకేంద్రాలను కూడా గుర్తించి ఆప్రాంతాల్లో నోఫ్లైడ్రోన్ జోన్‌లుగా ప్రకటించారు. ఇతర వైమానిక ఉపకరణాలు ఏవీకూడా మోడీ పర్యటన ఆసాంతం ఎగరకుండా చర్యలు తీసుకున్నారు. వీటితోపాటే ప్రధాని మోడీ అక్కడ పార్టీ పరమైన సమావేశంలోకూడా పాల్గొంటారని తెలుస్తోంది.

## జాంబియాలో కలరా విజృంభణ

### 400 మంది మృతి, 10వేల మందికి సోకిన వ్యాధి



**లుసాకా, జనవరి 18:** ఆఫ్రికా దేశం అయిన జాంబియా కలరా విజృంభణతో వణికిపోతోంది. రోజురోజుకు కలరావ్యాధి వ్యాప్తి ఎక్కువ కావడంతో అక్కడి ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. కలరా సోకిన వారి సంఖ్య ఆ వ్యాధి సోకి చనిపోయిన వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం అక్కడ తీవ్ర సంచలనంగా మారుతోంది. తాజాగా విస్తరిస్తున్న కలరా కారణంగా జాంబియాలో మృతిచెందిన వారి సంఖ్య 400 దాటింది. మరో 10 వేల మందికి సోకినట్లు జాంబియా ప్రభుత్వ అధికారులు తెలిపారు. కలరా భయంతో జాంబియాలోని పాఠశాలను మూసివేసిన ప్రభుత్వం కట్టడి చర్యలను ముమ్మరం చేసింది. గతేడాది అక్టోబర్ నెలలో జాంబియాలో కలరా వ్యాప్తి ప్రారంభమైంది. ఇప్పటివరకు ఆ దేశంలో 412 మంది మరణించగా 10,413 కేసులు నమోదయ్యాయి.

దేశంలోని సగం జిల్లాలు, 10 ప్రావిన్సుల్లోని తొమ్మిదింటిలో కలరాను కనుగొన్నట్లు జాంబియన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. 2 కోట్ల జనాభా ఉన్న జాంబియాలో రోజుకు 400 కంటే ఎక్కువ కలరా కేసులు నమోదవుతున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలోనే జాంబియాలో కలరాని నివారించేందుకు సామూహిక టీకా కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించింది. దీంతోపాటు ప్రజలకు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేస్తోంది. కలరా సోకి తీవ్ర అవస్థలు పడుతున్న రోగులకు దేశ రాజధాని లుసాకాలో ఉన్న భారీ ఫుట్‌బాల్ స్టేడియంలో చికిత్స అందించేందుకు ఏర్పాట్లను సిద్ధం చేసింది. బాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ సోకితే తీవ్రమైన డయేరియాకు కారణం అవుతుంది. కలుషితమైన నీరు, ఆహారం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. 2023 ప్రారంభం నుంచే మలావీ, మొజాంబిక్, జింబాబ్వే, దక్షిణాఫ్రికా దేశాల్లో కలరా కేసులు వెలుగు చూస్తున్నాయి. గత కొన్ని దశాబ్దాల్లో అతీ తీవ్రమైన కలరా వ్యాప్తి 2023లో మలావీ దేశంలో అత్యంత దారుణంగా ఉందని గతేడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.

నైజీరియా, ఉగాండా, దేశాలతో పాటు మరో 30 దేశాలు గత కొన్ని యేళ్లుగా కలరా విజృంభణకు గురయ్యారని తెలిపింది. ఎన్నోసార్లు కలరా వ్యాప్తి చెందింది. అయితే ఇందులో ఎక్కువ కేసులు రాజధాని లుసాకాలోనే నమోదు కావడం సంచలనంగా మారింది. 60 వేల సీటింగ్ సామర్థ్యం ఉన్న ఫుట్‌బాల్ స్టేడియాన్ని జాంబియా ప్రభుత్వం తాత్కాలిక ఆసుపత్రిగా మార్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి జాంబియాకు దాదాపుగా 14 లక్షల కలరా డోసుల వ్యాక్సిన్ అందింది. త్వరలోనే మరో 2 లక్షల డోసులు వస్తాయని జాంబియా అధికారులు అంచనావేస్తున్నారు.



## అయోధ్య విశేషాలు



## గర్భాలయంలోకి చేరిన 'రామ్‌లల్లా'!

**అయోధ్య, జనవరి 18:** అయోధ్యలో ప్రతిష్టాత్మకంగా ఈనెల 22వ తేదీ జరిగే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి అనుబంధంగా ఏడురోజుల పాటు సప్తాహకార్యాచరణ సాగుతోంది. అయోధ్య కమిటీ ఎంపికచేసిన 51 అంగుళాల రాముని విగ్రహాన్ని గురువారం తెల్లవారుఝామున క్రేన్ సాయంతో గర్భగుడిలోకి చేర్చారు. వేదమంత్రోఛ్ఛారణ, జైశ్రీరామ్ నినాదాలమధ్య ఆలయంలోనికి విగ్రహాన్ని చేరవేసారు. విగ్రహాన్ని గర్భగుడిలో ప్రతిష్టించే అవకాశం ఉందని శ్రీరామమందిర నిర్మాణకమిటీ ఛైర్మన్ నృపేంద్రమిశ్రా తెలిపారు. ఈనెల 22న ప్రాణప్రతిష్ట వేడుకకు ముందువరకూ పూజాకార్యక్రమాలు కొనసాగుతాయని, ప్రస్తుతం ఏడురోజుల పూజాసప్తాహం కొనసాగుతున్నట్లు తెలిపారు. మైసూరుకు చెందిన శిల్పి అరుణ్‌యోగిరాజ్‌చెక్కిన 51 అంగుళాల పొడవు 150 నుంచి 200 కిలోల బరువున్న రామ్‌లల్లా విగ్రహాన్ని అయోధ్య గర్భగుడిలో ప్రతిష్టాపన చేసేందుకు వీలుగా గర్భగుడిలోకి చేర్చే ప్రధాన ప్రక్రియ గురువారం ముగిసింది.

ఈనెల 21వరకూ పూజా కార్యక్రమాలు కొనసాగుతాయి. ప్రాణప్రతిష్టరోజునకూడా కొన్ని కార్యక్రమాలుంటాయని ట్రస్ట్‌ప్రతినిధులు తెలిపారు. రామాలయంలో ప్రాణప్రతిష్ట మధ్యాహ్నం 12.20 గంటలకు ప్రారంభం అయి మధ్యాహ్నం ఒంటిగంటలోపు ముగుస్తుంది. అంతకుముందు బుధవారం ప్రధాన విగ్రహం ప్రతీకాత్మక ప్రతిరూపాన్ని ఆలయంలోకి తెచ్చారు. కలశపూజనిర్వహించారు. ప్రస్తుతం 121 మంది ఆచార్యులు ప్రాణప్రతిష్టకు సంబంధించిన క్రతువులు నిర్వహిస్తున్నారు.



## అయోధ్య ప్రారంభోత్సవం కోసం మోడీ అనుష్ఠానం ఇదే

**న్యూఢిల్లీ:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోడీ అనుష్టానం పాటిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన జనవరి 12 నుంచి కఠిన నేలపై నిద్రపోతున్నారు.సాత్విక ఆహారం తీసుకోవడం కేవలం కొబ్బరి నీళ్లమాత్రమే తాగుతున్నారు. ఉదయం లేవగానే యోగా, వ్యాయామం ధ్యానం చేస్తూ గడుపుతున్నారు.'అయోధ్య బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం శుభపరిణామం. ఆరోజు చారిత్రక ఘట్టం ఆవిష్కృతమవబోతోంది. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నా సమక్షంలో జరగడం.. భారతీయుల ఆకాంక్షలు నెరవేర్చడానికి భగవంతుడు నన్న పుట్టించిట్లుగా భావిస్తున్నాను. ఈ ఘట్టం మనసును ఎంతో భావోద్వేగానికి గురి చేస్తోంది.నా జీవితంలో తొలిసారి ఇలాంటి అనుభూతి పొందుతున్నారు అయోధ్య ప్రాణ ప్రతిష్టాపనోత్సవం ప్రపంచానికీ పవిత్ర సందర్భం' అని ప్రధాని మోడీ తెలిపారు.జనవరి 22న అయోధ్యలో బాలరాముడు ప్రాణ ప్రతిష్ట జరగనుంది.దీనికి సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

ప్రధానితోపాటుగా దేశ విదేశాల నుండి ఎందరో ప్రముఖులు హాజరు కానున్నారు. ఆలయాన్ని నిర్మించిన కార్మికులు కుటుంబాలకు కూడా ప్రత్యేక ఆహ్వానాలు వెళ్లాయి.వారిలో సామాన్యల నుంచి దేశాధినేతలున్నారు.

## రామమందిర వేడుక సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు హాఫ్ డే హాలిడే

**న్యూఢిల్లీ, జనవరి 18:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి ముహూర్తం సమీపిస్తోంది. మరో నాలుగు రోజుల్లో ప్రాణప్రతిష్ట నేపథ్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ వేడుక దృష్ట్యా జనవరి 22న దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సగం రోజు మాత్రమే పనిచేస్తాయని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ప్రకటించింది. రామ్ లల్లా ప్రాణప్రతిష్ట వేడుకలో ఉద్యోగులు పాల్గొనేందుకు వీలుగా దేశంలోని అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, పరిశ్రమలు జనవరి 22న మధ్యాహ్నం 2.30 వరకు మూసిఉంటాయి అన్ని కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాలకు జారీ చేసిన ఉత్తర్వుల్లో సంబంధిత శాఖ పేర్కొంది. ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జితేంద్రసింగ్ ఓ వార్తా సంస్థకు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో ఆ రోజు విద్యాసంస్థలకు సెలవు ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## ఇండిగో,ముంబయి ఎయిర్‌పోర్టులకు భారీ జరిమానా

**ముంబయి,జనవరి 18:** విమానం ఆలస్యం కావడంతో ప్రయాణీకులురన్‌వే పక్కనే నేలపై కూర్చుని భోజనం చేసిన ఘటనలో ఇండిగో విమానయాన సంస్థ, ముంబయి ఎయిర్‌పోర్టుపై డైరెక్టరేట్‌జనరల్ కార్యాలయం సివిల్‌ఏవియేషన్ సెక్యూరిటీ ఆగ్రహం వ్యక్తంచేసాయి. అంతేకాకుండా అటు ముంబయి ఎయిర్‌పోర్టు, ఇటు ఇండిగో విమానయాన సంస్థకు జరిమానా విదించాయి. ప్రయాణీకుల అసహనానికి కారణమైన ఇండిగో సంస్థపై రూ.1.5 కోట్ల జరిమానా, ముంబయి ఎయిర్‌పోర్టుకు 90 లక్షల రూపాయల జరిమానాలు విధించాయి. జనవరి 15వ తేదీన గోవానుంచి బయలుదేరిన విమానం ఢిల్లీకి వెళ్లాల్సి ఉంది. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో పొగమంచుకారణంగా ఢిల్లీకి బదులు ముంబయిలో దిగింది. చాలాసేపు విమానంలోనే వేచి ఉన్న ప్రయాణీకులు విసిగిపోయి కిందకు దిగొచ్చి రన్‌వేపక్కనే కూర్చుని భోజనాలుచేసారు. ఈ ఘటనను పౌరవిమానయానశాఖ సీరియస్‌గా తీసుకుంది,. రన్‌వేపై ప్రయాణీకుల కదలికలను నియంత్రించకుండా ముంబయి ఎయిర్‌పోర్టు సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం చూపించారని డిజిసిఎ ఆగ్రహం వ్యక్తంచేసింది.

## శ్రీనగర్ కాల్పులకు యాసిన్‌మాలిక్ పర్యవేక్షణ

### ఢిల్లీకోర్టులో జెకెఎల్‌ఎఫ్ నేతను గుర్తించిన ప్రత్యక్ష సాక్షి

**న్యూఢిల్లీ, జనవరి 18:** జమ్ము కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో 1990లో జరిగిన ఎయిర్‌ఫోర్స్ సిబ్బందిపై జరిగిన కాల్పుల్లో వేర్పాటు వాద నాయకుడు యాసిన్‌మాలిక్ ఉన్నాడని నాటి సంఘటన ప్రత్యక్ష సాక్షి కోర్టులో వాంగ్మూలం ఇచ్చాడు. ఐఎఫ్ అధికారి రవిఖాన్ మరో ముగ్గురు ఆనాడు యాసిన్ జరిపిన కాల్పుల్లో మృతిచెందారు. మరో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. 1990 జనవరి 25న యాసిన్ మాలిక్ రావల్పోరా ప్రాంతంలో ఈ కాల్పు లకు తెగబడినట్లు తేలింది. ఐఎఫ్ సిబ్బందిలో ఒకరయిన రాజ్‌వర్ ఉమేశ్వర్ సింగ్ మాలిక్ ను గుర్తు పట్టాడు. సిబిఐ విచారణ లోభాగంగా వర్చు వల్‌గా జరిపిన విచారణలో యాసిన్‌మాలిక్‌ను గుర్తించినట్లు తేలింది. మాలిక్‌ను 2018 నుంచి ఢిల్లీలోని తీహార్‌జైలులోఉంచారు. యాసిన్ మాలిక్ ఆధ్వర్యంలోని ఉగ్రవాదుల బృందం ఐఎఫ్ సిబ్బందిపై కాల్పులుజరిపారు. ఈదాడిలో నలు గురుచనిపోగా 22మంది తీవ్రగాయాలపాల య్యారు. ఆనాడు జెకెఎల్‌ఎఫ్ నేతగా యాసిన్ మాలిక్ కొనసాగాడని తేలింది. 1990లో మాలిక్‌ను అరెస్టుచేసారు. సిబిఐ అదే ఏడాది ఆతనిపై ఛార్జి షీటు నమోదుచేసింది. ఆ తర్వాత విచారణ జరగ లేదు. 1994లో ఈ మాలిక్ విడుదలయ్యాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా & పారిశుధ్య శాఖ
నెం.09/2023-24, షార్ట్ టెండరు నోటీసు తేది: 17.01.2024
ఉప కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య ఉప విభాగం-II, గుంటూరు వారి కార్యాలయ పరిధిలో 5 పనులకు అంచనా విలువ: రూ.18.70 లక్షలకు టెండర్లు పిలువబడుతున్నవి. టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరి తేది: 25.01.2024, మ.2.00 గం. వరకు, ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందగలరు.
సం/- ఉప కార్యపాలక ఇంజనీర్, గ్రా.నీ.స & పారిశుధ్య ఉప విభాగం-II, గుంటూరు
DIPR.No.12488/CL/Advt/1/1/2022-23, తేది: 18.01.2024



# దేశంలోనే సంక్షేమపాలనకు ఆద్యుడు ఎన్టీఆర్

## టిడిపి కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

## చంద్రబాబు సమక్షంలో పలువురు నేతలు పార్టీలో చేరిక

**అమరావతి, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి స్మృతికి నివాళులర్పిస్తున్నానని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.. ఒకే ఒక జీవితం,. రెండు తిరుగులేని చరిత్రలు, కృషి, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలతో ఒక రైతుబిడ్డ సాధించిన అద్వితీయ విజయానికి ప్రతీక నందమూరి తారకరామారావు అని పేర్కొన్నారు.. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని టిడిపిజాతీయ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నేతలు నివాళులర్పించారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.. తెలుగునాట నిరుపేదకు అలనాటి రామరాజ్య సంక్షేఊమాన్ని అందించిన మానవతావాది అన్నారు. తెలుగు జాతికి తరతరాలకు సరిపడా ఖ్యాతిని వారసత్వంగా ఇచ్చిన తెలుగు వెలుగు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు.. పేదరికం లేని సమాజాన్ని స్థాపించాలన్న ఎన్టీఆర్ కలను నిజం చేయటమే మన కర్తవ్యం కావాలన్నారు. బలహీన వర్గాల అణచివేత, పేదలను ఇంకా పేదలుగా మారుస్తున్న పాలన, సమాజంలో ఏ ఒక్కరికీ దక్కని భద్రతలతో తెలుగునేల అల్లాడుతున్న ఈ వేళ.. తిరిగి రామరాజ్య స్థాపనకు ఎన్టీఆర్ స్ఫూర్తిగా మనందరం కదలాలి అని అన్నారు.. అందుకే తెలుగుదేశం పిలుస్తోంది రా..కదలిరా.. అని ఆనాడు ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపు స్ఫూర్తిగా..తాను ' రా కదలిరా' అని పిలుపునిచ్చానన్నారు. తెలుగు ప్రజలారా రండి..ఆనాటి రామన్న రాజ్యాన్ని తిరిగి సాధించుకుందాం.. ఎన్టీఆర్‌కు అసలైన నివాళి అర్పిద్దామని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సమక్షంలో వివిధ నియోజకవర్గాలకు చెందిన నేతలు టిడిపిలో చేరారు.. పార్టీకేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైల్వేకోడూరు వైకాపా నేత ముక్కా రూపానందరెడ్డి, , చీపురుపల్లి మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు, శ్రీకాకుళంకు చెందిన రెడ్డి చిరంజీవి, కదిరికిచెందిన పివి పవన్‌కుమార్‌రెడ్డి, మడకశిరకు చెందిన యంవి రమేష్‌రెడ్డి తదితరులు టిడిపిలోచేరారు.. వీరికి చంద్రబాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానింఆరు.. అనంతరం ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి వెళ్లారు.. రక్తదాతలను అభినందించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కాలిపోతుంటే ప్రాణాలతో బయటపడ్డ శతాధిక గిరిజన వృద్ధురాలు



**రాజవొమ్మంగి, జనవరి 18, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామంలో ఈనెల 16 తేదీ రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన కతనపల్లిముసలయ్య అనే గిరిజనుడుకి చెందిన తాటాకు యిల్లు సర్వం కాలిపోయింది. ఈఇంటిని చేర్చి ఉన్న ఒక పాకలో నడవలేని స్థితిలో ఉన్నముసలయ్య మేనత్త గగ్రి నూకాలమ్మ (120)సం. అనే శతాధిక వృద్ధురాలు ప్రాణాలతో బయట పడింది. చుట్టూ దట్టమైన పొగలో మంటలు అందరూ నిద్రలోకి చేరుకునే సమయంలో ఈప్రమాదం జరిగింది. ప్రమాదాన్ని గమనించిన వృద్ధురాలు పాకుతూ బయటకు వచ్చింది. అప్పటికే కుడి కాలు మంటల వల్ల గాయమైంది. కతనపల్లి ముసలయ్య కుటుంబానికి ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, వైసిపి పార్టీ శ్రేణులు రూ.17 వేలు నగదు,బియ్యం , కూరగాయలు, వస్త్రాలు, పాత్రలను గురువారం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు ఆద్వర్యంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, పార్టీ శ్రేణులు అందించారు,

## కోడికత్తి శ్రీను తల్లి సావిత్రి,సోదరుడు సుబ్బరాజు నిరసన దీక్ష

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్‌పై హత్యాయత్నం చేసిన కోడికత్తి శ్రీనుకు బెయిల్ ఇవ్వాలని,సీఎం జగన్ కోర్టు వచ్చి సాక్ష్యం చెప్పాలని కోరుతూ అతని తల్లి సావిత్రి,సోదరుడు సుబ్బరాజు నిరసనదీక్షను చేపట్టారు. వారు విజయవాడ గాంధీనగర్ వద్ద ధర్నా చౌక్‌లో నిరసన చేపడతామని ప్రకటించినా,పోలీసులు అనుమతినివ్వకపోవడంతో వారి నివాసగృహంలోనే ఆందోళన చేపట్టారు. అయిదేళ్ళ తన కుమారుడికి జైలు రిమాండ్‌లో ఉంటున్నా,ఆతని బెయిల్ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా నేడు ట్రాఫిక్ మళ్లింపులు

**విజయవాడ క్రైం,జనవరి 18,ప్రభాతవార్త** ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నేడు జరుగనున్న సామాజిక న్యాయ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ప్రారంభోత్సవ సభ కార్యక్రమం సందర్భంగా బెజవాడ నగరంలో ట్రాఫిక్‌ను మళ్ళించనున్నట్లు విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. నేటి ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు హైదరాబాద్ నుండి విశాఖ వైపుకు వెళ్ళే భారీ మధ్యతరహా రవాణా వాహనాలు ఇబ్రహీంపట్నం వద్ద నుండి జి.కొండూరు,నూజివీడు, హనుమాన్ జంక్షన్ వైపుకు ఇరువైపులా మళ్ళించబడతాయని, విశాఖ నుండి చెన్నై వెళ్ళే భారీ,మధ్యతరహా రవాణా వాహనాలు హనుమాన్ జంక్షన్ బైపాస్ మీదుగా గుడివాడ,అవనిగడ్డ,రేపల్లె, చీరాల, త్రోవగుంట,ఒంగోలు మీదుగా ఇరువైపులా మళ్ళించబడతాయన్నారు. గుంటూరు నుండి విశాఖ వైపుకు వెళ్ళే వాహనాలు బుడంపాడు వద్ద నుండి తెనాలి,వేమూరు,పెనుమూడి బ్రిడ్జి మీదుగా అవనిగడ్డ,పామర్రు,గుడివాడ,హనుమాన్‌జంక్షన్ మీదుగా విశాఖపట్నం వైపుకు మళ్ళించబడతాయన్నారు. చెన్నై నుండి హైదరాబాద్ వైపుకు భారీ,మధ్యతరహా వాహనాలు బాపట్ల జిల్లా మేదరమెట్ల,అద్దంకి,పిడుగురాళ్ళ, నడికుడి,మిర్యాలగూడ,నల్గొండ,నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్ వైపుకు మళ్ళించబడతాయన్నారు. బెజవాడ నగరంలో నేటి ఉదయం 11 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు విశాఖ నుండి వచ్చే ఆర్టీసి బస్సులు రామవరప్పాడు రింగ్,బెంజి సర్కిలు పాత ఫ్లైఓవర్ మీదుగా పియన్‌బిఎస్‌కు వెళ్ళాలని తెలిపారు మచిలీపట్నం నుండి వచ్చే ఆర్టీసి బస్సులు తాడిగడప నుండి 100 అడుగుల రోడ్డు,ఎనికేపాడు,రామవరప్పాడు రింగ్,బెంజిసర్కిల్ పాత ఫ్లై ఓవర్ మీదుగా పియన్‌బియస్‌కు వెళ్ళాలన్నారు పియన్‌బిఎస్ నుండి విశాఖ వెళ్ళే ఆర్టీసి బస్సులు పిసిఆర్ జంక్షన్,ప్రకాశం విగ్రహం జంక్షన్,కుడివైపుకు తిరిగి పాత గవర్నమెంట్ ఆస్పత్రి రోడ్డు,ఏలూరు లాకులు,జియస్‌రాజు రోడ్డులో సీతన్నపేట సిగ్నల్ జంక్షన్ వద్ద నుండి బిఆర్‌టియస్ రోడ్డులో శారదా కళాశాల జంక్షన్,ఫుడ్ జంక్షన్,పడవల రేవు జంక్షన్,గుణదల,రామవరప్పాడు రింగ్,విశాఖ వైపుకు వెళ్ళాలన్నారు. పియన్‌బిఎస్ నుండి మచిలీపట్నం,గుడివాడ వెళ్లే ఆర్టీసి బస్సులు పిసిఆర్ జంక్షన్,ఆర్టీసి జంక్షన్,చల్లపల్లి బంగ్లా,హనుమాన్‌పేట,ఏలూరు లాకులు,సీతన్నపేట గేటు వద్ద బిఆర్‌టియస్‌రోడ్డు మీదుగా పడవల రేవు,గుణదల,రామవరప్పాడు రింగ్ వద్ద నుండి ఎనికేపాడు జంక్షన్ వద్ద నుండి తాడిగడప 100 అడుగుల రోడ్డు మీదుగా వెళ్ళాలని పేర్కొన్నారు. బెంజి సర్కిల్ నుండి బందరు రోడ్డు మీదుగా పిసిఆర్ వైపుకు వెళ్ళే సిటీ బస్సులు బెంజి సర్కిలు నుండి ఫకీరుగూడెం జంక్షన్,స్క్రూబ్రిడ్జి,వారధి జంక్షన్,పియన్‌బియస్‌కు చేరుకోవాలన్నారు. పియన్‌బియస్ సిటీ బస్ టెర్మినల్ నుండి ఇబ్రహీంపట్నం వెళ్ళే సిటీ బస్సులు పియన్‌బియస్ మధ్య గేటు నుండి రాజీవ్ గాంధీ పార్కు,కనకదుర్గా ఫ్లైఓవర్–స్వాతి జంక్షన్ నుండి ఇబ్రహీంపట్నం వైపుకు వెళ్ళాలని తెలిపారు. బెంజి సర్కిల్ నుండి పోలీస్ కంట్రోల్ రూం వరకు,పోలీస్ కంట్రోల్ రూం నుండి బెంజి సర్కిలు వరకు బందరు రోడ్డుపై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ సభకు వచ్చే వాహనాలు తప్ప ఏ విధమైన ఇతర వాహనాలు అనుమతించబడవు. అదే విధంగా రూట్ నెం.5లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ సభకు వచ్చే వాహనాలు మాత్రమే అనుమతించబడతాయని పేర్కొన్నారు. విజయవాడ ఏలూరు రోడ్డు,సీతారామపురం సిగ్నల్ జంక్షన్ నుండి రెడ్ సర్కిల్ వరకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ సభకు వచ్చే వాహనాలు తప్ప ఏ విధమైన వాహనాలను అనుమతించమన్నారు. శిఖామణి సెంటర్ నుండి వాటర్ ట్యాంకు రోడ్డు లోకి బందరు రోడ్డు వైపుకు ఏ విధమైన వాహనాలను అనుమతించమని స్పష్టం చేశారు.

## షర్మిల కుమారుడు రాజారెడ్డి వివాహ నిశ్చితార్ధానికి హాజరైన సిఎం జగన్ దంపతులు

**విజయవాడ,జపవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ సతీసమేతంగా హైదరాబాద్‌లో తన సోదరి షర్మిల్ కుమారుడు,తన మేనల్లుడు రాజారెడ్డి వివాహ నిశ్చితార్ధ వేడుకకు హాజరయ్యారు,. గురువారం సాయంత్రం



విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో హైదారాబాద్ చేరుకున్న సీఎం జగన్,ఆయన సతీమణి భారతీలు గండిపేటలో జరిగిన మేనల్లుడు రాజారెడ్డి, ప్రియల నిశ్యితార్ధ వేడుకల్లో పాల్దొని కాబోయే వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అన్న సీఎం జగన్‌కు షర్మిల అత్యంత ఆనందంతో ఆయనకు స్వాగతం చెప్పారు. తరువాత మేనల్లుని వివాహ నిశ్చితార్ధ కార్యక్రమంలో సీఎం జగన్ దంపతులు సంప్రదాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మేనల్లుడిని,అతని కాబోయే భార్యను ఆయన ఆశీస్సులు అందించారు. తరువాత ఆయన హైడారాబాద్ నుంచి విజయవాడకు బయలు దేరారు. జగన్ హైదారాబాద్‌కు చేరుకోగానే ఆయనకు అభిమానులు భారీగా స్వాగతం పలికారు. మేనల్లుని వివాహ నిశ్చితార్ధ కార్యక్రమానికి గోల్కొండ రిసార్ట్ వద్ద జగన్ అభిమానులు ఆయనకు అనుకూల నినాదాలు చేసారు. కుమారుని నిశ్చితార్ధ కార్యక్రమానికి రావడం పట్ల షర్మిల ఆనందం వ్యక్తం చేసారు. అన్నను షర్మిల,ఆమె భర్త అనిల్‌కుమార్ ఆప్యాయంగానే పలుకరిస్తూ కార్యక్రమానికి వచ్చిందినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎం జగన్ తల్లి ఆప్యాయంగా ముద్దాడారు. అనంతరం రాజకీయంశాల్లో బీజీ కారణంగా చెల్లెలు షర్మిలకు తెలిపి జగన్ దంపతులకు తెలిపారు. మేనల్లుడి కాబోయే అత్తమామలు సీఎం జగన్ అత్యంత ఆప్యాయంగా పలుకరించారు. ఈ కార్యక్రమానికి ముందు షర్మిల మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ వైఎస్సార్ గౌరవం ఉన్నందునే తాను కాంగ్రెస్‌లోకి వచ్చానన్నారు.

# తాడికొండ బరిలో మాజీ హోం మంత్రి సుచరిత!

**సచివాలయం, జనవరి18, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన నాటి నుంచి రాజధాని అమరావతిలోని తాడికొండ నియోజకవర్గంలో రాజకీయ ఎత్తుగడలు రసవత్తరంగా ఉన్నాయి. టీడీపీ మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ 2009 నుంచి నియోజవ కర్గంలో బలమైన నేతగా పాతుకుపోవడంతో పాటు అమరావతి రాజధాని అంశం టీడీపీకి కలిసివస్తుందని టీడీపీ అదిష్టానం గెలుపుపై ధీమాగా ఉంది. ఇదిలా ఉంటే 2019 ఎన్నికల్లో తాడికొండ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఉండవల్లి శ్రీదేవి సొంత పార్టీని విభేంధించి ప్రతిపక్ష పార్టీతో చేయి కలపడంతో పాటు విస్తృతంగా టీడీపీ ప్రచార సభల్లో పాల్గొంటున్న విషయం పాఠకులకు విధితమే. ఈ తరుణంలో అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించే విషయంలో గత కొంతకాలంగా తర్జనబర్జనలు పడుతూ ఎట్టకేలకు మాజీ హోం మంత్రి మేకతోటి సుచరితను తాడికొండ నియోజకవర్గ ఇన్ఛార్జిగా ప్రకటించారు. గతంలో టీడీపీ ఎమ్మెల్సీగా ఉన్న మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఎమ్మెల్సీగా రాజీనామా చేసి వైకాపా తీర్థం పుచ్చుకున్న కొంత కాలానికి తాడికొండ సమన్వయకర్తగా డొక్కా మాణిక్యవరప్రసాద్‌ను నియమించారు. ఈ క్రమంలో అధికారపార్టీలో ఉన్న విభేదాలు భగ్గుమన్న నేపథ్యంలో సమన్వయకర్తగా కత్తెర సురేష్ కుమార్‌ను నియమించారు. అయినప్పటికీ ఆ పార్టీ అధినేత సీఎం జగన్ సర్వేల్లో కత్తెర సురేష్‌కు సానుకూలంగా లేకపోవడంతో మరోసారి అదిష్టానం ఆలోచనలో పడింది. ఈ నేపథ్యంలో పార్టీ ఆవిర్భావం నుంచి ఎమ్మెల్యే పదవిని వదులుకుని జగన్ వెంటే నడిచిన మేకతోటి సుచరిత పేరు తెరపైకి వచ్చింది. రాష్ట్ర హోంమంత్రిగా పనిచేసిన సమయంలో ఎటువంటి అవినీతి ఆరోపణలు లేకపవడంతో పాటు రాజధాని తుళ్లూరు మండల పరిధిలో సామాజికవర్గాల మధ్య విభేధాలు తలెత్తిన నేపథ్యంలో ఈ అంశాన్ని స్వయంగా పర్యవేక్షించి సద్దుమణిగేలా చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు చేపట్టడం ఆమెకు కలిసివచ్చింది.

# అయోధ్యకు లక్ష చిన్నలడ్డూలు - 350 బాక్సుల్లో తరలింపు



తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి దేశంలో మరో ప్రసిద్ధ హిందూపుణ్యక్షేత్రం అయోధ్యలో శ్రీరామచంద్రుని విగ్రహప్రతిష్టాపన మహోత్సవాన భక్తులకు లడ్డూప్రసాదాలు అందించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేసింది. 25గ్రాముల బరువుతో ప్రత్యేకంగా తయారుచేసిన ఈ లక్ష లడ్డూలు అయోధ్యకు సిద్దమయ్యాయి. రామమందిరం ప్రారంభోత్సవానికి హాజరయ్యే భక్తులకు తిరుమల వేంకటేశ్వరస్వామి ప్రసాదంగా అందించనున్నారు. ఇందుకోసం తిరుమలలోని శ్రీవారిసేవాసదన్ -1లో 350మంది శ్రీవారి సేవకులు ఈ లడ్డూల తయారీలో పాల్గొన్నారు. ఈ లడ్డూలను 350 బాక్సుల్లో అయోధ్యకు పంపుతున్నారు. 22వతేదీ సోమవారం అయోధ్యనగరంలో 500 సంవత్సరాల నిరీక్షణకు ,ఉత్కంఠకు తెరపడేలా శ్రీరామచంద్రుని విగ్రహ ప్రతిష్ట, రామమందిరం ప్రారంభోత్సవం వేళ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ప్రసాదంగా లడ్డూలు అందించేలా చూస్తున్నారు. పవిత్రంగా, గోవింద నామంతో భక్తితో చేపట్టిన చిన్న లడ్డూల తయారీలో డిప్యూటీ ఇఒ (జనరల్) శివప్రసాద్, పోటొ ఎఇఒ శ్రీనివాసులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 10నుండి దేవునిగడప లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా వైఎస్ఆర్ జిల్లా దేవునికడపలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఫిబ్రవరి 10వతేదీ నుండి 18వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఫిబ్రవరి 9వతేదీ శుక్రవారం సాయంత్రం 6గంటల నుండి రాత్రి 8గంటల వరకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఫిబ్రవరి 15వతేదీ ఉదయం 10గంటలకు స్వామివారి కల్యాణోత్సవం జరగనుంది. 300 రూపాయలు చెల్లించి ఇద్దరు గృహస్థభక్తులు కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. 19వతేదీ సాయంత్రం 6గంటలకు పుష్పయాగం నిర్వహిస్తారు. దేవుని కడప ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 10వతేదీ ఉదయం ధ్వజారోహణం, రాత్రి చంద్రప్రభవాహనం, 11వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం,రాత్రి పెద్దశేషవాహనం, 12వతేదీ ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి సింహవాహనం, 13వతేదీ ఉదయం కల్పవృ క్షవాహనం, రాత్రి హనుమంతవాహనం, 14వతేదీ ఉదయం ముత్యపుపందిరివాహనం, రాత్రి గరుడవాహనం, 15వతేదీ ఉదయం కల్యాణోత్సవం,రాత్రి గజవాహనం, ఫిబ్రవరి 16న ఉదయం రథోత్సవం, రాత్రి ధూళివాహనం, 17న ఉదయం సర్వభూపాల వాహనం, రాత్రి అశ్వవాహనం, 18వతేదీ ఉదయం వసంతోత్సవం, చక్రస్నానం, రాత్రి హంసవాహనం, ధ్వజా వరోహణంతో ముగుస్తాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ ఉదయం,రాత్రి అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హరికథలు, భక్తిసంగీత ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# మంగళగిరిని అభివృద్ధి పట్టాలెక్కిస్తాం

## - తటస్థ ప్రముఖులతో భేటీలో నారా లోకేష్

**అమరావతి, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** అవకాశాలున్నప్పటికీ కనీసం మంచినీటి సౌకర్యం లేని మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని, ఇందుకోసం అన్నివర్గాలు కలిసి రావాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.. మంగళగిరి పరిధిలోని తటస్థ ప్రముఖులతో లోకేష్ వరుస భేటీలు కొనసాగుతున్నాయి. గురువారం ఆయన మంగళగిరికిచెందిన ప్రముఖులు పొట్టి గిరిజ, ప్రగడ రాజశేఖర్, తెంపల్లి రాఘవేంద్రరావుల ఇళ్లకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకునానరు. తొలుత మంగళగిరి 32 వార్డులో నివాసంఉంటున్న వైద్య దంపతులు డాక్టర్ పొట్టి గిరిజ, డాక్టర్ పొట్టి ఆదినారాయణ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. ఆదినారాయణ సోదరులు కిరాణా మర్చంట్స్ ఎదుర్కొంటున్న వృత్తి పరమైన సమస్యలను లోకేష్ తెలుసు కున్నారు.. రాబోయే రోజులో నియోజక వర్గంలో వైద్యసేవలు విస్తృతం చేయటానికి డాక్టర్ గిరిజ, ఆదినారాయణల సహకారం తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా చేనేతలు, విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను లోకేష్ సంబంధిత రంగాలకు చెందిన వారిని ఆరా తీశారు. తాను శాసన సభ్యుడిగా ఎన్నికయ్యాక తొలి ప్రాధాన్య చేనేత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమేనని అన్నారు. మంగళగిరి అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని కోరారు. అన్నిరకాల వనరులు, అవకాశాలున్న మంగళగిరిని ఆద ర్శంగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని, ఇందుకు అన్నివర్గాలుకలిసి రావాలని లోకేష్ కోరారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచం నలుదిశలా చాటిన ఎన్టీఆర్

## రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగునాట సంక్షేమ రాజ్యానికి మొట్టమొదట శ్రీకారం చుట్టిన వ్యక్తి దివంగత ఎన్టీరామారావు అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నివాళులర్పించారు. గురువారం ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించుకుని ఆయనకు ఘనంగా అంజలి ఘటించారు.. ఎన్టీఆర్



మరణించి 28 ఏళ్లు గడిచినప్పటికీ ప్రజల హృదయాల్లో నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. బడుగు,బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రజలేదేవుడు, సమాజమే దేవాలయం అని నినదించారని తెలిపారు. ఉమ్మడి ఎపికే కాదు దేశానికి సంక్షేమాన్ని పరిచయంచేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం, పేదలకు పక్కా ఇళ్లు, జనతా వస్త్రాల పథకం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని అన్నారు. రైతులకు రూ.50కే హార్స్‌పవర్ విద్యుత్ ఇవ్వటంతోపాటు వృద్ధాప్య పెన్షన్ ప్రవేశపెట్టి పేదల గుండెల్లో ఎన్టీఆర్ కొలువయ్యారన్నారు. రాజకీయాల్లో మహానాయకుడిగా, వెండితెరపై రారాజుగా వెలుగొంది తెలుగువారి ఆత్మగౌరవ కీర్తిపతాకానిన ప్రపంచ నలుదిశలా చాటా రన్నారు.. నేడు జగన్‌రెడ్డి పాలనలో అన్నివర్గాలు దోపిడీకి, వంచనకు గురవుతున్నా యన్నారు.. రాక్షస పాలనకు చరమగీతం పాడి ఎన్టీఆర్ కలలుగన్న రామరాజ్యం స్థాపనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులమవుదామని పిలుపు నిచ్చారు. వచ్చేఎన్నికల్లో జగన్‌రెడ్డికి తగిన గుణపాఠం చెబుదామని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో విద్యాసంస్థలకు 22న అధికారిక సెలవు ప్రకటించాలి : బిజెపి నేత దగ్గుబాటి పురందేశ్వరి

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం విజయవాడలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషమని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. ఆ సందర్భంగా శెలవు ప్రకటించినట్లే ఈ నెల 22వ తేదీన ఒక అద్భుతమైన ఘట్టం అయోధ్యలో ఆవిష్కృతం అంవుతుందని, రామమందిరం ప్రారంభంతో భారతీయుల దశాబ్దాల కల అన్నారు. నెరవేర బోతోందని రూ.22న బాలరాముని విగ్రహ ప్రతిష్ట నిర్వహించబోతున్నారని అన్నారు. గురువారం అమరావతిలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 21వ తేదీ వరకు మాత్రమే సెలవు ప్రకించారని, 22వ తేదీన దేశం మొత్తం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారన్నారు. ఏపీ ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా ఆ రోజు సెలవు ప్రకటించలేదని విమ ర్శించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావి ష్కరణ వల్ల 21వ తేదీన వరకు సెలవు ఇవ్వడాన్ని బిజేపీ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నామని పురం దేశ్వరి అన్నారు.



అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అన్ని వర్గాల వారికి ప్రధాని మోదీ చేయూత ఇచ్చారన్నారు. 22 బాలరాముని ప్రతిష్ట కార్యక్రమం వీక్షించేందుకు ప్రజలంతా ఎదురు చూస్తున్నారన్నారు. 21వ తేదీ వరకు మాత్రమే జగన్ ప్రభుత్వం సెలవులు ఇవ్వడం వెనక ప్రభుత్వం దురుద్దేశం ఉందని అర్ధమవుతోందన్నారు. రు.22న కూడా సెలవు ప్రకటించాల్సి ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగానే ఆ రోజు సెలవు ఇవ్వలేదని ఆరోపించారు.

# దుర్గమ్మకు వెండి కానుకలు విరాళం

**ఇంద్రకీలాద్రి, జనవరి 19, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మకు భక్తులు రు.2కోట్ల 70లక్షల 48వేల, 680లను హుండీలలో సమర్పించుకున్నట్లు ఇఒ కెఎస్ రామారావు వెల్లడించారు. గురువారం ప్రారంభించిన హుండీలెక్కింపుల్లో మొదటిరోజు ఈ కానుకలు నగదు రూపంలో లభించాయన్నారు. ఇక బంగారం 280 గ్రాములు, వెండి 18 కెజిలు చొప్పున భక్తులు దుర్గమ్మకు కానుకలుగా సమర్పించుకున్నారని ఇఒ పేర్కొన్నారు. ఈ లెక్కింపులలో ఇఒతో పాటు చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు బచ్చు మాధవీ కృష్ణ, ఏఇఒలు, దేవదాయ శాఖ ఏసి శాంతి, ఎస్‌పిఎఫ్, ఒన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, భవానీ సేవాదారులు పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో వినియోగం నిమిత్తం పలువురు భక్తులు గురువారం వెండి కానుకలను సమర్పించుకున్నారు. గుంటూరుకు చెందిన జి నారాయణ తీర్థ 585 గ్రాముల వెండి బిందెను దేవదాయ శాఖ సహాయ కమీషనర్ శాంతి దా ్వరా దేవస్థానానికి అందజేశారు. అలాగే ఉంద్రాజవరంకు చెందిన కె శ్రీకాంత్ మరియు కుటుంబసభ్యులు 3495 గ్రాముల బరువైన 6 వెండి దిమ్మెలను, వెండి బూందీని ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు దుర్గమ్మదర్శనంతో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించి వేదాశీర్వచనాలు అందజేశారు.



వెండి కానుకలను దేవదాయ సహాయ కమీషనర్ శాంతికి అందజేస్తున్న దాతలు

## కోట్లాది హృదయాల్లో కొలువైన కారణ జన్ముడు ఎన్టీఆర్ :నారా లోకేష్ రక్తదానం

**అమరావతి, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** కోట్లాది హృదయాల్లో కొలువైన కారణజన్ముడు ఎన్టీఆర్ అని, ఆయన వర్ధంతి పురస్కరించుకుని నివాళులర్పిస్తున్నానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. గురువారం మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ వర ్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి లోకేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దివంగత మాజీ మంత్రి ఎమె ్మస్సెస్ కోటేశ్వరరావు విగ్రహానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉండవల్లిలోని తన నివాసంలో లోకేష్ రక్తదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు పార్టీ ప్రముఖులతోపాటు మంగళగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నందం అబద్ధయ్య, పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు.



# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠతో చరిత్రలో చిరస్థాయిగా జగన్ - ఎంపి కేశినేని నాని

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** నగరం నడిబొడ్డున సకల జనుల ఆశాకిరణం అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించిన సీఎం జగన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు కేశినేని శ్రీనివాస్(నాని) పేదవర్గాలన్ని సంక్షేమ ఫలాలలను అందుకోవాలని,వివక్షలేని,వర్గ రహిత సమాజం రావాలని బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించారన్నారు. ఆయన బాటలోనే ఏపీ సీఎం జగన్ నడుస్తున్నారు. అంటరానితనం,కుల వివక్షపైన అంబేద్కర్ పోరాటం చేసారు. పేదలను ఉన్నత స్థాయిలో ఉంచాలని ఆశించే నాయకుడు సీఎం జగన్ అన్నారు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుపై చంద్రబాబు రాజకీయం చేస్తున్నాడన్నారు. ఇది టీడీపీ నేతకు సమంజసం కాదన్నారు. చంద్రబాబు బలహీనవర్గాలకు ఏమీ చేయడం,రాజ్యాంగ నిర్మాతను గౌరవించడం తెలియదన్నారు. చంద్రబాబు అంబేద్కర్ విగ్రహం విషయంలో అడ్డగోలుగా మాట్లాడితే తాను సహించనన్నారు. ఆయన చిట్టా విప్పుతే,చాలా నష్టపోతారని హెచ్చరించారు. కేశినేని నాని శుక్రవారం విజయవాడలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కృతమవుతున్న సందర్భంగా గురువారం సంబంధిత ఏర్పాట్లును పర్యవేక్షించారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా అంబేద్కర్ విగ్రహం విజయవాడలో ఆవిష్కరిస్తున్నారు. సీఎం జగన్ ఆలోచనలకు స్ఫూర్తి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ ఆశించినట్లు వివక్షలేని సమాజం కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. పేదలను ఉన్నతస్థాయిలో ఉంచాలని తమ నాయకుడు,సీఎం జగన్ ఆచరణీయ కృషి చేస్తున్నారన్నారు.

# కోడి కత్తి శ్రీనును తక్షణం విడుదల చేయాలి

## - శ్రీను ఆమరణ దీక్షకు మద్దతుగా మాజీ ఎంపి హర్షకుమార్ దీక్ష

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 18, ప్రభాతవార్త:** కోడి కత్తి శ్రీనును తక్షణం విడుదల చేయాలని అతనిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలంటూ మాజీ ఎంపి హర్షకుమార్ రాజమండ్రిలోని ఆయన స్వగృహం వద్ద కోడి కత్తి శ్రీను తల్లి, సోదరుడు చేపట్టిన ఆమరణ దీక్షకు మద్దతుగా ఆమరణ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా హర్షకుమార్ మాట్లాడుతూ కోడి కత్తి శ్రీను జైలులోనూ, వారి కుటుంబ సభ్యులు విజయవాడలోనూ గురువారం నుండి ఆమరణ దీక్ష చేపడుతున్నామని, గత ఐదు సంవత్సరాలుగా శ్రీను జైలులోనే ఉంచి చిత్ర హింసలకు గురి చేస్తున్నారన్నారు. బెయిల్ కూడా ఇవ్వడం లేదన్నారు. శ్రీను జైల్లోనూ తాము బయట ఆమరణ దీక్ష చేపడుతున్నట్లు ప్రకటించారని వారికి మద్దతుగా తాను ఆమరణ దీక్ష చేపడుతున్నానని ప్రకటించారు. ముందుగా స్థలం ప్రకటిస్తే పోలీసుల నిర్బంధం చేస్తారని తాను ప్రకటించలేదని హర్షకుమార్ తెలిపారు. తక్షణం సీఎం జగన్ కోర్టుకు వెళ్లి సాక్ష్యం చెప్పాలని లేని పక్షంలో ఆయనకు ఎన్బిడబ్ల్యూ ఇచ్చి అరెస్టు చేసి కోర్టుకు తీసుకువెళ్లాలంటూ హర్ష కుమార్ డిమాండ్ చేశారు.



